# Maa Erra Obannapalle Navala-Pariseelana

A Thesis submitted to the University of Hyderabad in partial fulfilment of the requirement for the award of

**Master of Philosophy**

**In**

**Telugu**

Researcher

**JAVAJI RANAPRATHAP**

**(Reg No: 20HTHL01)**

**Supervisor**

**Prof. Darla Venkateswara Rao**

**Department of Telugu**
**School of Humanities**
**UNIVERSITY OF HYDERABAD**
**Hyderabad- 500046**
**Telangana, India**

**DEC – 2022**

# మా ఎర్ర ఓబన్న పల్లె నవల – పరిశీలన

**ఎం.ఫిల్ పట్టా కోసం హైదరాబాదు విశ్వవిద్యాలయం వారికి సమర్పించిన పరిశోధన గ్రంథం**


పరిశోధకుడు

**జవ్వాజి రాణాప్రతాప్**

**(Reg No: 20HTHL01)**

పర్యవేక్షకుడు

**ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు**

తెలుగుశాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్,

హైదరాబాద్–500046


**డిసెంబర్, 2022**

# DECLARATION

I, JAVAJI RANAPRATHAP hereby declare that this thesis entitled Maa Erra Obannapalle Navala-Pariseelana submitted by me under the guidance and supervision of Prof. Darla Venkateswara Rao is my bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma. I hereby agree that this thesis can be deposited in Shodhganga/INFLIBNET.

Signature of the Student

Date:

Name: JAVAJI RANAPRATHAP

Registration No. 20HTHL01

# CERTIFICATE

This is to certify the Thesis entitled Mā erra ōbanna palle navala-pariśīlana submitted by **Mr. JAVAJI RANAPRATHAP** bearing **Regd. No. 20HTHL01** in partial fulfilment of the requirements for the award of **Master of Philosophy** in the School of Humanities, Department of Telugu is a bonafide work carried out by him under my supervision and guidance.

The thesis is free from plagiarism and has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma.

Further, the student has passed the following courses towards fulfilment of course work requirement for M.Phil. (Recommended by doctoral committee) on the basis of the following courses passed during his M.Phil. program.

| Sl.No | Course Code | Name of the Subject | Credits | Pass/Fail |
|---|---|---|---|---|
| 1. | HT-600 | Research Methodology | 4.00 | Pass |
| 2. | HT-601 | History of Telugu Research | 4.00 | Pass |
| 3. | HT-602 | Studies in Literature and Language | 4.00 | Pass |
| 4. | HT-603 | Specialized area and Broad Field | 4.00 | Pass |

**(Prof.Darla Venkateswara Rao)**
**Research Supervisor**

**(Prof.Darla Venkateswara Rao)**
**Head of the Department**

**(Prof.V. Krishna)**
**Dean, School of Humanities**

# కృతజ్ఞతలు

నాకు జన్మనిచ్చి నేనెప్పుడూ ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షిస్తూ నేను ఇంతటి వాడిని కావడానికి కారణభూతులైన నా తల్లిదండ్రులు శ్రీమతి జవ్వాజిలక్ష్మి, శ్రీజవ్వాజి సమ్మయ్య గార్లకు పాదభివందనాలు.

నాకు ఏ కష్టం వచ్చినా 'మేము ఉన్నాం' అంటూ నా ఎదుగుదలను కోరుకున్న చిన్నమ్మ, చిన్ననాన్న శ్రీమతి జవ్వాజిపుష్పలత, శ్రీజవ్వాజి తిరుపతిలకు నా ధన్యవాదాలు.

నాకు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పరిశోధన చేయటానికి అవకాశం కల్పించిన తెలుగు శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు.

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో M.A లో ప్రవేశం పొందిన రోజు నుండి నాలో నాకే తెలియని స్ఫూర్తి నింపి,నా అభ్యున్నతిని కోరుకుంటూ నన్ను పరిశోధనవైపు అడుగులు వేయించి ఎల్లప్పుడూ విలువైన సలహాలు, సూచనలు ఇస్తూ,నన్ను ప్రోత్సహించడమే కాకుండా నా అభిరుచికి అనుగుణంగా నాకు పరిశోధనాంశాన్ని సూచించి, నా పరిశోధన సకాలంలో విజయవంతంగా పూర్తి కావడానికి మార్గ దర్శకులైన మా గురువులు, శాఖాధ్యక్షులు,నా పరిశోధన పర్యవేక్షకులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గారికి, ఎప్పుడు ఇంటికి వెళ్ళిన ఆప్యాయతతో పలకరించి ఎల్లవేళలా తన ఆశీర్వచనాలు అందించే మాతృ సమానురాలు డా.ఎం.మంజుశ్రీ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఎం. ఏ లో తమ బోధనలతో నన్ను ప్రభావితం చేసి పరిశోధన విద్యార్థి స్థాయికి నన్ను చేర్చిన తెలుగు శాఖ అధ్యాపక బృందం. ఆచార్య రేమిల్ల వేంకటరామకృష్ణశాస్త్రి గారికి, ఆచార్య ఎస్. శరత్ జ్యోత్స్నా రాణి గారికి, ఆచార్య తుమ్మల రామకృష్ణ గారికి, కీ.శే. ఆచార్య ఎండ్లూరి సుధాకర్ రావుగారికి, ఆచార్య జి. అరుణకుమారి గారికి,ఆచార్య పిల్లలమర్రి రాములు గారికి, ఆచార్య పమ్మి పవన్ కుమార్ గారికి, ఆచార్య దేవారెడ్డి విజయలక్ష్మిగారికి, ఆచార్య గోనా నాయక్ గారికి, డాక్టర్ బాణాల భుజంగరెడ్డి గారికి, డాక్టర్ దాసర విజయకుమారి గారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

నేను ఎప్పుడు సంప్రదించిన వెంటనే స్పందిస్తూ నా సందేహాలకు, ప్రశ్నలకు సమాధానం ఇస్తూ నన్ను ఎల్లప్పుడూ 'తమ్ముడు నీ వెంట నేనున్నా' అంటూ ప్రోత్సహించిన ***మా ఎర్రఓబన్న పల్లె*** నవల రచయిత,కవి, సహృదయులు దుగ్గినపల్లి ఎజ్రా శాస్త్రిగారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

నా పరిశోధనకు అవసరమైన సమాచారాన్ని, పుస్తకాలను సేకరించుకోవడానికి అవకాశం కల్పించిన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఇందిరా గాంధీ స్మారక గ్రంథాలయం వారికి నా నమస్సులు. నాలో ఎల్లప్పుడూ ఆత్మ విశ్వాసాన్ని పెంపొందింపచేస్తూ నా పరిశోధనకు సహాయ సహకారాలు అందిస్తూ నా విజయమే తన విజయంగా భావించిన నా ప్రియ మిత్రురాలు మ్యాదరి మనీషాకినా మనస్సు పూర్వక కృతజ్ఞతలు.

నా పరిశోధనలో భాగంగా తమ విలువైన సలహాలు సూచనలు ఇస్తూఎల్లప్పుడూ నాకు సపోర్ట్ గా ఉన్న మిత్రులు శ్రీపతి మారుతి, గంగాదేవి నివృత్తి, జాగర్ల మహేందర్ అన్నకు, నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

నేను ఎం. ఏ లో ప్రవేశం పొందిన నుండి నాకు అన్నివేళలా తోడుగా ఉండి నన్ను సొంత తమ్ముడిలా భావించి ప్రేమని పంచిన అన్నలు డా. దామెర సుమన్ అన్నకు, డా. సంపంగి శంకర్ అన్నకు, పొడిశెట్టి శ్రీకాంత్ అన్నకు, గజవెల్లి ఈశ్వర్ అన్నకు, డా. గిన్నారపు ఆదినారాయణ అన్నకు నా ప్రత్యేక కృతజ్ఞతలు.

నాకు ఎం. ఏ లో ప్రవేశం పొందడానికి తన రూమ్ లో ఆశ్రయం ఇచ్చి ప్రవేశ పరీక్ష ప్రిపరేషన్ లో మెళుకువలు చెప్పి నన్ను పరిశోధకుడి స్థాయికి రావడంలో ఎల్లవేళలా నాతో పాటు ఉన్న తమ్ముడు ఈర్ల కమాలకర్ కు, చెన్నూరి రమేశ్ అన్నకు, ఈర్ల భాస్కర్ కు నా కృతజ్ఞతలు.

నా కష్టసుఖాలలో తోడుగా నిలిచిన హైదరాబాద్ విశ్వవిద్యాలయ దళిత విద్యార్థి సంఘం కుటుంబ సభ్యులు. రాధానోళ్ళ వేణు, సూరపోగు వంశీ, సందీప్,కుమార్ రాజా, రమేష్ తుంగ, వెంకటాద్రి, శ్రీచరణ్, బిరున్, మహేందర్, కార్తీక్ జిర్ర, మానస, కల్యాణి, తేజ, రాజేందర్, రవలీల, హరిప్రసాద్, రాహుల్, చంద్రశేఖర్ అన్న, మరియు మిగతా డి ఎస్ యూ కుటుంబసభ్యుల అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

నా పరిశోధనకు సూచనలు ఇచ్చినా తెలుగు శాఖ పరిశోధకులు డా.మస్తాన్ ఆలూరి, గద్దం లింగరాజు, కాసిపాక రాఘవేంద్ర, కామెర పురుషోత్తం, తలారి హరీష్ కుమార్లకు కృతజ్ఞతలు.
మిత్రులు ఇమ్రాన్, నరేష్, అంజి, నరేందర్, శివ, ప్రణీత, సునయన, కరుణ,శ్రీ కళ, చందు, రామరాజు, మిగతా మిత్రులకు నా కృతజ్ఞతలు.

నా అభివృద్ధి కోరుకునే నా బాల్య మిత్రులు మధు,రాజేష్,సాగర్, సాంబమూర్తి, రవి సాగర్, రవీందర్ లకుకృతజ్ఞతలు.

నాకు ఎల్లప్పుడూ తోడుగా నిలిచిన తమ్ముళ్లు జవ్వాజి రామ్ చరణ్, జవ్వాజి అరవింద్, చెల్లెల్లు జవ్వాజి రాజ్యలక్ష్మి, జవ్వాజి సౌజన్య మిగితా కుటుంబ సభ్యులకు నా కృతజ్ఞతలు.

నేను ఎప్పుడు డిపార్ట్మెంట్ కి వెళ్ళిన ఆప్యాయతతో పలకరించే ఆఫీస్ స్టాఫ్ సంజీవయ్యకు, కృష్ణకు, మధు లకు నాకృతజ్ఞతలు. నా అభివృద్ధి కోరి భుజం తట్టి ముందుకు నడుపుతున్న నా శ్రేయోభిలాషులకు, మిత్రులకు, ప్రత్యక్షంగానో, పరోక్షంగానో, నాకు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

**జవ్వాజి రాణాప్రతాప్.**

## మొదటి అధ్యాయం

# దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి జీవితరేఖలు

**విషయం పేరు** **పుట సంఖ్య**


**కృతజ్ఞతలు** **V**

**ప్రస్తావన** **Xi**

1.0 పరిచయం: 1

1.1 బాల్యం: 1

1.2 విద్యాభ్యాసం: 2

1.3 ఉద్యోగ జీవితం: 3

1.4 సాహిత్య ప్రస్థానం: 3

1.5 వివాహం: 3

1.6 ఎజ్రాశాస్త్రి రచనలు – పరిచయం: 3

1.7 ఎజ్రాశాస్త్రి రచనలు: 4

1.7.1 కవితా సంపుటాలు: 4

1.7.1.1 ఏరువాకై తిరిగి లేస్తా: 4

1.7.1.2. ఉత్తర: 5

1.7.1.3. ఉత్తర... జూసి ఎత్తర గంప: 5

1.7.1.4. చెట్టుకు చితిపేర్చకండి: 5

1.7.1.5. ఎజ్రాశాస్త్రి దీర్ఘకవిత్వం – శ్రీరామసాగర్ వ్యాఖ్య: 8

1.7.1.6. పంచమాగ్ని: 12

1.7.1.7. పులికొండ సుబ్బాచారిగారి వ్యాఖ్య: 14

1.7.2. నవలలు: 19

1.7.2.1 ధనస్సు: 19

1.7.2.2 చంద్రవంక : 20

1.7.2.3 మా ఎర్ర ఓబన్నపల్లె: 22

1.8 అవార్డులు: 23

రెండవ అధ్యాయం

## మా ఎర్ర ఓబన్న పల్లె నవల – వస్తువైవిధ్యం


2.1 వస్తువు: 25

2.2 వస్తువుకు విమర్శకులిచ్చిన నిర్వచనాలు: 26

2.3 సాహిత్యంలో వస్తువుపై ఆధునికుల అభిప్రాయాలు: 26

2.4 తెలుగు నవలా ఆవిర్భావం – వికాసం: 27

2.5 తెలుగు నవలారంభం : 28

2.6 ఆంగ్ల రచయితల నిర్వచనం: 29

2.7 తెలుగు నవలా రచయితల నిర్వచనాలు: 30

2.8 నవలా లక్షణాలు: 31

2.9 నవలల వర్గీకరణ: 32

2.10 నవల – నిర్మాణ పద్ధతులు: 35

2.11 కరువు – వలసలు: 38

2.12 నమ్మకాలు – ఆచారవ్యవహారాలు: 39

2.13. పోలేరమ్మజాతర: 40


మూడవ అధ్యాయం –3

## మా ఎర్ర ఓబన్నపల్లె నవల – పాత్ర చిత్రణ


3.1 పాత్ర చిత్రణ : 45

3.1.1 ఎర్ర ఓబయ్య: 45

3.1.2 ఎర్ర చెన్నయ్య : 46

3.1.3 బాల నర్సయ్య: 47

3.1.4 దుగ్గినపల్లి రాజు: 47
3.1.5 ఎజ్రా శాస్త్రి: 48
3.2 మా ఎర్ర ఓబన్న పల్లె నవల – స్త్రీ పాత్రలు : 49
3.2.1 ముత్యాలమ్మ: 49
3.2.2 అచ్చమ్మ: 50
3.2.3 పెద్దిరెడ్డి: 52
3.2.4 కురేషు: 53

అధ్యాయం –4

# మా ఎర్ర ఓబన్నపల్లె నవల – శిల్ప వైవిధ్యం

4.0 పరిచయం : 60
4.1 శిల్పం : 60
4.2 శిల్పం–నిర్వచనం: 61
4.3 శిల్పం–లక్షణాలు: 61
4.4 వస్తు విన్యాస శిల్పం: 62
4.5 పాత్ర చిత్రణా శిల్పం: 62
4.6 సంఘటన శిల్పం: 63
4.7 సన్నివేశ కల్పనా శిల్పం: 64
4.8 కథన శిల్పం: 64
4.9 ప్రథమ పురుష కథనం: 65
4.10 ఉత్తమ పురుష కథనం: 66
4.11 ఫ్లాష్ బ్యాక్ పద్ధతి: 67
4.12 చైతన్య స్రవంతి పద్ధతి: 67
4.13 ఎత్తుగడ ప్రారంభ వాక్యం: 68
4.14 కథ ముగింపు: 69
4.15 నవల పేర్లు ఔచిత్యం: 69
4.16 ప్రధాన పాత్రలను బట్టే పేర్లు: 70

4.17 ముఖ్య సంఘటన బట్టి పేరు: 70
4.18 భాషా శైలి: 71
4.19 ఎర్ర ఓబన్న పల్లె నవల–భాష: 73
4.20 కవితాత్మక భాష 74
4.21 జాతీయాలు: 75
4.22 సామెతలు : 77
4.23 జంట పదాలు: 79
4.24 ధ్వన్యనుకరణ పదాలు : 82
4.25 అన్యదేశ్యాలు: 83
4.26 ఆంగ్ల పదాలు: 84
4.27 హిందుస్తానీ పదాలు: 84
4.28 వర్ణనలు: 85
**ముగింపు** **87**
**ఉపయుక్త గ్రంథ సూచిక** **88**
**అనుబంధం–1** **X1V**
**అనుబంధం–2** **XV**

# ప్రస్తావన

## 1. పరిశోధన నేపథ్యం

తెలుగు సాహిత్యంలో ఆంగ్ల ప్రభావంతో ఏర్పడ్డ సాహిత్య ప్రక్రియలలో నవల ప్రక్రియ కూడా ఒకటి. ఇది 1872లో నరహరి గోపాల కృష్ణమ శెట్టి రాసిన "రంగరాజ చరిత్ర" నవలతో చిగురించి 1879 లో కందుకూరి వీరేశలింగం వ్రాసిన "రాజశేఖర చరిత్ర "అనే నవలతో ఆధునిక లక్షణాలను సంతరించుకొని సాహిత్యంలో ఒక ప్రత్యేకతను ఏర్పరచుకుంది. ఆధునిక సాహిత్యంలో చోటు చేసుకున్న కాల పరిస్థితులను బట్టి నవల ప్రక్రియ కూడా భిన్న దృక్పథాలు, వైరుధ్యాలకు లోనైంది. 20వ శతాబ్దంలో బయలుదేరిన అస్తిత్వ వాదాలలో కుల, వర్గ, ప్రాంతీయ, సామాజిక చైతన్య ఉద్యమాల కారణంగా వెలువడిన సాహిత్యానికి వాహకంగా కవిత్వం, కథతో పాటు నవల కూడా ప్రముఖ పాత్ర పోషించింది.

తెలుగు భాష వ్యవహారంలో ఉన్న మూడు ప్రాంతాలైన ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణలో ఏకకాలంలో నవలా ప్రక్రియ పురుడు పోసుకోలేదు. మొదటగా ఆంగ్లేయుల పాలనలో సంపూర్ణంగా ఉన్న ఆంధ్రప్రాంతంలో చిగురించి రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలకు విస్తరించింది. అంతేకాకుండా ఆయా ప్రాంతాల భౌగోళిక, రాజకీయ,సామాజిక, ఆర్థిక,సాంస్కృతిక పరిస్థితులు కూడా నవలా ప్రక్రియ నెలకొనడానికి కారణాలుగా చెప్పవచ్చు.

తెలుగు సాహిత్యంలో నవలా ప్రక్రియ మొగ్గ తొడిగిన రోజులలో ప్రధాన సమస్యగా ఆంగ్లేయుల పాలనలో మగ్గుతున్న భారతమాత విముక్తిని కోరుతూ దేశవ్యాప్తంగా ఎందరో కవులు,రచయితలు రచనలు చేశారు. ఇవి వరుసగా కథ, కవిత్వం, నవల వంటి ప్రక్రియలే కాకుండా ఇంకా ఎన్నో భిన్న ప్రక్రియల రూపంలో ఆంగ్లేయుల పాలనను వ్యతిరేకిస్తూ సాహిత్య రచనలు చేశారు. దీనిలో భాగంగా తెలుగు ప్రాంత రచయితలు కూడా ఆంగ్ల పాలనను వ్యతిరేకిస్తూ సాహిత్య సృజన చేశారు. ఉన్నవ లక్ష్మీనారాయణ, విశ్వనాథ సత్యనారాయణ, అడవి బాపిరాజు, నోరి నరసింహ శాస్త్రి వంటివారు సాంఘిక, చారిత్రక నవలలు రాశారు. అయితే 1970 తర్వాత తెలుగునేలపై స్త్రీవాద కవితోద్యమంతో ప్రారంభమైన గుర్తింపు ఉద్యమాలు అస్తిత్వవాదం వైపు నడిచాయి. తదనంతర కాలంలో దళిత, బీసీ, మైనారిటీ, ప్రాంతీయ ఉద్యమాలతో పాటు వెనుకబాటుతనం, ఆకలి చావులు,కరువులు,వలసలు, కక్షలు వంటి కారణాలు సాహిత్య సృజనకు ముడిసరుకులు అయ్యాయి. దీనిలో భాగంగా ప్రకాశ,నెల్లూరు ప్రాంతంలోని కరువులు, కక్షలు,వలసలు,వెనుకబాటుతనం ఇలాంటి సమస్యలు తీసుకుని దుగ్గినపల్లి

ఎజ్రాశాస్త్రిగారు దళితుల జీవనాన్ని చిత్రిస్తూ కవిత్వం, నవల మొదలగు సాహిత్య ప్రక్రియల ద్వారా సాహిత్యాన్ని సృజించారు. ఇటువంటి విభిన్న వైరుధ్యాలను సంక్లిష్టతలను,సామాజిక జీవన, చారిత్రక కోణాన్ని తీసుకొని దుగ్గినపల్లి ఎజ్రా శాస్త్రి రాసిన మా ఎర్ర ఓబన్నపల్లె నవలను నా పరిశోధన అంశంగా ఎంచుకున్నాను. ఈ పరిశోధనాంశం ఎంపికకు మరొక ముఖ్య కారణతెలంగాణ ప్రాంతంలో పుట్టిన నేను ఇతర ప్రాంతంలో గల చారిత్రక సామాజిక అంశలలను తెలుసుకోవాలనే అభిరుచి కలిగి ఉండడం అందువలన నేను ఆ కోణంలో నేను పరిశోధన చేయాలనుకుంటున్నాను.

## 2. పరిశోధన ఆవశ్యకత

మా ఎర్ర ఓబన్నపల్లె నవలప్రకాశం నెల్లూరు ప్రాంతపు చారిత్రకవాస్తవిక నవల. ఇందులో కరువు కాటకాలు, కులాల మధ్య, మనుషుల మధ్య సంబంధాలు, మానవ జీవన విధానం, వ్యక్తిగత కక్షలు,కులాల మధ్య తేడాలు, రాజకీయం, అంటరానితనం, అగ్రకుల అహంకారం, సామాజిక అసమానతలు, సామాజిక రుగ్మతలు, ఆడవారిపట్ల దౌర్జన్యం, వ్యభిచారం, నమ్మకాలు- మూడన మ్మకాలు, కుల పోరాటాలు,మాదిగ వీరులగాథలు,హిందూమతాచారలు, పాత్ర చిత్రణ, పేదరికం మొదలగు అంశాల ఆధారంగా రాయబడింది ఈ నవల. పైన పేర్కొన్న అంశాలను సామాజిక పరిశీలన కోణంలో పరిశీలించదలచాను.

ప్రకాశం జిల్లా ప్రాంతంలో అనేక మంది నవల, కథా రచయితలు ఉన్నారు. కానీ వారిలో కొంతమంది మాత్రమే ప్రాంతీయ జీవన చిత్రణ,దళిత జీవన చిత్రణకు ప్రాధాన్యమిచ్చారు. వారిలో కళ్యాణరావు (అంటరాని వసంతం), సలీం (వెండిమేఘం), దహనం సాగర శ్రీరామ కవచం, దుగ్గినపల్లి పల్లి ఎజ్రా శాస్త్రి మొదలైన వారు ముఖ్యులు. ఇటువంటి నవల కారులో ఒకరైనఎజ్రా శాస్త్రి ప్రకాశం జిల్లా కనిగిరి ప్రాంతానికి చెందిన ప్రసిద్ధ రచయిత. ఇతను వ్రాసిన పలు అవార్డులు వచ్చాయి దానికి గల కారణాలను, అందులో గల వస్తువు, శిల్ప వైవిధ్యం, సామాజిక అంశాలను పరిశోధించి పాఠకులకు చెప్పాల్సిన ఆవశ్యకత ఉంది. కాబట్టి దీనిని నేను నా పరిశోధనకు ఎంచుకున్నాను.

## 3. పరిశోధన పరిధి

తెలుగు సాహిత్యంలో నవలా ప్రక్రియ 19వ శతాబ్దంలోనే ఆరంభమైనప్పుడు 20వ శతాబ్దంలోనే సంపూర్ణతను సంతరించుకుంది. నవల ఆరంభమైన మొదటిలో వస్తువుగా అతికొద్ది సమస్యలను ఎంచుకున్న ప్పటికీ 20వ శతాబ్దం ఆరంభంలో భిన్న రూపాలు నవలా వస్తువు గా ఉపయోగపడ్డాయి. ప్రకాశం ప్రాంత అస్తిత్వ ఉద్యమాలతో పాటు ప్రాంతీయ చైతన్యం, వలసలు, కరువులు, వెనుకబాటుతనం

కక్షలు వంటి సమస్యలే కాకుండా నిరుద్యోగం, దళిత కులాల ఆధిపత్యం, నీటి సమస్య ,భూమి సమస్య, అంటరానితనం వంటివి అనేక సమస్యలను స్పృశిస్తూ నవలా సాహిత్యం వెలువడింది. ఇటువంటి వైరుధ్యాలతో కూడిన అంశాలను ప్రధాన వస్తువుగా తీసుకుని దానికి చారిత్రక నేపథ్యాన్ని జోడించి దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి రాసిన మా ఎర్ర ఓబన్నపల్లే నవలను చారిత్రక, సామాజికంశాల నేపథ్యంలో పరిశోధించాలనుకుంటున్నాను.

## 4. పూర్వ పరిశోధనలు

వివిధ సాహిత్య ప్రక్రియలలో తెలుగు నవలల్లో సామాజిక చైతన్యం, తెలుగు నవల అస్పృశ్యత సమస్య, దళిత జీవన చిత్రణ,మాదిగ సాహిత్యం,ఆధునిక తెలుగు నవల రీతులు వంటి అంశాలపై వివిధ విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరిగాయి. కానీ దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి రాసిన మా ఎర్ర ఓబన్న పల్లె అనే నవల పైన ఇప్పటివరకు ఎటువంటి పరిశోధనలు జరగలేదని నా పరిశీలనలో తేలింది.

## 5. అధ్యాయ విభజన

**శీర్షిక:** మా ఎర్ర ఓబన్న పల్లె నవల – పరిశీలన

**మొదటి అధ్యాయం** – దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి జీవిత రేఖలు

**రెండవ అధ్యాయం** –మా ఎర్ర ఓబన్న పల్లె నవల – వస్తు వైవిధ్యం

**మూడవ అధ్యాయం** – మా ఎర్ర ఓబన్న పల్లె నవల – పాత్రచిత్రణ

**నాల్గవ అధ్యాయం** – మా ఎర్ర ఓబన్న పల్లె నవల – శిల్ప వైవిధ్యం

## 6. పరిశోధన పద్ధతి:

నవలాసాహిత్యాన్ని అధ్యయనం చేసేటప్పుడు ప్రధానంగా మూడు పద్ధతులను అనుసరిస్తుంటారు. 1. సామాజిక, సాంస్కృతిక అధ్యయన పద్ధతి, 2. సాహిత్య శిల్పానుశీలన పద్ధతి, 3. తులనాత్మక అధ్యయన పద్ధతి. దీనిలో నేను సామాజిక, సాంస్కృతిక అధ్యయన పద్ధతిని ఎన్నుకుని, నవలలో ప్రతిఫలించిన సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, చారిత్రక అంశాలను విశ్లేషించాను.

తెలుగు సాహిత్యానికి దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి చేస్తున్న సేవ అమోఘం కవితలు, వ్యాసాలు, నవలలు అంటూ వివిధ ప్రక్రియల్లో ఈయన రచనలు చేశారు. ఈయన రాసిన మా ఎర్ర ఓబన్నపల్లె నవలలో దళిత మానవ జీవన సంఘర్షణ, వలస బ్రతుకులు, శ్రమ దోపిడీ, కులవృత్తులు, సాంస్కృతిక నేపథ్యాలను పరిశీలించి సిద్ధాంత ప్రతిపాదన చేయడం జరిగింది.

## మొదటి అధ్యాయం

# దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి జీవితరేఖలు

### 1.0 పరిచయం:

స్వాతంత్రోద్యమ కాలంలో జరిగిన చీరాల పేరాల ఉద్యమంలో ప్రకాశం జిల్లా బాగా ప్రసిద్ధి పొందింది. సారవంతమైన నేలలు నీటి పారుదల వసతులు, ఆర్థిక పరిపుష్టి కలిగిన కోస్తాంధ్ర ప్రాంతంలోని గుంటూరు, నెల్లూరులోని కొంత భాగం, రాయలసీమలోని కర్నూలు జిల్లాలోని కొంత భాగం కలుపుకొని 1972 డిసెంబర్ 5వ తేదీన టంగుటూరి ప్రకాశం పంతులు పేరు మీద ఈ జిల్లాకు ప్రకాశం జిల్లా అనే నామకరణం చేయడం జరిగింది. మహాభారతాన్ని రచించిన ఎఱ్రన, సంగీత విద్వాంసుదు త్యాగరాజు, జాతీయజెండా రూపశిల్పి అయినటువంటి పింగళి వెంకయ్య, శ్యామశాస్త్రి, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య వంటి మహానుభావులు జన్మించిన జిల్లా ప్రకాశం జిల్లా.

### 1.1. బాల్యం:

ప్రకాశం జిల్లా కనిగిరి మండల ఎర్ర ఓబన్నపల్లి గ్రామంలో భారతీయ సమాజంలో అట్టడుగు కులానికి చెందిన మాదిగ కులంలో దుగ్గినపల్లి రాజు, సంతోషమ్మ దంపతులకు 1962 జూలై 1వ తేదీన దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి ఏడోవ సంతానంగా జన్మించాడు. దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి సాధారణమైన వలస కూలీ కుటుంబ నేపథ్యం నుండి వచ్చినవాడు. దళిత నేపథ్యం నుండి వచ్చాడు. తమ కుల వృత్తి పరమైన నైపుణ్యంలో (చెప్పులు కుట్టే వృత్తిలో) తండ్రికి సహాయపడేవాడు. 1964లో కనిగిరి ప్రాంతంలో తీవ్ర కరువు రావడంతో సంతోషమ్మ రాజుగారు నాగార్జున సాగర్ ప్రాజెక్టు పనులకు వలసపోయారు. తల్లిదండ్రులతో పాటు ఎజ్రాశాస్త్రి కూడా వెళ్ళి వారికి పనుల్లో సహాయపడేవాడు. 1969లో నాగార్జున సాగర్ నుండి యర్ర ఓబన్నపల్లి తిరిగి వచ్చారు. కొన్ని రోజుల తరువాత ఎజ్రాశాస్త్రి తండ్రి నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనిలో చిన్న అటెండర్ ఉద్యోగంలో చేరాడు. ఆయనకు వచ్చే జీతం కుటుంబ అవసరాలకు సరిపోకపోవడంతో ఎజ్రాశాస్త్రి రెండు సంవత్సరాలు రైతుల వద్ద పశువుల కాపరిగా పనిచేసి తండ్రికి

కుటుంబం పోషణలో సహాయపడ్డాడు. ఇలాంటి సాధారణమైన నేపథ్యం నుండి వచ్చిన ఎఱ్రాశాస్త్రి సహజంగానే ఎన్నో ఒడిదుడుకులకు లోనయ్యాడు. ఎన్న కష్టాల్ని చవిచూశాడు. ఆర్థికపరమైన కష్టాలు అనుభవించాడు. బాల్యం నుండి యవ్వనం వరకు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొన్న ఎఱ్రాశాస్త్రి ఎలాగైన చదువుకోవాలన్న పట్టుదలతో ఇంటర్మీడియట్ వరకు చదివి ఐటిఐ వృత్తి విద్యా కోర్సు అభ్యసించి ప్రస్తుతం ఒంగోలు గుండ్లకమ్మ ప్రాజెక్టులో జె.ఈ.గా పనిచేస్తున్నారు. ఇతను అభ్యుదయ దృక్పథంతో రచనలు చేస్తూన్నారు. ఇప్పటికి అనేక కథలు, కవితలు, వ్యాసాలు రాస్తున్నారు.

### 1.2 విద్యాభ్యాసం:

వలస కూలీగా నాగార్జునసాగర్ వెళ్లిన ఎఱ్రాశాస్త్రి కుటుంబం తిరిగి 1969లో యఱ్రఓబన్నపల్లి తిరిగి వచ్చి తర్వాత కనిగిరిలో ABM, UP స్కూలులో ప్రాథమిక విద్య ప్రారంభించారు. ప్రాథమిక విద్య మొదటి తరగతి నుండి ఆరోవ తరగతి వరకు ABM కనిగిరి అప్పర్ ప్రైమరీ స్కూలులో చదివారు. ఆ సమయంలో తన తండ్రిగారికి నాగార్జునసాగర్‌లో అటెండర్‌గా పోస్ట్ రావడం వలన తూర్పు గోదావరి జిల్లా గోకవరానికి వెళ్లడం జరిగింది. తరువాత ఎఱ్రాశాస్త్రి ఏడవ తరగతి విద్య జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదివాడు. అక్కడ ఆరు నెలలు కొనసాగిన తర్వాత ఆర్థిక పరిస్థితుల కారణంగా తన విద్యాభ్యాసమును ఆపుకొని బాల కార్మికుడుగా యఱ్రఓబన్నపల్లె గ్రామంలో రెండు సంవత్సరాలు రైతుల వద్ద పశువుల కాపరిగా పనిచేశాడు. 1976లో ఎఱ్రాశాస్త్రి కుటుంబ ఆర్థిక పరిస్థితులు కొంత మెరుగుపడిన తరువాత తండ్రి కోరిక మేరకు ఎఱ్రాశాస్త్రి విద్యను కొనసాగించాడు. తన తండ్రి కోరిక మేరకు 1976లో ZPH Schoolలో గోకవరంలో తిరిగి ఏడవ తరగతిలో చేరి తొమ్మిదవ తరగతి వరకు చదువుకున్నాడు. 1979లో తన తండ్రిగారికి ఉద్యోగ బదిలీ జరగడంతో 10వ తరగతి వేరే పాఠశాలలో చదివాడు. తూర్పు గోదావరి జిల్లా ఏలేశ్వరంలో 10వ తరగతి వేరే పాఠశాలలో చదివాడు. 1980లో 10వ తరగతి గణితంలో తప్పడంతో మూడు సంవత్సరాలు ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టులో బాల కార్మికుడిగా పని చేశారు. ఉత్తీర్ణుడయ్యాక ఏలేశ్వరం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు ఇంటర్ హెచ్.ఇ.సి.లో 1983 నుండి 1985 లో పూర్తి చేశారు. పి.ఆర్. కాలేజీలో బి.ఏ. (లిట్)లో చేరి కొన్ని

అనివార్య కారణాలవలన డిగ్రీ చదువు మానేశాడు. పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలులో ఐటిఐ (సివిల్)లో చేరి రెండు సంవత్సరాలు తన వృత్తి విద్యను చదివాడు.

## 1.3 ఉద్యోగ జీవితం:

ఎజ్రాశాస్త్రి ఏలేరు ప్రాజెక్టులో టెంపరరీ ఉద్యోగంలో చేరాడు. 1991లో తన తండ్రి పక్షవాతంతో మరణించారు. తన తండ్రి స్థానంలో మెడికల్ గ్రౌండ్స్‌లో కంపషానెట్ అపాయింట్‌మెంట్ (Compassionate Appointment) అటెండర్‌గా ఉద్యోగ వృత్తిని ఎజ్రాశాస్త్రికి కల్పించారు. 1998 వరకు అటెండర్‌గా విధులు నిర్వహించిన తరువాత 1998 మార్చి 28 జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందాడు. అప్పటి నుండి జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## 1.4 సాహిత్య ప్రస్థానం:

కాలేజీ స్థాయి నుండి కవిత్వం రాయడం ప్రారంభించిన ఎజ్రాశాస్త్రి కొన్ని కుటుంబ పరిస్థితుల దృష్ట్యా 15 సంవత్సరాలు కవిత్వం రాయడం ఆపి వేశారు. తదుపరి 2004 నుండి మళ్ళీ కవిత్వం రాయడం ప్రారంభించాడు.

## 1.5 వివాహం:

ఎజ్రాశాస్త్రి సంతోషమ్మ, రాజులకు ఏడవ కుమారుడు. తల్లిదండ్రుల మాట ప్రకారం తన అక్క కూతురు "కమల"ను 1988లో వివాహం చేసుకున్నాడు. వీరికి 1989లో పెద్ద కుమార్తె "అమృత గాయత్రీ", 1991లో బ్రాహ్మణీ, 1994లో "విజయసారధి" జన్మించాడు. ప్రస్తుతం వీరి కుమారులు ఉన్నత విద్యాభ్యాసాలలో ఉన్నారు.

## 1.6 ఎజ్రాశాస్త్రి రచనలు – పరిచయం:

దళిత కవిత్వం తీరుతెన్నులని ఒక గొప్ప స్థాయికి మళ్లించిన కవులలో ఎజ్రాశాస్త్రి ఒకరు. ఇతని కవిత్వమంతా ఒక ఆక్రోశం, దుఃఖం కట్టలు తెంచుకొని తిరుగుబాటు కవిత్వం అతనిలో సహజంగా అవతరించింది. ఎజ్రాశాస్త్రి కవిత్వం అంతా సంఘటనాత్మక, తక్షణ స్పందన కవులకు గాని, రచయితలకు గాని వారి కవితా వస్తువు సమాజమే కదా! సమాజంలో జరిగే సంఘటనలకు అక్షర రూపాన్నిచ్చి ఆ సంఘటనలను

సమాజం ముందు ఉంచేవాడు రచయిత, ఈ కోవకు చెందినవారే ఎజ్రాశాస్త్రి కూడా; కళ్ల ముందు జరిగే సంఘటనలను కవిత్వీకరించి, సమాజానికి తెలియజేస్తాడు.

ఎజ్రాశాస్త్రి మొదటి రచన "కన్రముక్క" అనే దీర్ఘ కవిత. తను కాలేజీలో చదువుకునే రోజుల్లో రాసింది. తరువాత ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడంలో సమయం లేక పోవడంతో కొద్ది రోజులు రచనా వ్యాసంగానికి దూరంగా ఉండి 2006 నుండి సాహిత్య లోకంలోకి పునః ప్రవేశించి అప్పటి నుండి ఇప్పటి వరకూ వివిధ పత్రికల్లో కవితలు, వ్యాసాలు, వివిధ పుస్తకాలకు సమీక్షలు రాస్తున్నారు.

## 1.7 ఎజ్రాశాస్త్రి రచనలు:

1. కవితా సంపుటాలు, 2. నవలలు 3. సమీక్షలు, వ్యాసాలు అని మూడు రకాలుగా వర్గీకరించుకోవచ్చు.

### 1.7.1 కవితా సంపుటాలు:

ఎజ్రాశాస్త్రిగారు మంచి కవి. ఆయన నిత్యం ఒక కవిత చొప్పునైనా రాస్తుంటారు. ఆయన రాసిన కవితలను వివిధ కవితా సంపుటాలుగా ప్రచురించారు. వాటిని ఇక్కడ పరిచయం చేస్తాను.

#### 1.7.1.1 ఏరువాకై తిరిగి లేస్తా:

ఈ కవితా సంపుటిలో 31 కవితలున్నాయి. ఈ సంపుటిని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి ఆర్థిక సహాయంతో 2006లో ప్రచురించాడు. దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి రైతు కూలీ కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన కారణంగా, రైతులు కష్టాలు, కడగండ్లు దళారుల మోసాలు, ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అనుభవించాడు, చూశాడు. తాను అనుభవించిన కష్టం, దారిద్ర్యం, తన వారసులకు చెప్పాలనే ఉత్సుకత తన విషాదానుభవం ఇతరులతో పంచుకోవాలన్న ఆర్ద్రత ఈ కవితల్లో కనిపిస్తుంది. జాతి జీవనాల్లో నెలకొంటున్న ఆర్థిక సంబంధాలు, మచ్చుకైనా కనపరచని మానవ సంబంధాలు ఈ కవితల్లో కనిపిస్తాయి.

''**బువ్వొద్దు భూమికాలి**

**రాయతీలోద్దు రాజ్యం**

***కావాలి ఇస్తావా !?"*** అని **ఏరువాకై తిరిగి లేస్తా (కవితా సంకలనం – 2006 )**అనే కవితాసంకలనంలో రాయగలిగాడు.

## 1.7.1.2. "ఉత్తర":

ఎఱ్రాశాస్త్రి రాసిన "ఉత్తర" కవితా సంపుటిలో 21 కవితలున్నాయి. పుట్టిన ఊరు కన్న తల్లితో సమానమన్నది భారతీయుల భావన. ఆ భావనను నిజం చేస్తూ తన ప్రాంతంలోని కష్ట నష్టాలపై, వాస్తవంలోని పలు సంఘటనలపై స్పందించి ఈ కవిత సంపుటి రాసినట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఇందులో మొదటి కవిత "ఉత్తర... జూసి ఎత్తర గంప".

## 1.7.1.3. "ఉత్తర... జూసి ఎత్తర గంప":

ఇందులో "వలస కూలీ" జీవితం గురించి వివరించాడు. కొన్ని ప్రాంతాలలో ఉత్తర కార్తెలో వానలు పడితే ఆ ప్రాంతం వారికి పండగే, పడకపోతే బతుకు తెలుపు కోసం మరో ప్రాంతానికి వలస పోవాల్సిందేనంటూ, ఎంతో ఆశగా వర్షాకార్తెల్లో చివరిదశైన ఉత్తర కార్తెలో వాన కోసం ఎదురు చూస్తూ జీవిస్తుంటారనీ వారి జీవనాన్ని వివరిస్తూ ఈ కవిత రాశారు. ఇందులో

> **"ఎప్పుడు చూసినా సూర్యుడు**
> **"గడె" తీసి కనిగుడ్ల నిప్పురవ్వలు జేసి**
> **రోహిణిల విసురుతుంటే**
> **కఱ్ఱు కాల్చి వాత బెట్టిన ఉగ్రరూపం" (పుట:07)**

అంటూ వ్యవసాయమే జీవనాధారమైన వారి ప్రాంతంలో సూర్యుడు ఎప్పుడు కఱ్ఱు కాల్చి వాతబెట్టినట్లుగా ఎఱ్ఱని ఎండతో ఉగ్రరూపం చూపిస్తుంటాడని ఈ కవితలో వారి ప్రాంతం యొక్క కరువును గురించి స్పష్టంగా వివరించాడు.

## 1.7.1.4. చెట్టుకు చితిపేర్చకండి:

సమాజంలో అభివృద్ధి పేరుతో మనుషులు తమ జీవితాలకు ఆధారమైన ప్రకృతిని నాశనం చేసుకుంటున్నారు. ముఖ్యంగా పచ్చని చెట్లను నరికి వాటి స్థానంలో ఎన్నో

భవనాలను కట్టుతున్నారు. మనుషులకు అవసరమైన ఆక్సిజన్‌నే కాదు, పిచ్చుక వంటి పక్షులకు కూడా నివాసం లేకుండా చేస్తూ ముందు తరాలకు వాటిని పుస్తకాల్లో చూసే భాగ్యమే కల్పిస్తున్నాడు అందుకే పర్యావరణంపై దృష్టి పెట్టండంటూ "ప్రకృతి" పసిపాపలతో సమానమని "చెట్టుకు చితి పేర్చకండి" అంటూ ఈ కవితను రాశారు.

***"బడిసంచితో బయలెల్లినప్పుడల్లా***
***చెట్టు నాతో కరచాలనం చేసినట్టు***
***నన్ను చూసి నవ్వినట్లుండేది".***
***చెప్పులు లేని నా చిట్టి పాదాలతో***
***శలవుల పెట్టెతో నడుస్తున్నప్పుడు***
***చెట్ల నీడలు నా పాదాలకు రక్ష!" (పుట:9)***

అంటూ తన బాల్యాన్ని గుర్తు చేసుకుంటాడు కవి. తరువాత

***"అర్ధ వయస్సు పడిలో***
***బస్సు అద్దాల్లో నుండి***
***రెప్పలు విప్పినప్పుడు***
***రోడ్లు విస్తరించి***
***ఏడారిని తలవిస్తున్న మా ఊరు!" (పుట:9)***

భూగర్భ జలాలు ఇంకిపోయి నేల మీద పచ్చదనం హరించుకుపోయినది. చెట్టు చేమ పిట్ట ఏమి సంచరించినా ఎడారి లాంటి ప్రాంతం మాది అంటూ కవి తమ ఊరు "కనిగిరి" ప్రాంతం గురించి తెలియజేసినట్లుంది ఈ కవిత.

***"భూమి మీద చెట్టులా***
***పిల్లలు మొక్క లౌతారు***
***వారిని తుంచకండి***
***ఊడలు దిగనివ్వండి***
***మహా వృక్షాలుగా ఎదగనివ్వండి"***

అంటూ అందమైన బాల్యాన్ని, అంతమైపోతున్న ప్రకృతిని కాపాడమంటూ సమాజానికి తెలియజేశారు ఎజ్రాశాస్త్రి.

అలాగే పర్వాతారోహకుడు మల్లి మస్తాన్ బాబుకు అక్షర నివాళినర్పిస్తూ "దృఢసంకల్పం" అనే కవితను, దళితులను బాణామతి పేరుతో హత్య చేయకండి అంటూ "బాణామతి" కవితను, మనిషి నిలబడాలన్నా, వృద్ధి చెందాలన్నా ముందు మట్టినే నమ్ముకోవాలి, అమ్ముకోకూడదు నేలను, అమ్మను కంటి పాపలా కాపాడుకోవాలని "ఎప్పుడైనా మట్టితో మాట్లాడావా?" అనే కవితను, అంబేద్కర్ వర్ధంతి బాబ్రీ మసీదు విధ్వంసాన్ని పురస్కరించుకుని "పాలకుడే పక్షపతి" కవితను, స్వచ్ఛ భారత్‌కి సలామే చేస్తూ ప్రభుత్వ బడుల్లో స్వచ్ఛ భారత్ రావాలి అంటూ "స్వచ్ఛ భారత్‌కి సెల్యూట్" అనే కవితను, గీతాకారుడు, చలనచిత్ర దర్శకులు బాపుకు అక్షర నివాళిని అందిస్తూ "బాపు" (తండ్రి) అనే కవితను, ఇలా తన కవితలను సూటిగా, స్పష్టంగా, అర్థమయ్యే, ఆలోచింపజేసే విధంగా "ఉత్తర" కవితా సంపుటిని పాఠకులకు అందించాడు దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి.

కరోనా నేపథ్యంలో ***'రోడ్లు చిగురించాలి"*** పేరుతో రాసిన ప్రథమ బహుమతి పొంది, ఈనాడులో ప్రచురితమైన ఎజ్రాశాస్త్రి గారి కవితను ప్రముఖనేపథ్యగాయకుడు, ఇటీవలే మరణించిన ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యంగారు ఇష్టపడి చదివి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ కవితలో కూడా మాదిగజీవితాన్ని వర్ణించకుండా వదల్లేదు ఎజ్రాశాస్త్రిగారు.

***"బతుకు రోడ్డు కోటి వ్యాపారాల కూడలి***
***మనషన్న వాడికి***
***రోడ్డే జీవనాధారం***
***ఫుట్‌పాత్ మీద చిల్లులుపడ్డ గొడుగు***
***గొడుగు కింద బడుగు***
***అతగాడి ఉనికేదిప్పుడు!?***
***నాలుగు పాదాలకు***
***పాలిషైతేనే కదా కుటుంబం కడుపునిండేది,***
***ఇప్పుడు ఇంట్లో***
***దారాన్ని పెనవేస్తున్నాడు రేపటి***
***తెగిన చెప్పుకోసం!***
***మనకు కనిపించదు కానీ***

***రోడ్ల మీద కూడా బతుకు మొలుస్తుంది, చిగురిస్తుంది"*** అని రోడ్లు పక్కన చెప్పులు కుట్టుకునే మాదిగల జీవితాన్ని వర్ణించాడు ఎఱ్ఱాశాస్త్రి దీన్ని ఏప్రిల్ 30, 2020 వతేదీన ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారే స్వయంగా తన ఫేస్ బుక్ వాల్ లో ప్రచురించారు.

## 1.7.1.5. ఎఱ్ఱాశాస్త్రి దీర్ఘకవిత్వం – శ్రీరామసాగర్ వ్యాఖ్య

ఒక రచనని గుర్తించటం సాహిత్య ప్రస్తావనలో తక్షణ కర్తవ్యంగా భావించాలి. విమర్శలో సాహిత్య ప్రస్తావన అనే భావనని గురించి వివరించటం కన్నా అందుకు తగ్గ కృషి చేయటమే విమర్శకుల కర్తవ్యంగా నేను భావిస్తాను. విమర్శకి మరో కర్తవ్య పార్శ్వం సాహిత్య ప్రస్తావనే. ఇటీవల వచ్చిన కొత్త ధోరణులని కొంతమంది విమర్శకులు ఇంకా జీర్ణంచేసికోలేదు. మన విమర్శకులు వాళ్ళ ధోరణిలో నుంచి రచయిత కృషిని పట్టించుకుంటున్నారుగాని రచన తరఫున వకల్తా పుచ్చుకొనే ధోరణికి అలవాటు పడలేదు. రచయిత రచన చేసిన తర్వాత రచయితనుంచి రచన విడిపోతుంది. యింక రచయితకి ఆరచనకి సంబంధం వుండదు. రచన పాఠకుడి వశం అవుతుంది. రచనని పాఠకుడి కంటే కూడా ముందుగా విమర్శకుడి గుర్తింపుద్వారా విమర్శకుడి మొదటి కర్తవ్యం ప్రారంభం అవుతుంది. ఆగుర్తింపు ద్వారా ఆరచనని, ఆరచయిత యితర రచనలని విమర్శకుడు గుర్తించి దానిని వీలున్న చోట ప్రస్తావన ద్వారా ఆరచనని పాఠకుడి దగ్గరికి తీసికెళాలి. అంచేత విమర్శలో సాహి త్య ప్రస్తావన ఒక గతి శీలక పాత్రనే కాక చైతన్య వంతమైన పాత్ర కూడా నిర్వహించి రచయితని బేరీజు వేసేందుకు కృషి చేస్తుంది. రచనా ప్రవాహంలో ముందుకు నడుస్తున్న రచయిత రచనలని అతని కృషి, అతని బలాన్ని, బలహీ నతనీ ఎత్తి చూపటం సాహి త్య ప్రస్తావనలో జరగాల్సిన మొదటి తంతుగా భావించాలి.

నా సాహిత్య ప్రస్తావనలో భాగంగా గత పదేళనుంచి సాహి త్య కృషి చేస్తున్న దుగ్గినపల్లి ఎఱ్ఱాశాస్త్రి ఎదుగుదలని గుర్తించే ప్రయత్నమే ఈ వ్యాసం నిర్వహించే పాత్ర. నిజానికి రచనని గుర్తించే ముందు విమర్శకుడికి ఆరచయితకి సాన్నిహి త్య సంబంధం కూడా చాలా అవసరం. ఒక విమర్శకుడు తారసపడ్డ ప్రతి రచయితని, ప్రతి కవిని కప్పదాటుగా విమర్శంచే కర్తవ్యం నించి బైటపడి, తనకు దగ్గరగా వున్న,తనకు బాగా తెల్సిన, తన ప్రాంతీయ రచయిత కృషిని గుర్తించి ఆ విమర్శని ముందుకు తీసికెళటం చాలా సరైన చర్య. నిజానికి ఒక విమర్శకుడు ఒక రచయితని లేదా ఒక ధోరణి

రచయితలని అంటిపెట్టుకొని వాళ కృషిని కాపాడటం కూడా సాహి త్య ప్రస్తావనలో సరైన చర్యగా భావించాలి.

దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి నాకుగత పదిఏళనుంచి బాగా తెలుసు. అతడి కవితా ప్రయాణాన్ని దగ్గర నుంచే గమనించటమేకాక ప్రోత్సాహి ంచి అతనికి నా తోడ్పాటును ఈరోజు దాకా అందిస్తున్నాను. అందుకే ఈ పరిచయం.

చెప్పులుకుట్టే చేతుల వంశంనించి ఎదిగిన ఎజ్రాశాస్త్రి ఆ మాదిగ జాతి నిర్వహి స్తున్న యం.ఆర్.పి.యస్. ఉద్యమానికి బాసటగా నిలుస్తూనే కేవలం దళిత కవిత్వ నిర్వహణా స్పృహా చాలదని గుర్తించటంలోనే అతని వ్యూహంవుంది. దళిత ఉద్యమాన్ని బహుజనుల చేతికి అందించటం ద్వారా మాత్రమే తమ జాతి ఆత్మగౌరవం మరింత పదును ఎక్కుతుందనే జాతీయ స్పృహా ఎజ్రాశాస్త్రిలో వుంది. అందుకే రచలని దళిత కవిత్వంలో భాగంగా కాక బహుజన కవిత్వ నిర్మాణంలో భాగంగా అతను కృషి చేస్తున్నాడు.

ఎజ్రాశాస్త్రి తన సాహి త్య ప్రస్థానంలో యిప్పటి వరకు వెలువరించిన రచనలు :

**1) కర్రముక్క – దీర్ఘకవిత – ఆగస్ట్ 2005 ప్రచురణ**

**2) ఏరువాకై తిరిగి లేస్తా – కవితా సంకలనం – డిసెంబర్ 2006 ప్రచురణ**

**3) నిప్పుల్లో నడిచే తప్పెట** – దీర్ఘకవిత – డిసెంబర్ 2008

పై రచనలేకాక నిరంతరంగా పత్రికల్లో అతని కవితలు వస్తున్నాయి. ఆ కవితల్లో "బియ్యమూ – బంగారమా అంటా వడ్లగింజ గురించి రాసిన అతని కవిత యిటీవల గొప్ప సంచలనం చేసింది.

కవిత్వం అంటే కేవలం ఓ అనుభవమే కాదు, చరిత్రలో భాగం కూడా. రచన చేయటం చారిత్రక కర్తవ్యంగా భావించే క్రమలో నుంచే వెలువడింది కర్రముక్క దీర్ఘకవిత! ఏజాతి నైతే దూరంగా యింతకాలంగా తోసి వేశారో. ఆజాతే మరుభూమి దగ్గర్నించి, కళ్యాణ వేదికల దాకా దుడ్డుకర్రని చేత పట్టుకొని సమాజాన్ని ముందుకు నడిపించటమేకాక – అన్నింట్లోను వారే ముందువుండి ఆ తర్వాత మరే జాతి అయినా, అనే సామాజిక ఆత్మగౌరవం దట్టించిన ఉద్యమ స్పృహాని ఈ కర్రముక్క దీర్ఘ కవిత

నిరూపించింది. పాలక వర్గాల్ని ఎదురించే క్రమంలో భాగంగా ఈ కర్రముక్క ఓ ఆయుధంగా అవుతుందని ఎజ్రాశాస్త్రి ఎలుగెత్తి చాటాడు.

*''కర్రముక్క కదా అనుకుంటే పొరపాటే*

***ఆకులు వలువలు ధరిస్తే, మహారణ్యం!,*** ఆకులు విదిల్చిచేతే ఒక మహా సింహాసనం అనే ఎత్తుకొలుతో ప్రారంభమైన ఈ మహా ప్రవాహం కవిత

***ఆ..... ''శత్రు సమూహాలపై ఈటేలు విసిరి***
***భూ భకాసురులపై ఒరిసెలు ఎత్తి***
***ఆ నాగరిక***
***అడవితల్లిబిడ్డలకు వనమూలికలై***
***వేర్లనుండి వైద్యాన్ని మొలిపించి***
***ఆకు పచ్చగా చిగిర్చింది నువ్వేకదా?***'' అని ముక్తా యించటమే కాక కర్రముక్కని విముక్తి దాతగా ప్రకటించడం ద్వారా ఆత్మ ప్రభోదాన్ని చాటి చెప్పటం జరిగింది!కర్రముక్క దీర్ఘ కవితతో పాటు ఈ సంకలనం అతని మరిన్ని తొలినాటి కవితలు 16 దాకావున్నాయి.

''రెండు క్షణాల కౌగిలి / మూడో క్షణం చీదరింపు గతం అంటుకోలేదు / వర్తమానం వెంటరాదు అంటూ క్షణికం మీద అతను విసిరిన వైరాగ్యంఅతని కవిత్వ సూటిదనాన్ని తాత్వికంగా విన్న విస్తుంది. ఈపోకడే అతని చాలా కవితల్లో కన్పిస్తాయి. కారణం ఎజ్రాశాస్త్రి ఒక ఆసుకవి. పైగా జానపదకవి. అనేకమంది జానపద కవుల మాదిరే అవలీలగా కవితలు అల్లుతాడు. ఈ అల్లిక అతని నోటి వెంట అనర్గళంగా ప్రవహి స్తుంది. అందుకే అతని రచనలు ధారగా ప్రవాహంగా సాగుతాయి. చెప్పేవిధానంతో కవిత రాయట ద్వారా అతను రెండు ప్రయోజనాలు సాధిస్తున్నాడు. ఒకటి అతని రచన సూటిగా వుంటుంది. రెండు అస్పష్టత ధరి దాపులకు వెలకుండా సూటిగా పాఠకుడికి అనుభూతిని ప్రసాదిస్తుంది. అక్కడే అతని విజయం అతని బలహీ నతలు కూడా బైటపడ్తుంటాయి. ప్రవాహంగా వచ్చేఅతని కవిత్వంలో అక్కడక్కడ కొన్ని నట్లు కన్పిస్తుంటాయి. ఇటీవల ఆ బలహీ నత ఒదలించుకొని సూటిగా కవితవెలువడటం యిటీవలి అతని కవితల్లో స్పష్టంగా కన్పిస్తోంది. అందుకు కారణం అతని నిత్యకృషి, సాదన, అధ్యయనం పైపెచ్చు నిర్భీకత. ఈ నిర్భీకతతోనే అతని కవితలు పండుతున్నాయి. అందునా బాల్యంలో వలకూలీ అయిన తండ్రితో కలిసి సేద్యం చేసిన చేతులు ఈ నాడు కలం పట్టుకొని

ముందుకు వచ్చినప్పుడు 'ఏరువాకై తిరిగి లేస్తా అనే సంపుటిని ప్రకటించటంలోనే రైతుకూలీల పట్ల, రైతాంగం పట్ల అతని ఆవేదన అర్ధమవుతుంది.

రైతుల ఆత్మ హాత్యలకి చలించిన తాను, కళ్లముందర ప్రవాహామైన పంట చేజారిన చేతిలోని బిడ్డలా ఆత్రంగా చేతులెత్తి కాపాడమని ఆక్రోశించినట్లుంది పంటపొలం. అంటా ఓ భావ చిత్రాన్ని మన ముందు వుంచుతాడు. అలాగే రైతుని కూలి తల్లి ముక్కుపుడకై వెలిగే భాస్కరుడుగా చిత్రీకరించటంలోనే అతని భావుకత వెల్లడవుతుంది. రాయటంగా కాక చెప్పడంగా వచన కవితని ముందుకు తీసికెళటంద్వారా ప్రప్రధమంగా ఒక మంచి దళిత కవిగా పేరుతెచ్చుకొన్న ఎజ్రా ఒక సిద్ధాంతం కాడే ఆగిపోకుండా నిరంతర ప్రయాణంలో భాగంగా తన కవిత్వాన్ని బహుజనుల కోసం తర్వాత తర్వాతి రోజుల్లో మలచటం అతని ఎదుగదలని సూచిస్తుంది.ఏకవికూడా ఏదో ఒక సిద్ధాంతం దగ్గరే నిలబడ్తే కొన్నాళ తర్వాత రాయలేడు. చెప్పిందేచెప్పి ఆతర్వాత కనుమరుగై పోతాడు. అలా కాకుండా నిరంతర చలన శీలతతో సమాజానికి దగ్గరగా వచ్చినప్పుడు ఆ కవిలో పరిణతి సాధ్యవుతుంది. ఆ పరిణతిని ఎజ్రా అందుకున్నాడని నేను భావిస్తున్నాను.

''మనస్సు తెరల మాటున నడిచి వెళిన నీ పాదముద్రల సవ్వడి మారు మ్రోగుతునే వుంది అని నా నెచ్చెలి అనడంతో ఆ నెచ్చెలి అంబేడ్కర్ అనే మార్మికతని సాధించటం కూడా ఎజ్రా పరిణతలోని భాగమే. అందుకే ఏరువాకైతిరిగి లేస్తా అని అనటంలో కూడా పాపులకోసం ఏసుక్రీస్తు మూడవదినం లేచినట్లుగా తానూ ముందుకు వస్తాననే మార్మిక ప్రయోగం చేయగలిగాడు. అంచేతనే ఏరువాకై తిరిగి లేస్తానని అనేక కవితలకి సూటి దనంతో పాటు అనేకానేక అర్థాలు పాఠకులు వెతుక్కోవల్సిన అవసరంవుంది. అందుకే ఈ సంకలనంలోని కవితలు ఏనాడు చదివినా పాఠకుడు ఫ్రేష్‌గా ఫీల్ అయ్యే వెసులు బాటుని అతని సంకలనంలో ని కవితలు కన్పిస్తాయి.

'నిప్పుల్లో దరువేయ్ వివక్షలను తరిమేయ్ అనే మేల్కొలుపుతో వచ్చిన మరో దీర్ఘకవిత ఎజ్రా యిటీవలనే వెలువరించిన సంకలనం! యిందులో మిగ్గు, ముడుసు, ఈరగ, గోరోజనం,శరాయి, బొక్కెన మొదలైన ప్రకాశం జిల్లా మాదిగపల్లె మాండలిక పదాలు కోకొల్లలుగా కన్పిస్తాయి. రచయిత తన ప్రాంతీయ స్పృహాని వెలువరించంద్వారా ఆరచనకి ఒక సజీవకతని సాధిస్తాడు. ఆ మాండలిక పదాలు చావకుండా అన్నమయ్య

దగ్గర్నుంచి ఎజ్రాశాస్త్రి మొదలైన జానపద రచయితలంతా ఒకే మెలుకువతోనే ఆపదాలని బతికించగల్గుతున్నారు. భాషని సజీవం చేస్తున్నారు. భాష రచయిత చేతిలోని పనిముట్టు. దాన్ని ఒడుపుగా వాడుకోటంలోనే అతని నిర్మాణ కుశలత కన్పిస్తుంది. మాదిగ జాతిని మేల్కొలిపే మాదిగ పురాణమిది అని ముక్తాయింగా వెలువరించిన 'నిప్పుల్లో నడిచే తప్పెట మనల్ని మాదిగ పల్లెల్లోకి పరిగెత్తిస్తుంది.

''నా చేలో మొక్క / ఇటుకలో మట్టి/ చెప్పుకుమేకు యిలాగ ప్రవాహ స్థాయిలో నడిచే యితని కవిత్వాన్ని పాడుకునే గుణం కూడావుంది. అందుకుతగ్గలయ, దరువు, అతని నిప్పుల్లో నడిచే తప్పెట కవిత్వంలో మనం వెతుక్కోవచ్చు. మిగతా దళిత కవుల మాదిరి ఆక్రోశం, నిందాస్తుతి, అపరిపక్వ పెళుసుదనం ఎజ్రా కవిత్వంలో ఎంతవెత్తుక్కున్నా కానరాదు. అందుకు భిన్నంగా మార్మికత, సూటిదనం, పరిగెత్తుతా, గెంతుతా ఆడుతూ పాడుతూ సాగే పరిమళాలు యితని కవిత్వంలో సాధారణ అంశాలు. ఎప్పుడూ గొప్ప మెళుకువతో కవిత్వం చెప్పిన లక్షణాలే మనకు కన్పిస్తాయి తప్ప స్పృహ దాటి గతి తప్పి నినాద స్థాయి రచనాతత్వం ఎజ్రా కవిత్వంలో మనకు కానరాదు. అందుకు భిన్నంగా నేడు సౌకుమార్యం, లాలిత్త్వం, పదాల ముప్పేటు దాడి, జాతిలోలత్వం నిండుగా యితని కవిత్వంలో వెదుక్కోవచ్చు. ఓ సుకుమార కవి ఎజ్రా! ఓ ప్రేమకుడి లాలిత్త్వం నిండివున్న యితని కవిత్వాన్ని ఎన్నాళయినా ఆస్వాదించవచ్చు. జాషువా కున్న నిర్భీకత, నిజాయితీ వున్న అసాధారణకవి ఎజ్రా శాస్త్రి. అతను ఆంధ్రుడు కావటం మన అదృష్టం. అందులోను కనిగిరి వాడు కావటం మరో గొప్ప అదృష్టం. ఒంగోలు గిత్త పౌరుషం యితని కవిత్వంలోనూ చూడచ్చ''ని శ్రీరామకవచం సాగర్ రాసిన అభిప్రాయం ఎంతో విలువైందిగా భావించవచ్చు.

### 1.7.1.6. పంచమాగ్ని:

ఏ సంఘటనకైన కవి చలించే ఓ మంచి స్పందనతో ఓ ఉదాత్త కవితతో వినిపిస్తాడు. అటువంటి కవితల్లో ఆగ్రహం, నిబద్ధత కవితా నిర్మాణ కుశలత సహజంగా కనిపిస్తాయి. ఇందుకు నిదర్శనం దుగ్గినపల్లిగారి పంచమాగ్ని. ఈయన రాసిన ఈ "పంచమాగ్ని" కవితా సంపుటిలో 43 కవితలు వున్నాయి. ఈయన కవిత్వం సమాజం మీద పొలికేకగా అంతర్లీనంగా దళిత ఘోష కనిపిస్తుంది. తన కవిత్వంలో సెటైర్‌ని దట్టించి సమాజంలో దళితుల పట్ల జరుగుతున్న అన్యాయాలను ఎండగడుతున్న గొప్ప

భావకుడు ఎజ్రా. ఈ పంచమాగ్నిలో చాలా వరకు తక్షణ స్పందన కవితలు ఎక్కువగా వున్నాయి. ఉదాహరణకు "థ్పూ... నీ మొహాన్నా చెప్పు" అనే ఖండికలో జార్జి బుష్ మీద ఓ జర్నలిస్టు

***"మా వద్ద రసాయన ఆయుధాలు లేవిప్పుడు***
***మా కాళ్ళకి చెప్పులు తప్ప***
***మా చెప్పే మా చివరి ఆయుధం" (పుట:52)***

అంటూ కవిత్వం రాశాడు. ముంబాయి దాడులకు నిరసనగా

***"మనుషుల మీద***
***మారణాయుధాలు***
***పదునుబెట్టి...." (పు:49)***

అంటూ "మేరా భారత్ మహాన్" అనే కవితను రాశాడు. నెల్సన్ మండేలాపై "మరలా సూర్యుడై" అనే కవితను రాశాడు ఎజ్రాశాస్త్రి.

***"సహపంక్తి భోజనంలా***
***సామూహిక మానభంగాలు***
***చితిమంటల చిద్విలాసాలు***
***తిరగబడలేనప్పుడే***
***దీపం కొండెక్కుతుంది...!" (పుట:9)***

అంటూ యాసిడ్ దాడులకు గురౌతున్న ఆడవారి పట్ల "పారేట...!" అన్న ఖండిక స్థానిక ఎన్నికల సందర్భంగా నిజాయితీ గల నాయకుల్ని ఎన్నుకోవాలని కోరుకుంటూ "ఓటు వజ్రాయుధం!" అనే ఖండికను రాశాడు. "నిరాదరణకి నిలువుటద్దం...!" అంటూ ప్రకాశం జిల్లా వెనుకబాటుతనాన్ని, అంబేద్కర్ 122వ జన్మదిన సందర్భంగా "అఖండ దీపం"ను, తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్‌కి అక్షర నివాళిగా "అవనతం కాని జయకేతనం!"ను, గ్రానైట్ గనిలో ప్రాణాలు కోల్పోతున్న కూలి సోదరుల రెక్కల కష్టాలను తెలుపుతూ "కూలీ కుండకు రాదు!" కవితను రాశారు. వీటితో పాటు సమాజంలో జరుగుతున్న అనేక విషయాలకు స్పందించి కవిత్వం రాస్తుంటారు. ఆయన కవిత్వంపై అనేకమంది విమర్శకులు విశ్లేషణాత్మ వ్యాసాలు రాశారు.

### 1.7.1.7. పులికొండ సుబ్బాచారిగారి వ్యాఖ్య

''నేటి వచన కవితా నిర్మాణ మార్గాలలో నేటి దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి కవిత ఒక మంచి ఎమోషనల్ కవిత అని చెప్పవచ్చు.

కవిత్వం పైన తక్షణ ప్రతిస్పందన దానిపైన విస్తృతమైన సాహిత్య విమర్శ అంత బాగుండదని నాభావన. ఒక ధోరణి విషయంలో కొంత కాలం ఆగి అది ఎలా పోతుందో గమనించి రాస్తే ఆ విమర్శకున్న విలువ బాగుంటుంది. అలా కాక ఆకృతి దాల్చని ధోరణుల పైన రాయడం అంత మంచి పని కాదు అని నేనూ అనుకుంటాను. నేటి వచన కవితల్లో వస్తువు పరంగా కొన్ని మార్గాలు స్పష్టంగానే కనిపిస్తాయి. స్త్రీవాద కవిత, మైనార్టీ వాద కవిత, దళిత కవిత అందులో భిన్న ధోరణులు, దళిత స్త్రీవాద కవిత అని మరొకటి, బీసీవాద కవిత, ఇలా వస్తువును బట్టి వేరు వేరు మార్గాలు మనకు కనిపిస్తున్నాయి. ఇవి సామాజిక సిద్ధాంత మార్గాలు. కానీ ఈ అన్ని సిద్ధాంత మార్గాలలో కవి రచనా ప్రతిభ ఎంత ఉన్నది అనే దాన్ని బట్టే ఆ కవిత బతుకుతుంది. ఆ కవి లేక కవయిత్రి బతుకుతారు. అస్పృశ్యత అనే సామాజిక జాడ్యం గురించి ఆనాటి తరంలోని కవులు ఎందరో రాశారు. కాని జాషువ కవిత బతికి ఉంది. దీనికి కారణం అందులోని సృజన శక్తి ప్రతిభాశక్తి.

నేటి వచన కవులను సిద్ధాంతం తో కాకూండా ప్రతిభ ఆధారంగా చూస్తే మనకు కొన్ని మార్గాలు కనిపిస్తాయి. వచన కవిత నిర్మాణంలో అసాధారణమైన ప్రతిభ చూపిస్తున్నారు కొందరు.

కొన్ని కవితలను చూస్తే కొన్ని నిర్మాణ యూనిట్లు కనిపిస్తాయి. వాక్యరచనలో భిన్నమైన ధోరణి కనిపిస్తుంది. ఒక్కో యూనిట్ ని విడిగా చదివితే అవి అర్థం కావు. అన్ని యూనిట్లను కలుపుకొని సమన్వయం చేసి చదివితేనే ఆ కవితలో అంతస్సారం మనకు అవగతం అవుతుంది. ఈ కవితల్లో శైలి ప్రౌఢంగానే ఉంటుంది. పైకి చదవగానే బోధపడదు. అన్ని పంక్తులను కింది నుండి పైకి సమన్వయించుకుంటేనే కనిపిస్తుంది. నారికేళ పాకంలా ఉంటుంది కవిత కాస్త కష్టపడి పగలకొట్టి ఆనందించాలి.

మరికొన్ని రకాల వచన కవితల్లో ఇలా యూనిట్లు కనిపించవు. కింది నుండి పైదాకా ఒకే యూనిట్ లాగ కనిపిస్తాయి. వాక్య రచనలో పెద్ద చమత్కారం కూడా కనిపించదు. కాని పైకి రాసే వచనం కాని వాక్యాలు కాని కవి ఉద్దేశించిన అర్థానికి

చెందినవి కావు. మొత్తం చదివితే ఇంకెక్కడో ఉన్న వస్తువు పాఠకుడికి అర్థం అవుతుంది. ఓహో కవి రాసింది ఈ వస్తువా అని తోస్తుంది. ఇది సుదీర్ఘమైన ధ్వని ఎక్కడో ఉన్న నక్సల్ ఉద్యమం గురించో లేదా ఒక సామాజిక వర్గం మరొక సామాజిక వర్గం పైన చేసే దుర్మార్గం గురించో వస్తువు ఉంటుంది. కాని కనిపించే వాక్యాలలో పదాలలో ఇవెక్కడా కనిపించవు. ఇదొక తరహా వచన కవితా నిర్మాణం. వస్తువుతో ధ్వని నిర్మాణం చేసి లాక్కుపోతాడు కవి. ఇదే వస్తుధ్వని.

ఇక మరొక రహా కవితలు కనిపిస్తున్నాయి. అన్నీ సాదాసీదా వాక్యాలు కనిపిస్తాయి. భాష చాలా ఆకర్షకంగా ఉంటుంది. ఒక చిత్రాన్ని చిత్రిస్తాడు కవి. మంచి వీడియో గ్రాఫర్ చిత్రించిన చిత్రంలా సాగుతుంది ఈ కవిత. సాదాసీదాగా కనిపించినా కూడా ఇక్కడ కవి పాఠకుడి మనస్సులో ఒక ఏమోషన్ ని సృష్టిస్తాడు. ఇక్కడే పాఠకుడు కదిలిపోతాడు. మనసుకు హత్తుకుంటుంది కవిత. ఇక్కడ కవితలో నిర్మాణ వైచిత్రి కాని భిన్న వాక్యరచనా శైలి కాని ప్రౌఢ భాషాప్రయోగం కాని ఉండదు. ఈ ఎమోషన్ ఏదైనా కావచ్చు. విషాదం కావచ్చు, ప్రేమ కావచ్చు, శృంగారం కావచ్చు, ఉద్యమ వీరం కావచ్చు, హాస్యమైనా కావచ్చు. వీటినే సంప్రదాయ కావ్యశాస్త్రాలు రసం అని అన్నారు. కవితని ఇలా గ్రహించడాన్ని ఈ విమర్శని సాంప్రదాయిక కావ్యవిమర్శ పద్ధతిగా భావించ వలసిన పని లేదు. మనుషులలో ఎమోషన్స్ ఉండేవి. అవే ఎమోషన్స్ వేల సంవత్సరాలుగా నేటికీ అవే ఉన్నాయి. కాబట్టి రససిద్ధాంతం నేటికీ రిలవెంట్.

ఇవాళటి దుగ్గిన పల్లి ఎజ్రా శాస్త్రి కవితలో ఇక్కడ చెప్పిన ఈ మూడో లక్షణం ఉంది. భాష వాక్య రచన సాదాసీదాగా ఉంది. ఎక్కడా లోతైన ధ్వని ఏదో సృష్టించాలి అని కాని లేదా వస్తువును లోలోపలి పొరలలో ఇమిడించి చెప్పాలని కాని ప్రయత్నం చేయలేదు. కరోనా లాక్ డౌన్ సందర్భంగా నిర్జనమైన నగరంలోని ఒక గత జీవన చిత్రాన్ని కమనీయంగా వర్ణించాడు. చిన్న చిన్న వాక్యాలతోనే భిన్న జీవన దృశ్యాలను చిత్రించాడు. మనస్సులో ఆర్ద్రతని కలిగించాడు. కరుణ అనే ఎమోషన్ తో మనస్సును నింపగలిగాడు ఈ కవితలో. ఈ నెల రోజుల్లో ఈ తరహా కవితలు కొన్ని వచ్చాయి. వాటిలో దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి కవిత చాలా బాగుంది. అతని కవితను గురించి రాయాలనుకునే దాని ప్రత్యేకత లేదా ఇతర వచన కవితా మార్గాల గురించి చెప్పితే బాగుంటుంది అనుకొని చెప్పాను.

ఇక ఇంకొక తరహా కవితలు ఉంటాయి. వాక్యాలు సాదాసీదా, భాషా వైవిధ్యంకాని వాక్యరచనలో వైచిత్రి కాని ఉండదు. అలా గని లోతైన ధ్వని అంటే కనీసం వస్తుధ్వని అయినా ఉంటుందా అనిచూస్తే అదీ ఉండదు. మంచి అలంకారాలను ప్రయోగించి ఆకర్షకంగా తయారు చేస్తున్నాడా అంటే అదీ ఉండదు. కేవలం కవిత అంతా వార్తలాగా వాచ్యార్థం దగ్గరే ఆగి పోతుంది. పాఠకుడు లోపలికి పోయి చూడడానికి ఏదీ ఉండదు. కవి పాఠకుడిని అక్కడే ఆపేస్తాడు. దీన్ని ఏ విలేకరి అయినా రాయగలడు కదా అనుకునే విధంగా ఉంటుంది. దురదృష్టం ఏమంటే యువకులే కాదు కొందరు వృద్ధులూ ఈలాంటి కవితలు రాస్తున్నారు. పైన చెప్పిన నాలుగు మార్గాల కవితలలో ఇదే అథమమైంది.

పైన చెప్పిన నాలుగు మార్గాల కవితలు నేటి యువతరం రాస్తున్న కవితల్లో చూడవచ్చు. వాటి గురించి ఇంకా విపులమైన వ్యాసం రాయవలసే ఉంది'' అని ప్రసిద్ధ విమర్శకుడు ఆచార్య పులికొండ సుబ్బాచారి అభిప్రాయపడ్డారు.[i]

చెన్నై విశ్వవిద్యాలయం తెలుగు శాఖ నుండి 'ఏరువాకై తిరిగి లేస్తా' కవితా సంపుటిపై ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ గారి పర్యవేక్షణలో గీత అనే విద్యార్థిని ఎం.ఫిల్ చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ, ఒంగోలులో సాంకేతిక అధికారిగా ఉద్యోగిస్తూ మరికొన్ని నెలల్లో ఉద్యోగ విరమణ పొందబోతున్న వీరి కవితను ఆస్వాదిద్దామా

***నవ్వు నాలుగు విధాల చేటా ??***
***అప్పుడప్పుడు ఆకాశం మనవైపు చూసి నవ్వుతూ ఉంటుంది***
***అవి మేఘాలైనా కావచ్చు***
***అది హేళనా కావచ్చు ఎగతాళి కావచ్చు***

***మెరవడమంటే నవ్వడమే కదా !?***
***నవ్వు నాలుగు విధాల చేటన్నారు***
***నాగరిక ప్రపంచానికి***
***నవ్వులు అవసరం లేదంటారా ?***
***అంతా తమలో తాము***
***ముసి ముసిగా నవ్వుకుంటున్నారు***

మేఘాలు రథాలమీద తిరుగుతుంటే
ఎక్కడ ఏకు మేకై పిడుగై పడుతుందోనని
ప్రాణాలను అరిచేతిలో
పెట్టుకు బతుకుతున్నారు ప్రజలు

'నవ్వినా ఏడ్చినా కన్నీళ్ళే వస్తాయ'న్న
కవి గుర్తొస్తుంటాడు..
నవ్వు అధికమైతేనే బోరున వర్షమొస్తుంది దుఃఖమై ఏడ్పు ఏరులై పారి
నదులై ముంచుతుంది
అంతా సముద్రం వైపే చూస్తున్నారు

మనిషీ ! ఒరే వెర్రివాడా!
నవ్వే కాదు ఏడ్పు ఏన్నో విధాల చేటు
మాటకు ముందు ఓ నవ్వు
మాటకు ముందు ఓ ఏడ్పు
అనర్థాలు కాదని ఎవరన్నారు ?

రా !
మనం మరలా ఆకాశం వైపు చూద్దాం..

అది మేఘమై నవ్వకపోతే
చేనై పండదని నీకు తెలియదా!

పశుపక్ష్యాదులు జీవరాసులు
గొంతెండి చావాల్సిందే
ఆకాశం నవ్వకపోతే నేల ఎండినట్టే
నవ్వు కవ్వింపే కాదు
కనికరమైన పలకరింపు

*నవ్వు పలువిధాల పసిడి పంట*
*అందుకే*
*ఆకాశమై మనమూ నవ్వుదాం ! రండి !*
*నవ్వు నాలుగు విధాల చేటే కాదు !*
*నవ్విన నాపచేను పండుద్ది*
*తస్మాత్ జాగర్తా !!*
*పై కవితకు పరామర్శ చూద్దాం!*

వాతావరణ మార్పులతో ప్రపంచ వ్యాప్తంగా ప్రకృతి నిష్క్రమణ జరుగుతున్నది. ఆహార సంక్షోభం పెరుగుతున్నది. ఉన్న ఊళ్ళు విడిచి కొట్లాది ప్రజలు వలస బాట పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో మానవుడి అంతర్గత ప్రకృతి కూడా క్షిణస్థితిలోకి నెట్టబడుతున్నది. అంచేత కళలు వ్యక్తి కోసం సృష్టించాల్సిన అవసరం పేరుకోబోతున్నది. వ్యక్తి అంతరంగికంగా హీనస్థితిలోకి కొట్టుకుపోతున్నాడు. ఇక్కడ ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. వ్యక్తి ఏకవచనం కాదు. బహువచనం.వ్యక్తి బాగుపడకుండా సమాజం ఎదగదు. అందుకే కళలు వ్యక్తికోసం అనే నినాదం తిరిగి ముందుకు తీసుక రావల్సివస్తున్నది. కళలు ఎవరి కోసమో చాలా నినాదాలు అనుసరించాము. కానీ దారుణంగా మోసపోయాము. అందుకే కళలు ఎటువైపుకి మరలాలో తిరిగి నిర్వచించాల్సిన అవసరం ఏర్పడుతున్నది. సమస్త ప్రకృతిని, అందులో భాగమైన మనిషిని తిరిగి నిర్మాణం చేయాల్సిన బాధ్యతను గుర్తుచేయాల్సి వస్తున్నది.

చాలా బాగా రాసిన ప్రస్తుత కవిత 'నవ్వు నాలుగు విధాల చేటా'– కవితలో కవి సరిగ్గా ప్రకృతిని–మనిషిని కలిపి కుట్టి చదువుతున్నాడు. కొంత హెచ్చరికలూ చేస్తున్నాడు. నాగరిక ప్రపంచానికి నవ్వులు అవసరం లేదంటారా?' అని ప్రశ్నిస్తున్నాడు నవ్వు ఎందుకు అవసరమో వివరిస్తున్నాడు. 'మనిషీ ఒరే వెర్రివాడా! నవ్వే కాదు! ఏడుపు ఎన్నో విధాల చేటు! – అని బోధిస్తున్నాడు. ఈ కవితలో కవి ప్రధానంగా వాతావరణాన్ని, భౌతిక శక్తులని, మానవ అంతర్గత స్థితిని పట్టుకొని ఒక మంచి అల్లికతో ఒక చర్చని లేవనెత్తుతున్నాడు. అంతేకాదు కవిత ప్రారంభం కూడా చాలా చక్కగా వుండి. "అప్పుడప్పుడు" ఆకాశం మన వైపు చూసి నవ్వుతూ ఉంటుంది!' అంతే కాదు " అది మేఘమై నవ్వకపోతే | చేనై పండదని నీకు తెలియదా! అనటం ద్వారా కవితని సక్రమంగా లింక్ చేశాడు. అంతే కాదు 'పశు పక్షాదులు / జీవరాసులు గొంతెండి చావాల్సిందే |

ఆకాశం నవ్వకపోతే నేల ఎండినట్టే / నవ్వు కవ్వింపే కాదు/, కనికరమైన పలకరింపు/ ” అని ముక్తాయిస్తున్నాడు..మంచి కవితా చరణాలతో చక్కగా!. నిజానికి ఈ కవిత 'కనికరమైన పలకరింపు'తో పూర్తి అవుతున్నది. మంచి ఎత్తుకోలుతో ప్రారంభమైన కవిత. ఎక్కడ ఆపితే బాగుంటుందో అక్కడ ఆపితే బాగుంటుంది. కవికి వాచ్యం నుంచి తప్పించుకొనే ప్రమాదమూ తప్పుతుంది అయితే కవి కొన్ని బాధ్యతలు తలకెత్తుకున్నప్పుడు కొంత కవిత్వాన్ని త్యాగం చేయాల్సిన పరిస్థితులూ ఏర్పడుతాయి. అందుకే "ఆకాశమై మనమూ నవ్వుదాం రండి ” అని పిలుపునిస్తున్నాడు, పకృతి పరంగా చైతన్య పరిచే కవితని రాసిన కవికి స్వాగతం. కవి నుంచి ఇటువంటి గొప్ప కవితలు మరిన్ని ఆశిద్దామ''ని సాగర్ శ్రీరామ కవచం అన్నారు.[ii]

## 1.7.2. నవలలు:

ఎజ్రాశాస్త్రిగారు కవిత్వంతో పాటు మంచి నవలలను రాశారు. వాటిని ఇప్పుడు పరిచయం చేసుకుందాం.

## 1.7.2.1 ధనస్సు (2019):

ఏజెన్సీ ప్రాంత నేపథ్యంలో సాగిన పేద, దళిత క్రైస్తవ గిరి జన ప్రజల జీవన విధానానికి, మైదానపు ప్రాంత మోస పూరిత చర్యలకు నిలువెత్తు నిదర్శనం ఈ నవల.

శ్రామికుల పక్షాన నిలిచి పోరాటం చేసి కమ్యూనిస్టు సిద్ధాంతాలను శ్వాసగా జీవించి బూర్జువాల స్వార్థ ప్రయోజనాల కోసం కన్నతండ్రి కుట్రకు బలైన యోగి జీవితాన్ని ఇందులో .... చిత్రించాడు ఎజ్రా శాస్త్రి.!!..

మేనమామ ఆశయాలు సిద్ధాంతాలను వారసత్వంగా పుణికి పుచ్చుకొని ఏజెన్సీ ప్రాంతంలో దగాపడ్డ దళితు లకు, గిరిజనులకు అండగా నిలిచి వారి పక్షాన వ్యాజ్య మాడి, వారి వెన్నంటే నిలచి, నాయకుడి కథను, అలాగే, రాష్ట్ర మంత్రి పదవి పొందిన నిస్వార్థ విప్లవ వీరుడిగా శ్యామ్ అలియాస్ సోము జీవితాన్ని ఇందులో...... చూపించాడు.!!

క్రైస్తవ దళిత, గిరిజన మహిళలనే కాదు వలస కూలీలు గా వచ్చిన వారి ఆడబిడ్డల పై అత్యాచారాలు, మోస పోయిన స్త్రీలను, మాతృ మూర్తి వేదనను ఇందులో చూపించాను., ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబాటుతనం గురించి మాత్రమే కాకుండా..వారిపై జరుగుతున్న అరాచకాలను

గురించి, స్త్రీ చైతన్యాన్ని, స్త్రీ స్వేచ్ఛనుస్త్రీ అభ్యుదయ భావాలకు ఇందులో ప్రాధాన్యం ఇచ్చాడు ఎజ్రాశాస్త్రి. దళిత, గిరిజన వెనుకబడిన జాతుల ఆరాధ్యు లైన అల్లూరి సీతారామ రాజు, అంబేద్కర్, పూలే, బిర్సా ముండా వంటివారి.... గురించి చెప్పాడు..అంతేకాదు ఆ నాయకుల ఆశయ సిద్ధికై ఉద్యమాలే ఊపిరిగా ప్రజల్లో చైతన్యం నింపిన మేధాపాట్కర్, బొజ్జా తారకం, కత్తి పద్మారావు, శివ సాగర్ వంటి వారి ప్రస్తావన కూడా ఇందులోకనిపిస్తుంది.!!

దీనిలోని చిన్న భాగాన్ని చూస్తే, ఆయన నవలాశైలి తెలుస్తుంది.

*‘‘ఒక పెద్ద దివాణం లాంటి పెంకుటిళ్ళు. దానిముందు పెద్ద చెక్కగేటు: గేటు తియ్యాలంటే గుండె ధైర్యం ఉండాలి. ఇంటిలోపల నాలుగు బలమైన జాతికుక్కలు! పగలైతే గొలుసులతో కట్టి ఉంచుతారు.... రాత్రుళ్ళు టార్చి లైట్లు లాంటి జిగేల్ మనే కళ్ళతో ప్రహారి గోడలోపల తిరుగుతూ ఉంటాయి!..... తెలిసిన వారయినా, తెలియని వారయినా బయట పిలుపు గంట మౌగించి కొంచెంసేపు ఆగి లోపలి వెళ్ళాల్సి ఉంటుంది! గంట మౌగించకుండా లోపలికి వెళ్ళారా, వాళ్ళు ప్రాణాల మీద ఆశలు వదులుకోవాల్సిందే.*

*వెంకటస్వామి ఇంటిని ఉదయాన్నే చూడాలి. తూర్పు గుమ్మం కాబట్టి "సూర్యుడు వంగి, వెంకటస్వామి ఇంట్లోకే చూస్తున్నాడా!" అన్నట్టు ఉంటుంది. గోడమీద నెమళ్ళు, ప్రహరీ లోపల కోళ్ళు,పావురాలు,గిన్నెకోళ్ళు, టర్కీ కోళ్ళు, మధ్య మధ్యలో లేగదూడలు చెంగు, చెంగున గెంతుతూ "అంబా" అని అరుస్తుంటాయి...’’*

ఇలా కొనసాగుతుంది ఆ నవల.

### 1.7.2.2 చంద్రవంక (2021):

సమకాలిక సామాజిక నేపథ్యంతో, వర్తమాన పరిస్థితుల కు అద్దంపడుతూ, దుగ్గనపల్లి ఎజ్రా శాస్త్రి' రాసిన నవల చంద్రవంక " ..!!

ఈ నవల్లోని వర్తమాన పరిస్థితులు కొందరికినచ్చకపోవచ్చు గాక, రచయిత తన సామాజిక వర్గం పక్షానవకాల్తా తీసు కొని ఈ నవల రాసి వుండొచ్చుగాక, కానీ, ఇందులో..... వ్యక్తమైన బాధ ( pain) లోని నిజాయితీని యేమాత్రం శంకించలేం.!!

మనువాద సమాజంలో కొన్ని కులాల ఆధిపత్యం కింద, మరికొన్ని కులాలు నలిగిపోవడం, అణగదొక్కబడటం.. మామూలే.సమాజంలోని వ్యత్యాసాలను సరిదిద్ది,అంద రికీ సమన్యాయం చేయాల్సిన రాజ్యం కూడా తన స్వీయ

ప్రయోజనాలు,మనుగడ కోసం దళితులు, నిమ్నవర్గాలపై సీత కన్ను వేయడం కొత్తేం కాదు.. సమాజంలో మెజారిటీ వర్గం, మైనారిటీలను చిన్నచూపు చూడటమూ మనకు తెలుసు..ఈ సామాజిక అసమానతలు, ఆర్థిక వ్యత్యాసా లు, దళితుల అణచివేత, నిమ్న వర్గాల మానసిక సంఘ ర్షణ,తాగితే,పీడితుల వేదన, ఆవేదన,బాధల్లోంచి పుట్టిందే ఎజ్రా శాస్త్రి నవల చంద్రవంక..

ఈ నవల్లో గతకాలపు గాయాలు,పెల్లుబికిన ఉద్యమాలు అక్షరం మార్చుకొని మనకు కనబడతాయి. కారంచేడు .. సంఘటనల్లాంటి చేదు ఘటనలు.. మన కళ్ళముందు కదలాడుతాయి..నవల ఆసాంతం చదవండి.. అర్థంగాక పోతే మళ్ళీ చదవండి..చదివేటప్పుడు మాత్రం ఆర్తుల, బాధితులతో శృతికలపండి. వారి ఆవేదనతో మమేకం ఈ నవల మనలోకి ఇంకదు..!! తెలుసు..ఈ సామాజిక అసమానతలు, ఆర్థిక వ్యత్యాసా లు, దళితుల అణచివేత, నిమ్న వర్గాల మానసిక సంఘ ర్షణ,తాగితే,పీడితుల వేదన,ఆవేదన,బాధల్లోంచి పుట్టిందే ఎజ్రా శాస్త్రి నవల చంద్రవంక..

పేరుకు తగ్గట్టే నవల మొత్తం చంద్రవంక పాత్ర చుట్టూ తిరుగుతుంది..అడివిలోని ఉద్యమాల్లో ఇలాంటి చంద్ర వంకలు అప్పుడప్పుడు మనకు వార్తల్లో తారసపడు తుంటారు.అంతేనా? చంద్రవంక తో పాటు దేవదాసీలు, సాంఘిక దురాచారాలు, బడుగు జీవుల బతుకుచిత్రాలు ఎన్నో మనకు ఈ నవల్లో తారసపడతాయి.

ఈ నవల గురించి ప్రముఖ విమర్శకులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, జి.లక్ష్మీనరసయ్య తదితరులు ముందుమాటలు రాశారు. అనేకమంది సమీక్షలు చేశారు. ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ఈ నవల గురించి రాస్తూ ఇలా అన్నారు.

*''చంద్రవంక సాహిత్యపరంగా చూస్తే ఒక నవల. చరిత్ర పరంగా చూస్తే ఒక వాస్తవ చరిత్ర. సామాజిక శాస్త్రపరంగా చూస్తే వివిధ వర్గాలు, కులాలు, మతాల సంఘర్షణల ప్రతిఫలనం. రాజకీయంగా చూస్తే కొన్ని ఆధిపత్య వర్గాలు, మరికొన్ని పీడిత వర్గాల్ని తమ పాలనకు అనుకూలంగా ఎలా ఉపయోగించుకుంటారని గుర్తించగలిగే రాజకీయ శాస్త్రం. ఆ దాడుల వెనుక దాగిన ఆర్థిక శాస్త్రాన్ని చెప్పిన నవల. వస్తుపరంగా అన్ని పార్శ్వాలూ ఈ నవల్లో వున్నాయి. సాహిత్యపరంగా పరిపూర్ణమైన నవలా లక్షణాలతో పాఠకుణ్ణి ఏకబిగిన చదివిస్తుంది.''*

డా. బద్దిపూడి జయరావుగారు ఈ నవల గురించి వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు. ''చంద్రవంక పాత్ర ద్వారా తన అనుభవాల్ని, ఆక్రోశాన్ని, గుండెమంటల్ని తెలియజేస్తారు. చంద్రవంక నవల్లోకి వెళ్ళేకొద్దీ రాష్ట్రంలో జరిగిన అనేక దాడులు, వాటి పూర్వాపరాలు మనకు ఆవేశాన్ని, ఆలోచనను, ప్రతిఘటన, పోరాటం తెగింపు నేర్పుతాయి. బడుగు జీవుల బతుకు చిత్రం. సాంఘిక దురాచారాల, దేవదాసీ వృత్తి, బహుజనులపై జరిగిన దాడులు, సామాజిక ఉద్యమాలు మరెన్నో సంఘటనలు కథావస్తువులుగా మనల్ని నవల్లోకి తీసుకొనిపోయి నవలాంతం వరకు పాఠకులను కట్టిపడేస్తుంది.''

ప్రముఖ పరిశోధకుడు గుండిమెడ సాంబయ్య ఈ నవల గురించి ఇలా పేర్కొన్నారు. *''చారిత్రకంగా జరిగిన సంఘటనను వస్తువుగా స్వీకరించి కథలు, నవలలు రాయడం అనేది కత్తి మీద సాము లాంటిది. అలాంటి ప్రయోగాలను తెలుగు నవలాకారులు చాలా అరుదుగా చేస్తుంటారు. ఈ అరుదుగా వచ్చే నవలలో అత్యంత అరుదైన నవల దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి "చంద్రవంక". సామాజిక – రాజకీయ విషయాలను నేపథ్యంగా చేసుకుని వచ్చిన యితర నవలలతో పోల్చుకున్నప్పుడు, ఎజ్రా శాస్త్రి ఎనభై రెండు (82) పేజీల (ముందుమాటలు కలుపుకుని 110 పేజీలు) చంద్రవంక నిడివి చాలా చిన్నది. గట్టిగా పట్టుకుని కూర్చుంటే రెండున్నర గంటల్లో నవలను ఆసాంతం చదవవచ్చు. అయితే పిట్ట కొంచెం కూత ఘనం అన్న చందాన, చంద్రవంక నవల తెలుగు గడ్డపై దాదాపుగా అయిదు దశాబ్దాల బహుజన జీవన చిత్రాన్ని ముఖ్యంగా సామాజిక ఉద్యమాల జీవన గమనంలోని అనేక కోణాలను ఆవిష్కరింపజేసే ఒక ప్రయత్నం.''*

## 1.7.2.3. ఎర్రఓబన్నపల్లె (2018):

ఈ నవలపైనే నాపరిశోధన. కనుక, దీన్ని ఇక్కడ కేవలం ప్రస్తావించి, తర్వాత అధ్యాయాల్లో నా పరిశోధనను విశ్లేషిస్తాను. ఈ నవల గురించి ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ఒక పరిశోధన పత్రంలో ఇలా వ్యాఖ్యానించారు. *''మా ఎర్ర ఓబన్నపల్లె' ( 2018) లో దుగ్గనపల్లి ఎజ్రాశాస్త్రి 'ముత్యాలు' అనే దళిత స్త్రీ పాత్రలో జానపద రీతిలో స్వచ్ఛమైన మనసుకూ, పవిత్రతకూ నిదర్శనంగా నిలిచే అరుంధతీదేవి తత్త్వాన్ని వర్ణించాడు. తల్లి చనిపోయి అనాథలయ్యే పరిస్థితుల్లో వాళ్ళని పెంచడం కోసం, 15 యేండ్ల ముత్యాలు 50 యేండ్ల ముసలివాణ్ణి వివాహమాడ్డానికి కూడా వెనుకాడలేదు. పెళ్ళి అయిన తర్వాత అతను పిడుగు పడి చనిపోయినా, తనపై అనేకమంది పురుషులు*

*కోరికను పెంచుకున్నా, తన స్వచ్ఛతను కోల్పోలేని నిగ్రహ వ్యక్తిత్వం దళిత స్త్రీల్లో ఉంటుందని నిరూపించే పాత్ర. ఆమెను అంత దళితురాలనీ, అస్పృశ్యరాలనీ నిందిస్తున్న సమయంలో ఆ ఊరిలో నరసింహస్వామి దేవాలయం దగ్గర ఎవ్వరు పెట్టినా నిలవని సమయంలో ముత్యాల వల్ల అది నిలబడిందని ఆమెలో మహిమలున్నాయనే నమ్మకాన్ని ప్రజలంతా నమ్ముతుంటారు. వైద్యం నేర్చుకొని ప్రజలకు తోడ్పడ్డం, తనపై అపవాదులేసిన రెడ్డికి పట్టిన రాచపుండుని తన వైద్యంతో నయం చేయడం వంటి సన్నివేశాలు పగా, ప్రతీకారాలకంటే, ప్రేమ, కరుణలకే దళితులు ప్రాధాన్యాన్నిస్తారనే సూచన చేశాడు రచయిత.'' (దళిత స్త్రీ వాద నవలా తత్త్వం, ఔచిత్యం అంతర్జాల మాసపత్రిక, అక్టోబరు, 2020)*

ఈ నవల గురించి నా పరిశోధనలో సమగ్రంగా వివరిస్తాను.

## 1.8 అవార్డులు:

ఎజ్రాశాస్త్రి 2007లో అంబేద్కర్‌ని చెలిమి సాహితీ సంస్థ, విజయవాడ వారిచే స్థానిక శాసన సభ్యులు అయిన పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు చేతుల మీదుగా అందుకున్నారు.తరువాత 2008లో ప్రకాశం జిల్లా రచయితల సంఘ పురస్కారంను ఆ జిల్లా రచయితల సంఘ అధ్యక్షులు హనుమారెడ్డి గారిచే అందుకున్నారు.

- 2009లో శ్రీకృష్ణదేవరాయ సాహితీ పురస్కారంను ఆంధ్రప్రదేశ్ కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆకుల శివయ్యనాయుడు చేతుల మీదుగా అందుకున్నాడు.
- తరువాత 2010లో సాహిత్య సాంస్కృతిక సేవా సమితి వారి చేత "కవి రత్న" బిరుదుని ఇదే సంవత్సరంలో మహాకవి గుర్రం జాషువా పురస్కారంను,
- MRPS జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చేతుల మీదుగా అందుకున్నారు.
- 2010లోనే APWJAS వారు రాష్ట్ర స్థాయి జర్నలిస్టు అవార్డుతో శ్రీ I.V. సుబ్బారావు గారు సత్కరించారు.
- 2011 నుంచి వరసగా 2014 వరకు ప్రకాశం జిల్లా కలెక్టర్‌గారి చేత ఉగాది పురస్కారంతో సన్మానించారు. ఇంకా తెలుగు భాషా ప్రపంచ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా DEO అవార్డును ప్రధానం చేశారు.

- 2015, 2016కు గాను ఉగాది ప్రతిభా పురస్కారంను గౌరవ స్థానికి శాసనసభ సభ్యులు దామచర్ల జనార్ధన్ మరియు పాలపర్థి డేవిడ్ రాజులు (యర్రగొండపాళెం MLA) అందించారు.
- కళా మిత్రమండలి జాతీయ పురస్కారం, 9/2017
- మహాకవిగుఱ్ఱం జాషువా సాహి సాంస్కృతిక ఐక్యవేదిక
- ఒంగోలు వారి , జీవిత సాఫల్య పురస్కారం 9/2018
- వికాస్ సమస్థ విజయవాడలో ప్రజాకవి బిరుదు ప్రధానం మే/ 2018
- తూర్పు గోదావరి జిల్లా ఏలేశ్వరంలో ఏలేరు కళా పరిషత్ వారి ,రాష్టీయ పురష్కరం.4/2019
- ప్రముఖ దినపత్రిక ఈనాడు కరోణా కవితల పోటీలో ప్రధమ బహుమతి.27/4/2020
- ప్రతిష్టాత్మక డా.వి.చంద్రశేఖర్ రావు రాష్రస్థాయి పురష్కారం ( మా ఎర్ర ఓబన్నపల్లె నవలకు )10/5/2022

ఈ అధ్యాయం తర్వాత ఎర్రఓబన్నెపల్లె నవలలో గల వస్తువైవిధ్యాన్ని తెలుసుకుందాం.

---

i సుబ్బాచారి, పులికొండ. ఫేస్ బుక్ , 30 April 2020 .

ii https://srujananedu.com/ezra-sastry-ezra-sastry-poetry.html

## రెండవ అధ్యాయం

# మా ఎర్ర ఓబన్న పల్లె నవల – వస్తువైవిధ్యం

### 2.1 వస్తువు

ఈ అధ్యాయంలో వస్తువుకి నిఘంటువులలో ఉన్న అర్థాలను తెలియ జేస్తాను. వస్తువును ఆంగ్లంలో content అంటారు. తెలుగు అకాడమి వారు ప్రచురించిన "పరిపాలన న్యాయ పదకోశం" నిఘంటువులో content అనే పదానికి అంశం, విషయం, వస్తువు అనే అర్థాలున్నాయి. (పరిపాలన న్యాయ పదకోశం: పుట: 153). "శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు"లో 1. సత్య పదార్థము, నిజమైన పదార్థము, 2. పదార్థం 3. సొత్తు, ధనము 4. తత్వము, స్వభావము 5. వస్తు సాధనము, కారణం 6. నాటకం నందలి ఇతివృత్తం, కథాంశం 7. వస్తు సారము 8. కల్పన, పన్నుగడ అనే అర్థాలున్నాయి. (శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటువు: పుట:218) మామిడి వెంకయ్యగారు రచించిన "ఆంధ్ర దీపిక" లో వస్తువుకు బండము, దినుసులు, పదార్థం అనే అర్థాలున్నాయి. ఆంధ్రదీపిక: : 694). అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ వారిచే ప్రచురింపబడిన "తెలుగు నిఘంటువు"లో వస్తువుకు పదార్థము, కథ లేక ఇతివృత్తము అని అర్థాలున్నాయి. ఈ విధంగా నిఘంటు కర్తలు వస్తువుకు పలు రకాలైన అర్థాలను, పర్యాయ పదాలనుచ్చారు.

పై నిఘంటు అర్థాలను బట్టి వస్తువుకు ఇతివృత్తం, పదార్థం, కథాంశం వంటి పర్యాయపదాలు ఉన్నాయని తెలుస్తుంది. కవిత్వంలో వస్తువు కాలక్రమేన అనేక మార్పులకు గురౌతూ వస్తుంది. ప్రాచీన కాలంలో వస్తువు కేవలం శృంగారం, భక్తి, రాజుల విజయ యాత్రలు. వీరగాధలకు మాత్రమే పరిమితమై ఉండేది. కానీ నేడు ఆధునిక కవిత్వం అనేక మార్పులకులోనై సమాజంలోని రుగ్మతలను తెలిపేదిగా మారింది. సమాజ స్థితిగతులను పామర ప్రజలకు చేర్చే తరుణంలో వచన కవిత్వం రూపుదాల్చింది. ఈ నేపథ్యంలో కవి ఎంచుకునే వస్తువు సమాజ అభివృద్ధికి తోడ్పడేదిగా ఉండడం సహజం.

## 2.2 వస్తువుకు విమర్శకులిచ్చిన నిర్వచనాలు:

- ఒక భావనను తీసుకోవడం ప్రధానం. దీన్ని కొంతమంది ఇతివృత్తం అంటారు.
- తీసుకున్న భావన లౌకిక, అలౌకికమైన దానిలో ఏదైనా కావచ్చు.
- వస్తువు కళాత్మకత పొందడానికి ఆధారమవటం.
- కవి చెప్పదలుచుకున్న ఆశయం ఉండటం.
- కవి చెప్పదలచుకున్న ఆశయం అనేక భావనలతో చెప్పగలగటం.
- ఒకే భావం తీసుకున్నా కవికీ, కవికీ మధ్య భేదం కనిపిస్తుంది.
- చలనశీలమై కాలంతోపాటు కొత్త కొత్త వస్తువులు తయారవుతుండటం
- వస్తువు రూపంతో కలిసి ఉంటుంది. వీటి మధ్య వైరుధ్యం లక్షణమై, పరస్పరం విరుద్ధమైనా రెండు విడదీయరానివిగా ఉంటాయి.
- వస్తువుని రూపం, రూపాన్ని వస్తువు అధిగమించే స్థితి కవి అభివ్యక్తిని బట్టి కలుగుతుంటుంది.
- వస్తువు సరిగ్గా వ్యక్తం కావాలంటే సరైన రూపం ఉంటేనే సాధ్యమవుతుంది. ఇలా చాలా రకాలుగా వస్తువులో గల లక్షణాలను విడదీసి చెప్పవచ్చు...'' (స్వాతంత్ర్యానంతర తెలుగు కవిత వస్తువు, రూపం, శిల్పం, 2003: పుట, 25)

## 2.3 సాహిత్యంలో వస్తువుపై ఆధునికుల అభిప్రాయాలు:

"సాహిత్యంలో వ్యక్తమయ్యే ప్రధాన భాగాన్ని వస్తువనవచ్చు. రచయిత సాహిత్యంలో వివరించిన ఆశయాన్ని వస్తువుగా చెప్పవచ్చు". (మధుసూధన రావు. త్రిపురనేని: 1997, పుట 13),

"కవి ఎంచుకున్న అంశమే వస్తువు. "ఒకానొక దృగ్విషయంలో ప్రత్యేకంగా నియమబద్ధంగా ఉన్న మూలకాలక్రమవిధానాల మొత్తమే వస్తువు. మనిషి, మానవ సంబంధాలు సామాజిక జీవిత వస్తువు అవుతుంది. కవిత్వంలో వ్యక్తమయ్యే

ప్రధానమైన concept ని వస్తువుగా చెప్పుకోవచ్చు". (లక్ష్మీ కాంతం, పింగళి, 1986, పుట 39).

''రచనలో, కవిత్వంలో వ్యక్తమయ్యే ప్రధానమైన అంశాన్నే వస్తువుగా చెప్పవచ్చు. "కవితేతివృత్తం, కవిత్వం దేన్ని గురించి రాస్తామో అది కవిత్వంలో వ్యక్తమయ్యే ప్రధాన భాగం వస్తువు.'' (చెన్నకేశవ రెడ్డి, జి. 1999, పుట 06)

వస్తు వైవిధ్యం తెలుసుకునే ముందు నవలకి సంబంధించిన ప్రాథమిక సమాచారాన్ని తెలుసుకోవడం అవసరం

## 2.4 తెలుగు నవలా ఆవిర్భావం – వికాసం

ఆధునిక కాలంలో అత్యంత ప్రాచుర్యాన్ని పొందిన ప్రక్రియ నవల. తెలుగులో మొదట వచన ప్రబంధమన్న పేరుతో ప్రారంభింపబడి తరువాత నవల పేరుతో స్థిరపడిన ఈ ప్రక్రియలో వర్ణనల కన్న కథకే ప్రాధాన్యం. తొలినాటి వర్ణనలుండటం కథకు బదులు పాత్ర ప్రాధాన్యాన్ని కొనసాగించడం చూడవచ్చు. నవలలు అనేక అవాంతర పాత్రలతో కూడుకొని ఉంటాయి.నవలల్లో ఏదో ఒక లక్ష్యం ప్రధానమై కథ కూడా అప్రధానమైన స్థితి కనిపిస్తుంది నవలల్లో పాత్రల సంఖ్య సంఘటనల సంఖ్య అపరిమితం కర్యైక్య సాధన కోసం నవలల్లో పాత్ర బహుల్య కల్పన జరుగుతుంది.

ఇంగ్లీష్ లోని novel అనే మాట novella అనే ఇటాలియన్ పదము నుండి వచ్చింది. వచనంలో కథా మాదిరిగా ఉంటూ కథకూ భిన్నమైన ఒక విలక్షణను కలిగి ఉండే సాహిత్య ప్రక్రియను Novella storia గా మొట్టమొదట ఆ పదాన్ని వాడిన ఇటాలియన్ రచయిత బోకాషియో పేర్కొన్నాడు. ఇంగ్లీష్ రచయిత జాన్ లీలీ John lyly రచన Euphues (1579) తో ఇంగ్లీష్ నవల ప్రారంభమై స్కాట్ యుగానికి ఉన్నత స్థానానికి చేరుకుంది.నవల అనే ప్రక్రియ సర్వ భారతీయ ప్రాంతీయ సాహిత్యంలో ఆంగ్ల ప్రభావం వలన ఏర్పడింది. భారతీయ నవలా రచనకు ఆద్యుడు అనుకుంటున్నా బంకించంద్ర చటర్జీ ఇంగ్లీష్ సాహిత్య ప్రభావం వలనే నవలా రచనకు పూనుకున్నాడు.

**2.5 తెలుగు నవలారంభం :**

1872 లో తెలుగు నవలా రచనకు నరహరి గోపాల కృష్ణమ శెట్టి శ్రీ రంగరాజ చరిత్ర రచనతో శ్రీకారం చుట్టడం జరిగింది. ఆ తర్వాత కందుకూరి వీరేశలింగం గారు 1880లో రాజశేఖర చరిత్ర ,1888లో సత్యవతి చరిత్ర అనే సాంఘిక నవలలను ప్రచురించారు. 1883 వరకు తెలుగులో నవలలు రాయాలని ఆసక్తి ఆనాటి రచయితలకు ఉన్నట్లు లేదు. ఈ ఇరవై సంవత్సరాలలో మొత్తం మూడు నవలలు మాత్రమే వచ్చాయి. శ్రీరంగరాజ చరిత్ర మొదట వెలువడిన అప్పటికి రాజశేఖర చరిత్ర మొదటి నవలగా పేర్కొనవచ్చును కానీ కందుకూరి వీరేశలింగం పంతులుకు అనుసరణీయం అయిన శ్రీరంగరాజ చరిత్రమే ప్రథమాంధ్ర నవల.

1867 లోనే వెలువడిన కొక్కొండ వెంకటరత్నం పంతులు మహాశ్వేత సంస్కృత కాదంబరి లోనీ మహాశ్వేత వృత్తాంతానికి అనువాదం అని విమర్శకులు దానిని తొలి నవలగా అంగీకరించలేదు. ఆనాటికి తెలుగులో నవల రాసే ప్రయత్నం ప్రారంభమైందని చెప్పవచ్చు. 'నవాన్ విశేషాన్ లాతి గృహాతితి నవల' అని సంస్కృతియంగా వృత్పత్యర్థం చెప్పి novel అన్న ఇంగ్లీష్ పదానికి సమానార్ధకంగా నవల అన్న పదాన్ని కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి గారు సృష్టించారు. 1887వ సంవత్సరం వరకు తెలుగులో సాహిత్యం ప్రబంధం అని పిలిచేవారు. 1897లో కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి గారు రాజశేఖర చరిత్రనూ విమర్శిస్తూ వివేక చంద్రిక విమర్శనం అన్న గ్రంథాన్ని ప్రకటించారు. ఈ విమర్శనలో ఆయన ఆధునికమైన ఈ ప్రక్రియను మనం ఇంగ్లీష్ నుంచి తెచ్చుకున్నాం కాబట్టి పేరు కూడా తెచ్చుకొని ప్రచార పరచడం తప్పులేదు అని నిష్కర్షించాడు. ఆనాటి నుంచి నవలగానే నలుగుతూ ఈ ప్రక్రియ ప్రాచుర్యంలోకి వచ్చింది.అంటే నవల పాతిక సంవత్సరాల వయస్సు వచ్చే వరకు దానికి పేరు నిర్ధారణ కాలేదు అన్నమాట.

మంచి నవల ఒక లక్ష్యం వైపు నడుపుతుంది. ఈనాడు నవలలు కథ చెప్పటానికి ఆదర్శప్రాయమైన మాట్లాడే భాషలో రచింపబడతూ వర్తమాన జీవితాన్ని ప్రతిబింబిస్తూ ప్రధాన పాత్రలుగా అన్ని తరగతులకు చెందిన వారికి అందుబాటులో ఉంటున్నాయి.నవలకు వివిధ భాషలలో విభిన్న పేర్లున్నాయి. లాటిన్ భాషలో నోవిలస్ (Novellus) లేదా నోవస్ (Novus) అని, ఫ్రెంచ్ భాషలో నోవా (Nouveau)

అని, ఇంగ్లీషు భాషలో నోవెల్ (Novel) అని అంటారు. ఆంగ్ల భాషలోని నోవెల్ అనే పదం తెలుగు భాషలో నవలగా వాడుకలో ఉంది.

**2.6 ఆంగ్ల రచయితల నిర్వచనం:**

పాశ్చాత్య సాహిత్యంలో 1700 ప్రాంతంలోనే ఈనాడు మనం అనుకునే విధంగా నవల రాయడం ఆరంభమైందనే చెప్పవచ్చు.

"The novelist aften bases his tale on real life but a mere chronical of life does not make a Novel" అని encyclopaedia fact index లో చెప్పబడింది.

The Oxford English Dictionary లో "A fictitious prose narrative or tale of considerable length (now usually are long enough to fill one or more volumes) in which characters and actions representative of the real life of the past or present times are partrayed in a plot of more or less complexity". అని ఉంది. ఈ నిర్వచనం తెలుగు విజ్ఞాన సర్వస్వం లో గల నవల నిర్వచనానికి సరిగ్గా సరిపోతుంది.

సుప్రసిద్ధ నవలా రచయిత D.H. Lowrence నవలను గురించి నవలా రచయిత గొప్పతనాన్ని గురించి ప్రస్తావిస్తూ– "Being a Novelist,bI consider myself superior to the saint, the philosopher and the poet who are all great masters of different bits of man alive but never get the whole hog. The Novel is one bright book of life" దీనిని ఈ విధంగా తెలుగులో అనువదించవచ్చు ' నవలా రచయితగా నేను యోగి కంటే, కవి కంటే గొప్పవాణ్ణి అని భావిస్తున్నాను. వీళ్లు మానవ జీవితానికి సంబంధించిన చిన్న చిన్న ముక్కల్ని గురించి గొప్పగా తెలుసుకున్న వాళ్లే కానీ, మానవ జీవితం సంపూర్ణంగా ఎప్పుడూ వీళ్ళకి అవగాహన కాలేదు.నవల మానవ జీవితానికి సంబంధించిన ఏకైక మహోజ్వాల గ్రంథం'.

"The Novel is a picture of real life and manners and of the time in which it is written" అని Wellek and Warren ల నిర్వచనం.

వాస్తవ జీవితానికి జీవిత విధానానికి ప్రతిబింబం నవల అని పై నిర్వచనాల సారాంశం.

**2.7 తెలుగు నవలా రచయితల నిర్వచనాలు:**

తెలుగు నవలలను నవలా రచయితలు, విమర్శకులు, పరిశోధకులు, వివిధ రకాలుగా నిర్వచించారు. నరహరి గోపాలకృష్ణమశెట్టి తన శ్రీరంగరాజ చరిత్ర ను వచన ప్రబంధం అని, కందుకూరి వీరేశలింగం గారు రాజశేఖర చరిత్రను వచన ప్రబంధం అని పేర్కొన్నారు. ఆ తరువాత 20 ఏళ్లకు నవల అనే పేరు వాడుకలో స్థిరపడిపోయింది.

నవలా అనగా వ్యక్తి యొక్క జీవిత చరిత్ర  కావ్య దృష్టితో రాస్తే  నవల అవుతుందని విశ్వనాథ సత్యనారాయణ అన్నారు.

'ఆంధ్ర నవలా పరిణామం' అనే గ్రంథంలో లో బొడ్డుపాటి కుటుంబ రాయశర్మ "రచన కాలమందలి వాస్తవిక ములను జీవితాచార వ్యవహారములను చిత్రించునది నవల" అని అన్నారు.కథ చెప్పడమే ఏకైక లక్ష్యంగా భావించిన విమర్శకుడు నవలను గురించి చెప్తూ 'ఇది నూతనమైనది కానీ, ఆ ప్రక్రియ అతి పురాతనమైనది' అని అన్నారు. వారి దృష్టిలో నవల "వచనం లోనే కాక పద్యత్మకంగానూ, గద్యాత్మకంగానూ ఉండవచ్చు."

మొదలి నాగభూషణ శర్మ  నవలను గురించి వివరిస్తూ " సాంఘిక జీవితానికి ప్రతిబింబంగా వ్యక్తుల జీవిత గమనాన్ని చిత్రిస్తూ జనుల ఆచార వ్యవహారాలను వ్యక్తీకరించే గద్య ప్రబంధం నవల" అని 'తెలుగు నవలా వికాసం' లో పేర్కొన్నారు. 'తెలుగు నవలా సాహిత్య వికాసం' నవలను ఇలా నిర్వచించింది " యధార్థ జీవితముల వాస్తవిక చిత్రణము గల గద్య రూపక కథా సాహిత్యమే నవల." నవల ప్రక్రియను గురించి ప్రముఖ విమర్శకులు ఆర్.ఎస్.సుదర్శనం "వ్యక్తుల జీవితాన్ని చిత్రిస్తూ, సామాజిక జీవితాన్ని సంస్కృతి తాలూకు పోకడలను స్ఫురింపజేసే సాహిత్య ప్రక్రియ" అని చెప్పారు.

## 2.8 నవలా లక్షణాలు

కొడవటిగంటి కుటుంబరావు గారు నవలా లక్షణాలను గూర్చి ప్రస్తావిస్తూ– "నవలలో జీవితం తాలూకూ వాతావరణం ఉంటుంది. అది మానవుల ఆశయాలు, ఆశయసిద్ధికి వారు చేసే కృషి, ఆ కృషికి ఏర్పడే అవాంతరాలు జీవిత సంఘర్షణ నవలల్లో విపులంగా చిత్రించడానికి వీలుంటుంది" అని అన్నారు.

20వ శతాబ్ద ప్రారంభ నవలలను గురించి ప్రస్తావిస్తూ తూ.గో. మొదలి నాగభూషణ శర్మ గారు– "తెలుగుదేశంలో లో రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక వాతావరణాన్ని పరిశీలిస్తే ముఖ్యంగా నాలుగు లక్షణాలు కనిపిస్తాయి.

1. జాతీయ భావస్ఫూర్తి

2. ఆంగ్ల విద్యావ్యాప్తి

3. సంఘ సంస్కరణోద్యమాలు

4. పత్రికలు, పుస్తకాల ప్రచురణ సంస్థల సహకారం

ఈ 4 లక్షణాలు నవలలను ప్రసరింపజేశాయి. చదువుకున్న, చదువుకుంటున్న మధ్యతరగతి ప్రజల కొత్త ఆశల్ని, విస్తృతమవుతున్న వారి వ్యక్తిత్వాన్ని ఈ లక్షణాలు వ్యక్తం చేస్తాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆయన చెప్పిన లక్షణాలు ఇవి–

1. స్వయం సంపూర్ణత

2. కథాసన్నివేశకల్పనం

3. సంక్షేపం

4. ఇతివృత్తం

5. పాత్రోన్మిలనం

6. నాటక, ఆఖ్యాన ధర్మాల సమాహారం

నవల అందరూ చదవదగింది కాబట్టి, నవలలోని భాష వినియోగం, నాటక శైలి పామర జన వ్యవహారానికి మధ్య మార్గాన్ని అవలంభించడం సమంజసం. కానీ,

కొన్ని నవలలు మహాకవులు రచించిన వచన కావ్యాల వంటివి కూడా ఉన్నాయి. కాబట్టి, శైలి నిర్ణయం ఆయా నవలా కర్తల శిల్ప నైషిష్ట్యానికే వదిలివేయటం మంచిదని చెప్పారు.

నవలను ఆధునిక ఇతిహాసంగా వర్ణిస్తూ– "విప్లవాలు, సంగ్రామాలు, నిరంకుశ ప్రభుత్వాలు, దౌష్ట్యం, రాచరిక పవనాలు, ప్రజాస్వామ్య వ్యవస్థలు, ఆర్థిక, రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక పరిస్థితులు, ప్రేమలు, విడాకులు, ఉమ్మడి కుటుంబాలు వాటి విచ్ఛిన్నతలు, కార్మిక, కర్షక ఉద్యమాలు విభిన్న మానసిక ప్రవృత్తులు దైనందిన జీవితంలో మనిషి ఎదుర్కొనే అనేక క్లిష్ట సమస్యలను ఇతివృత్తాలు గా స్వీకరించిన నవల నవరసభరితం అయింది. ఈ ఇతివృత్తాలు సమగ్ర మానవ జీవితానికి భాష్యం చెబుతోంది. అందుకే నవల ఆధునిక ఇతిహాసం" అనే అభిప్రాయాన్ని ఆధునిక నవలా రచయితులు వెలుబుచ్చారు.

## 2.9 నవలల వర్గీకరణ:

వల్లంపాటి వెంకటసుబ్బయ్య గారు తన 'నవలా శిల్పం' లో నవలలను 8 రకాలుగా విభజించారు. అవి–

1. సమాజ ప్రధానమైన నవలలు
2. వ్యక్తి ప్రధానమైన నవలలు
3. రాజకీయ నవలలు
4. అపరాధ పరిశోధక నవలలు
5. విజ్ఞాన శాస్త్ర నవలలు
6. చారిత్రక నవలలు
7. బాలల నవలలు
8. చైతన్య స్రవంతి నవలలు గా వర్గీకరించారు

నవల వికాస దశలు 5 అని చెప్తూ జి. నాగయ్య గారు 'తెలుగు సాహిత్య సమీక్ష' రెండవ భాగంలో ఈ దశలను గురించి వివరించారు అవి–

1. ప్రారంభ యుగం

2. అనువాద యుగం

3. వికాస యుగం

4. మనో వైజ్ఞానిక యుగం

5. సమకాలీన యుగం

అని పేర్కొని ఆయా కాలాలలో వచ్చే నవలలను, నవలా రచయితలను సంక్షిప్తంగా పరిచయం చేశారు. నవల వికాస దశలు అన్నింటిని పరిశీలించిన పిదప వైవిధ్యభరితమైన నవలలను విమర్శ కోణానికి ప్రాధాన్యతనిస్తూ మరికొంతమంది సాహిత్య చరిత్ర కారులు ఇలా వర్గీకరించారు. అవి–

1. సాంఘిక నవలలు

2. హాస్య, వ్యంగ్య నవలలు

3. రాజకీయ నవలలు

4. విజ్ఞాన శాస్త్ర నవలలు

5. చారిత్రక నవలలు

6. బాలల నవలలు

7. అపరాధ పరిశోధక నవలలు

8. చైతన్య స్రవంతి నవలలుగా విభజించారు

నేటి నవలా సాహిత్యాన్ని పరిశీలించినట్లయితే అందులో సజీవ శిల్పతనుబట్టి, నిర్మాణ వైవిధ్యాన్ని బట్టి, రూప భేదాన్ని బట్టి నూతన వర్గీకరణను ఈ విధంగా చేయవచ్చు.

1. మాండలిక నవలలు,

2. చారిత్రక నవలలు,

3. సాంఘిక నవలలు,

4. ఆర్థిక, రాజకీయ నవలలు,

5. సామాజిక నవలలు,

6. ఉద్యమ నవలలు

7. జీవిత చారిత్రక నవలలు

8. జానపద నవలలు

9. క్షుద్ర నవలలు

10. చైతన్య స్రవంతి నవలలు

11. విజ్ఞాన శాస్త్ర నవలలు

12. బాలల నవలలు

13. అనువాద నవలలు

14. అపరాధ పరిశోధక నవలలు

15. హాస్య, వ్యంగ్య నవలలు

16. వ్యాపార నవలలు

ఇవే కాకుండా రచనా శైలిని అనుసరించి నవలలు నాలుగు రకాలుగా కనిపిస్తాయి అవి –

1. గ్రాంథిక శైలి నవలలు,

2. వ్యావహారిక శైలి నవలలు,

3. దళిత జీవనశైలి నవలలు,

4. ప్రాదేశిక శైలి నవలలు.

ఇన్ని విధాలుగా వర్గీకరణ చేసిన నవలలో మా ఎర్ర ఓబన్న పల్లె నవల ఏ వర్గీకరణలో చేరుతుందో పరిశీలించవలసి ఉంది.

## 2.10 నవల – నిర్మాణ పద్ధతులు:

**ఇతివృత్తం**: ఒక రచయిత సమాజంలో నుండి వస్తువును ఎన్నుకున్న తర్వాత అతనికి కథ ఎలా చెప్పాలి అన్న సమస్య ఎదురవుతుంది? అంటే కథను చెప్పే విధానాన్ని స్థూలంగా కథనం అంటారు. కథనం వస్తువుపై ఆధారపడి ఉంటుందని టాల్ స్టాయ్ లాంటి ప్రముఖులు అభిప్రాయపడ్డారు.

1. వాస్తవిక కథనం
2. ఫాంటసీ
3. అంతరార్థ కథనం
4. పదిన చర్య కథనం
5. లేఖా కథనం
6. చైతన్య స్రవంతి కథలు

**1. వాస్తవిక కథనం:** మితిమీరిన ఆలంకారిత, నైరూప్యత, అసంభ్యావ్యత, కాకతాళీయత, ప్రతీకలు లేని కథనం వాస్తవిక కథనం. వాస్తవిక కథనాన్ని యధాతథ కథనం అనవచ్చు.అంటే ఉన్నది ఉన్నట్లుగా,జరిగింది జరిగినట్లుగా చెప్పడం యధాతథ కథనం.

**2. ఫాంటసీ**: యథార్థతను ఆధారంగా చేసుకొని ఆలోచనల ప్రపంచంలోకి వెళ్లి పోవడం ఫాంటసీ. ఫాంటసీ వస్తువు వాస్తవికంగా కనిపిస్తూ, జీవిత వాస్తవికతను ఆవిష్కరించే కథనం. జరిగింది జరిగినట్లు కాకుండా ఉన్న విషయాన్ని ఎక్కువ చేసి చెప్పడాన్ని లేదా గొప్పగా చెప్పడాన్ని ఫాంటసీ అంటారు. ఈ శతాబ్దంలో ఫాంటసీ కథనాన్ని స్వీకరించి రచన చేసిన పాశ్చాత్య నవలా రచయిత గౌబ్రియల్ గార్సియా మార్క్విజ్. ఇతను జానపద పద్ధతిని అతిశయోక్తిగా తీసుకొని 'వన్ హండ్రెడ్ ఇయర్స్ ఆఫ్ సాలిట్యూడ్' అనే నవల రాశారు.

**3. అంతరార్థ కథనం**: అంతరార్థ కథనాన్ని అలిగరీ అని కూడా అంటారు. ఈ పద్ధతి ఫాంటసీ కథన పద్ధతిని పోలి ఉంటుంది. అలిగరీ విధానంలో వస్తువు, పాత్రలు,కథ వెలుపలకు కనిపిస్తాయి. కథా వస్తువులో గాని, పాత్రలలే కానీ బయటకు కనిపించే దానికి భిన్నంగా అంతర్గతంగా వేరొక అర్థాన్ని అందించే కథనాన్ని అంతరార్థ కథనం అంటారు.

**4. దినచర్య కథనం:** దినచర్య కథన భాగంలో డైరీ పద్ధతి ముఖ్యమైనది. డైరీ అనేది తనలో తానే మాట్లాడుకోవడం. రచయిత నాటకంలో సూత్రదారిలా ప్రవేశించి ప్రధాన పాత్రలను పరిచయం చేయటం జరుగుతుంది. పాఠకుడి మనస్సులో వాళ్ళ యొక్క భవిష్యత్తుకు సంబంధించిన ఆలోచనలు కలిగించి రచయిత తప్పుకుంటాడు.ఈ కథ మొత్తం ఒక్కపూటలో జరిగిపోతుంది.తర్వాత కథనం ఆ పాత్రలు రాసుకున్న డైరీల ఆధారంగా జరుగుతుంది. దినచర్యలు రాసుకున్న పాత్రలు కృత్రిమ భావోద్రేకాల్లోను,తన మీద తనకే జాలికలిగే విధంగా ప్రవర్తించడానికి వీలుంది.ఈ కథనంలో వచ్చిన నవల ఉప్పల లక్ష్మణరావు గారి 'అతడు– ఆమె' నవల.

**5. లేఖా కథనం:** ఈ కథనం లో ముఖ్యమైన పాత్రలు ఒకరికొకరు రాసుకున్న ఉత్తరాలలో కథను  చెప్పడం ఉంటుంది. కథలో రెండు మూడు ప్రధాన పాత్రలు అయితే ఈ పద్ధతి కొనసాగించడం సులభంగా ఉంటుంది. అయితే ఇతర పాత్రల గురించి చెప్పాల్సిన విషయాలు కూడా ప్రధాన పాత్రలు రాసే ఉత్తరాలలో చెప్పవలసి ఉంటుంది. ఈ విధానంలో రెండు మూడు రకాలైన పద్ధతులు ఉన్నాయి.

**6. చైతన్య స్రవంతి కథనం:** కథారచన విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన కథనం చైతన్య స్రవంతి కథనం. మనిషిలో మూడు రకాల మనస్సులు లేదా పొరలు ఉంటాయి. అవి 1. చేతన 2. ఉపచేతన 3. సుప్తచేతన. ఇవి  మనిషి యొక్క మాటల్లో, చేతల్లో కనిపిస్తాయి. వ్యక్తమైన భావము ఈ చేతన. మానవుని అనుభవాల గిడ్డంగి సుప్తచేతన. ఉపచేతన తన అనేది వ్యక్తావ్యక్త దశ.ఇది సుప్తచేతనకు చేతనకు మధ్య ఉంటుంది. దీనిలో మానవుడి భౌతిక జీవితానికి, మానసిక జీవితానికి ప్రాధాన్యత ఉంటుంది. సామాజిక ఆచారాలు, నైతిక సూత్రాలు ఉపచేతనంలో ఉండి మానవుడి సుప్తచేతనలోని భావాలను అదుపులో ఉంచుతూ ఉంటాయి. ఇది మనస్సు యొక్క రూప చిత్రణ.

" క్షణికమైన అనుభవాన్ని మొత్తం జీవితంతో ముడి పెట్టి ఈ రెండింటి యొక్క తారతమ్యాలు విభజన లేకుండా ఉన్నది ఉన్నట్లు ప్రదర్శించే యత్నమే చైతన్య స్రవంతి అంటాడు బుచ్చిబాబు".

అస్పృశ్యతను వివిధ కోణాల్లో చిత్రిస్తూ నవలలు రాసిన వాళ్ళున్నారు.తల్లాప్రగడ సూర్యనారాయణ హేలావతి1913, వేంకట పార్వతీశ్వర కవులు మాతృమందిరం 1919, ఉన్నవ లక్ష్మీనారాయణ గారి మాలపల్లి 1922, ఆచార్య రంగనాయకులు గారి హరిజన నాయకుడు 1933, వట్టికోట ఆళ్వారుస్వామి ప్రజలమనిషి 1955, ముప్పాళ్ళ రంగనాయకమ్మగారి బలిపీఠం 1962, డాక్టర్ కేశవరెడ్డి రాసిన బానిసలు 1971, స్మశానం దున్నేరు 1979, ఇన్క్రెడిబుల్ గాడెస్ 1979, అతడు అడవిని జయించాడు పేర్కొనదగినవి.

మాలపల్లి నవల మార్క్సిస్టు భావజాలంతో, జాతీయోద్యమ ప్రభావంతో వచ్చిన దళితుల జీవితాన్ని స్పృశించిన నవల గా ప్రసిద్ధి పొందినది. దళితుల లోని దాసర్ల కుటుంబం చుట్టూనే మాలపల్లి నవలలోని సంఘటనలన్నీ చిత్రించబడ్డాయి.

తక్కెళ్ళజగ్గడు ఉరఫ్ వెంకటదాసు కులం వల్ల వివక్షకు గురి అవుతాడు. అయిన ఆర్థిక స్థితిగతుల లో మార్పులు రాకపోతే దళితుల జీవితం అస్తవ్యస్తం అవుతుందనేటట్లు పాత్రను తీర్చిదిద్దారు రచయిత.

1980 తర్వాత దళిత నవలా ప్రక్రియ వేగవంతంగానే వచ్చింది. అక్కినేని కుటుంబరావు సౌరజ్జెం(1981) స్వాతంత్ర్యానంతరం గ్రామీణ దళితుల జీవితాలను నవలలో చిత్రించారు.ఖాకీబతుకులు(1980-82) నవలలో పోలీసు శాఖలో దళితుల ఆత్మగౌరవ పోరాటాన్ని స్పార్టకస్ జి. మోహన రావు చక్కగా వివరించారు. 1988లో చిలుకూరి దేవపుత్ర రాసిన అద్దంలో చందమామ, 1988లో పంచమం నవలలో సుమారు 1975 నుండి 1999 వరకు రాష్ట్రంలో జరిగిన దళిత ఉద్యమాల చారిత్రక నేపథ్యాన్ని చిత్రించే ప్రయత్నం చేశారు. ఆకాశంలో సగం 1990 నవలలో ఓల్గా అగ్రవర్ణ భూస్వామ్య వ్యవస్థ కింద నలిగిపోతున్న దళితులజీవితాలను ముఖ్యంగా స్త్రీ దృక్పథాన్ని వర్ణించారు. సదానంద శారద 1992లో రాసిన మంచినీళ్ల బావి తెలంగాణ ప్రాంత దళిత జీవితాలను వర్ణించింది.1996లో బండి నారాయణస్వామి గద్దలాడతాండాయి నవలలో రాయలసీమ దళితుల జీవన విధానాన్ని చిత్రించాడు.నీ

బాంచెన్ కాల్మొక్త 1997 నవలలో కాలువ మల్లయ్య గారు సుమారు 50 యేండ్లలో తెలంగాణలో  వచ్చిన సామాజిక పరిణామాలను ప్రాంతీయ మాండలికంలో వివరించే ప్రయత్నం చేశారని విమర్శకులు వ్యాఖ్యానించారు.

సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి కాడి 1998 నవలలో మాల మాదిగల మధ్య కలిగే అంతరాలను ఆసరా చేసుకొని అగ్రవర్ణాల వారు దళితులపై చేసే పెత్తనాన్ని వర్ణించారు.

ఇంచుమించు ఇదే ఇతివృత్తంతో పి.నాసరయ్య మాదిగ పల్లె 1998 నవల రాశారు. జి.కళ్యాణరావు గారు అంటరాని వసంతం 2000లో సుమారు 100 సంవత్సరాల దళితుల పోరాటాల పరిణామాలను ఆకర్షణీయమైన శైలిలో రాశారు. వేముల ఎల్లయ్య కక్క(2000)  సిద్ది(2006) నవలలను తెలంగాణ మాండలికంలో రాశారు. బోయ జంగయ్య జాతర (1997)లో కూడా తెలంగాణ దళితుల జీవితాన్ని వర్ణించింది.  ఇంకా చాలా నవలలో దళిత దళిత రచయితలు వారు ఉన్నారు.

పైన చెప్పబడిన అనేక మంది లబ్ధిప్రసిద్ధులైన ప్రసిద్ధ నవలల వస్తు వైవిధ్యానికి మా ఎర్ర ఓబన్నపల్లె నవల వస్తు వైవిధ్యానికి ఎన్నో రేట్లు భేదం ఉంది.ఇది మిగతా నవలల కంటే భిన్నమైనది.మాఎర్ర ఓబన్నపల్లె నవల ప్రధాన ఇతివృత్తం కరువు వలసలు దీనికి అనుబంధంగా భూమి అంటరానితనం, ముందుగా మనం కరువు వలసల గురించి తెలుసుకుందాం.

## 2.11 కరువు వలసలు:

1966 – 67 ప్రాంతంలో యావత్తు దక్షిణ భారతదేశమంతా మూడు సంవత్సరాల వర్షాలు పడక కరువు విలయతాండవం చేస్తున్న క్రమంలో దుగ్గినపల్లి ఎల్లమంద కొడుకు ఎర్ర ఓబయ్య, ఆయన స్నేహితుడు నర్సిరెడ్డి ఇద్దరు కలిసి కనిగిరి ప్రాంతాలకు వలస పోవాలని నిశ్చయించుకొని పయనం సాగించిన విధానం పాఠకులను ఆకట్టుకుంది. ఒక ఎర్ర ఓబయ్య నర్సిరెడ్డి కుటుంబమే కాదు రాయలసీమ జిల్లాల నుంచి అనేక కుటుంబాలు ఎక్కడ పచ్చగా ఉంటే అక్కడికి వలస పోవడం జరిగింది.ఇక్కడ వలసలు కరువులే కాదు ఈ నవలలో కులం కూడా ప్రధాన భూమిక పోషించింది. వివక్ష ఎర్ర ఓబన్న కుటుంబాన్ని వెంటాడింది. ఎర్ర ఓబన్న కుటుంబం

రాయలసీమ (ఏడంకల్లు) నుండి కనిగిరి ప్రాంతానికి వలస వచ్చిన తర్వాత తనకంటూ ఒక సెంటు భూమి గాని ఒక కొంపగాని లేదు. కనిగిరి తాలూకా ఎడవల్లి జమీందారు పెద్దిరెడ్డి అనుమతితో ఎడవల్లి పల్లె గుట్టల్లో గుడిసెలు వేసుకున్నకా అయ్యా మహాప్రభో తమరు అనుమతిస్తే తమరు ఎక్కడ చూపిస్తే అక్కడ చేరుకో గోరు భూమి సాగు చేసుకుని తమరికి నాగు(పన్ను) చెల్లిస్తామని ప్రాధేయపడినా విధానం అద్భుతంగా మలిచాడు కవి. పైగా నర్సిరెడ్డి ని ప్రత్యేకంగా పిలిపించుకొని నీవు రెడ్డి వర్గానికి చెందిన వాడివి నీకు వాడికి సావాసం ఏందిరా నీవు వాడి సావాసం మానుకో నువ్వుపోయి పిల్లిగుండ్ల కాడ ఓ రెండు ఎకరాలు ఊరికే చేసుకో పో అని చెప్పిన విధానం రెడ్డి కుల అహంకారం కొట్టొచ్చినట్లుగా కనబడుతుంది.

ఒరేయ్ ఎఱ్ఱ ఓబ ఒక పని చేయరా మాకు చెప్పులు కుట్టే వాళ్ళు ఎవరూ లేరు నాలుగు మైళ్ల దూరంలో దిరీష మంచి మాదిగోళ్ళు మాకు చాకిరీ చేయడం కష్టంగా ఉంది. కాబట్టి నువ్వు రేపు వచ్చి అంత బువ్వపట్టించుకోని తెగిన చెప్పులు ఉన్నాయి కుట్టుకొని రా రా అని ఆజ్ఞాపించాడు రెడ్డి. మనుధర్మ శాస్త్రం ప్రకారం వర్ణాశ్రమ ధర్మం తెలియకుండానే దళితుల మీద అమలవుతుందని ఈ నవల ద్వారా మనకు సూచనప్రాయంగా తెలియజేస్తాడు రచయిత.

## 2.12 నమ్మకాలు – ఆచారవ్యవహారాలు:

మా ఎఱ్ఱ ఓబన్న పల్లె నవల లో మాదిగల విశ్వాసాలు నమ్మకాలు ఆచారవ్యవహారాలను రచయిత కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఎందుకంటే రచయిత అదే సామాజిక వర్గానికి చెందిన వారు కనుక. అందుకే సానుభూతి రచనకు అనుభూతి రచనకు మధ్య తేడా అదే జీవితాన్ని అనుభవించి రాశారు కనుక విశ్వాసాలను చక్కగా వివరించారు.మాదిగలు సహజంగా గ్రామదేవతలను నమ్ముతారు. అందునా పోలేరమ్మ తమ కుల దేవత తనే ఒక ప్రగాఢమైన విశ్వాసం.ఇందుకు ఒక కథ కూడా చెబుతారు మాదిగల ఉపకులం అయినా బైండ్ల వారు పోలేరమ్మ మహా అందగత్తె ఆమె సౌందర్యం చూసి ఆ ఊరు భూస్వామి ఆమె మీద కన్నేసి ఆమె తంగేడు కట్టెలకు వెళుతున్న క్రమంలో ఆమె వెంటబడి తరుముతుంటాడు ఆ భూస్వామి. పోలేరమ్మ భూస్వామ్యకి లొంగకుండా ఒక పుట్టలో దూరుతుంది పోలేరమ్మ. ఒక దున్నపోతు ఆ పుట్ట దగ్గరకు వచ్చి తన కొమ్ములతో

చెలుగుతుంది .ఆది చూసిన భూస్వామి ఒరేయ్ పుట్టలో దాక్కుంది రా పోలేరు అని పుట్టను తవ్విస్తాడు ఆ మోతుబరి. అంతలో పుట్టలో నుండి పామువచ్చి మోతబరిని కాటేస్తుంది భూస్వామి చనిపోతాడు.పోలేరమ్మ అక్కడే సజీవ సమాధి అవుతుందని చెప్పే కథను ఆధారంగా తీసుకొని గ్రామంలో అంటు వ్యాధులు వచ్చినప్పుడు, మహమ్మారిలు ఆవహించినప్పుడు, ఆ తల్లికి కోపం వచ్చిందని ఊరిలో రైతుల సహకారంతో పోలేరమ్మకు జాతర చేస్తారు.

## 2.13. పోలేరమ్మజాతర:

ప్రతి ఏడాది రైతులు తమ ఇళ్లలోని ఒక దున్నపోతును పోలేరమ్మకు వదులుతారు.మూడు రోజుల కక్రతువు తర్వాత దానిని పోలేరమ్మకు బలిస్తారు. పోలేరమ్మ జాతర రోజు ఊరిలోని ప్రజలంతా తమ ఇండ్లు అలుకొని, సున్నాలు వేసుకొని తలంటు స్నానాలు చేసి ఇంటికి సాంబ్రాణి దూపం వేసుకుంటారు.పోలేరమ్మ తమ వాకిట్లో కి వచ్చి వెళుతుందని నమ్మకం.మాదిగ పెద్దలు చిన్న చిన్న కొత్త చెప్పులుకుట్టుకుని తప్పెట్ల దరువులతో చిందు చిటికెలతో ఊరేగింపుగా వెళ్లి పోలేరమ్మ గుడి దగ్గర వినయంగా పెట్టి మాకు ఏ అపద రాకుండా చూడు తల్లి అని ఈ మొక్కుకుంటారు.

మొదటిరోజు ఊరంతా పొంగళ్ళు వండి పోలేరమ్మకు నైవేద్యంగా పెడతార

రెండోరోజు నవధాన్యాలతో పులగం వండిమేళతాళాలతో గుడి చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి పోలేరమ్మకు పులగం సమర్పిస్తారు.ఈ మూడు రోజులు కొమ్ముల వారు, బైండ్లవారు, చిందువారు, మామాస్తివారు, ఆసాదివారు, మాదిగల ఉపకులాలు తమతమ విద్యలను ప్రదర్శిస్తారు పోలేరమ్మ అరుంధతి అవతారమని మాదిగల విశ్వాసం.

మూడవరోజు దున్నపోతును బలి ఇచ్చే కార్యక్రమం ఊరిలో పంటల మీద పడి తిని బలిసి కొమ్ములు తిరిగి ఉంటుంది.దాని కొమ్ములకు దివిటీలు కట్టి వెలిగించి వదులుతారు అది భయంతో తన ఇష్టానుసారంగా పరిగెత్తుతుంది. దాన్ని ఊరిలోని యువకులు పట్టుకోవాలి పట్టుకున్న వారికి బహుమతి కూడా ఉంటుంది.పెద్ద మాదిగ ఎర్ర చెన్నయ్య తన కొంగవాలు కత్తిని  కొండంత బండ అరిగి పోయేటట్లు నూరి

పదునుపెట్టి కొంగవాలు కత్తికి గుడ్డ చుట్టుకొని సంకలో పెట్టుకొని జాతరలో తిరుగుతుంటాడు. రైతులు ఆజ్ఞ ఇస్తే దున్నపోతు నరుకుదామని.నరికిన దున్నపోతు తలను, మొండాన్ని, నుండి వేరు చేసి పొట్టలోని కసరు జీర్ణము కాని గడ్డీ వగైరాను నవధాన్యాలలో కలిపి వండుతారు. దీనినే పోలి అంటారు.దాన్ని గంపలకేత్తి ఊరి పొలిమేరల్లో చల్లుకుంటారు. అది చల్లుకోవడం వలన పంట పొలాలు పంటలు బాగా పండుతాయని నమ్మకం దీనికోసం పొరుగూరి వారు మాటువేసి ఉంటారు.దానినీ వాళ్లు తీసుకుపోకుండా యువకులు మాటువేసి ఉంటారు.అక్కడ ఒక్కోసారి పోరాటాలు కూడా జరుగుతాయి. ప్రాణాలు కూడా పోతాయి.మొత్తం జాతర విశ్వాసాలను రచయిత దృశ్యమానం చేశాడు.కళ్ళకి కట్టినట్లు చూపించాడు అనడంలో అతిశయోక్తి లేదు.

మాదిగలు చెప్పులే కుట్టాలి రైతులు వ్యవసాయమే చేయాలి అన్నదానికి భిన్నంగా ఎర్ర ఓబయ్య ఒక పక్క రైతుకు కులపరంగా చాకిరీ చేస్తూ పొదిలి కొండ పై విస్తరించి ఉన్న 20 ఎకరాల భూమిలో చెట్లు కొట్టి దున్నపోతులను వ్యవసాయ పనిముట్లను కొండమీదికి ఎక్కించి దొర మీద పట్టుదలగా ఎర్రఓబయ్య కొండ మీద వ్యవసాయం చేసి వంద బస్తాల ఆరికలు పండించాడు.ఊరి జనమంతా ముక్కుమీద వేలేసుకునేటట్లు వంటపాత్రలు నింపాడు ఎర్ర ఓబయ్య.ఈ సంఘటన మా ఎర్ర ఓబన్నపల్లె నవల వస్తు వైవిధ్యానికి వన్నె తెచ్చింది.

రాబోయే అధ్యాయంలో ఈ నవలకు సంబంధించిన పాత్రచిత్రణలో రచయిత పాటించిన నైపుణ్యాన్ని, ఆ పాత్రల ఔచిత్యాన్ని పరిశీలించే ప్రయత్నం చేస్తాను.

మూడవ అధ్యాయం –3

# మా ఎర్ర ఓబన్నపల్లె నవల – పాత్ర చిత్రణ

నాటకాల్లోను, నవలల్లోనూ, కథల్లోనూ, సంవాద నటనల ద్వారా స్వీయ ప్రవృత్తిని కలిగిఉన్న వ్యక్తిత్వాన్ని పాత్ర అనవచ్చు. పాత్ర చెప్పేది సంవాదం. పాత్ర చేసేది నటన. ఈ రెండింటికి ప్రేరణ వైయుక్తిక స్వభావమే. కొన్ని పాత్రలు మొదటినుంచి చివరిదాక ఏ మార్పు లేకుండా యదాతదంగా ఉంటాయి. కొన్ని మారుతుంటాయి. పరిమితి ఇతివృత్తం ఉన్న నవలల్లో పాత్రచిత్రణ ఉంటుంది.

నవలల్లో వచ్చే పాత్రల్లో మనిషి జీవితంలో కలిగే ఒడిదుడుకులను సంపూర్ణంగా చిత్రించగలగాలి. దానికి రచయిత తన చుట్టూ ఉన్న సమాజాన్ని పరిశీలించి తన వస్తువకు అనుగుణంగా పాత్రలను రూపొందించుకోవాలి. నవలా రచయిత సహజమైన సజీవమైన పాత్రలని సృష్టించాలి. వాటిని వాస్తవానికి దగ్గరగా చిత్రించాలి. పాత్రచిత్రణలో సాధారణంగా రెండు పద్ధతులను పాటిస్తుంటారు.

మొదటి పద్ధతిలో రచయిత వ్యాఖ్యాతగా ఉంటాడు.

రెండవ పద్ధతిలో పాత్రల పరస్పర సంభాషణలతో కథతో పాటు పాత్రలు ముందుకు పోతుంటాయి. వీటింటిలో రెండవ పద్ధతినే ఎక్కువ మంది నవలా రచయితలు అనుసరిస్తుంటారు.

కథ పాత్రచుట్టూ నడుస్తూ పాత్రలను తన చుట్టూ నడిపిస్తుంటుంది. కాబట్టి కథలకు ప్రవేశించలేని పాత్ర ఉండవచ్చు కాని పాత్ర లేకుండా కథ ఉండదు. ఒక రచయిత పాత్రపోషణలో పాత్రల తీరుతెన్నులను తెలుసుకోవాలంటే పాత్ర రూపకల్పనలకు తోడు వాటి సంభాషణ ప్రవర్తన స్వరూప స్వభావాలు అవసరం ఎంతో ఉంటుంది. ఈ పాత్రలను కొలిచే తూనిక రాళ్ళు కథా జీవితాలకు దగ్గరగా ఉండి పాత్రలు సజీవమైనప్పుడు అవి పది కాలాల పాటు పాఠక హృదయాలను వెంటాడవచ్చు. వాటినే సజీవ పాత్రలు అనవచ్చు.

పాత్ర చిత్రణ గురించి రామచంద్ర అగస్త్య ''కథానాయకుడి గుణంలో గాని, రూపంలో గాని ఆకర్షణీయుడై ఉండవలెనన్న నియమం లేదు. కథ రచనలల్లో అనుభవం తక్కువ ఉన్నవాళ్ళు చేసే పొరపాటు ఏమిటంటే పాత్రకు సంబంధించిన ప్రతి విషయాన్ని వర్ణించడం చదువరి ఊహకు ఏ విధంగా తావివ్వక పోవడం అలాగే మనం చదువని మనస్సుకి కొంత పనివ్వకపోతే అతనికి విసుగు కలిగించిన వాళ్ళం అవుతాం. ఏ పాత్రనైనా స్వేచ్ఛగా వదలేయాలి. పాత్రల చావుబతుకుల జోక్యం చేసుకోకూడదు.''[1]

పాత్రచిత్రణ ప్రాముఖ్యతను గురించి శ్రీ వివారి శాలివాహణ – '' ఆధునిక కథా రచనలో పాత్ర సృష్టికి శ్రద్ధపెరిగింది. పాత్రయొక్క వ్యక్తిత్వ నిరూపణకు ప్రాముఖ్యం పెరిగింది. దీనితో పాటు తాను నివసిస్తున్న సమాజంలోని కొన్ని చిత్రమైన పరిస్థితిని కొన్ని విలక్షణమైన మనస్తత్వాలను కథలో ప్రస్ఫుటికరించానికి రచయిత ప్రయత్నిస్తున్నాడు.'' [2] శ్రీ మధురాంతకం రాజారాం '' సిద్ధహస్తులైన రచయిత చేతిలో సమగ్ర చిత్రణకు నోచుకున్న పాత్ర పాఠకుడి మనస్సుపైన స్థిరంగా హత్తుకుపోతుంది.''[3] అని పాత్రచిత్రణ గురించి వివరించాడు.

పాత్రచిత్రణ వైవిధ్యాన్ని గురించి పాలగుమ్మి పద్మరాజు '' పాత్రచిత్రణలో రచయిత చూపే నేర్పువల్లనే ఆ పాత్ర పాఠకుడి ముద్ర వేయగలుగుతుంది. తెలివి చాకచక్యం, చొరవ, చురుకుదనం, సాత్విక, రాజస, తామస గుణాలు హృదయ సౌకుమార్యం, తిరుగులేని తెగువ మొదలైన లక్షణాలు ఆయా పాత్రలకు తీరుతెన్నెలుగా వ్యక్తం అవుతూ ఉంటాయి. చైతన్యంలో జీవిస్తూ ఉంటాయి. ఈ మాదిరి పాత్రలకు రూపకల్పన చేసి రమ్యంగా చిత్రించబడడంలో ఆయా రచయితల కల్పన శిల్ప సామర్థ్యం వెల్లడవుతూ ఉంటుంది. ఏదో ఒకరకమైన స్వభావాన్ని ప్రవర్తనని చిత్రించడం కాక మానసిక సంశ్లిష్టతకు, సంఘర్షణలకు ప్రతిబింబించే

---

[1] . కథానిక దాని రచన విధానం – 'కలగూర గంప శీర్షికలో' రామచంద్ర అగస్త్య – భారతి, సెప్టెంబర్ 1941, పుట: 318

[2] శ్రీ విహారి శాలివాహన, ఆధునిక తెలుగు కథానికి దాని అంద చందాలు, భారతి పత్రిక, జనవరి 1971 పుట: 49

[3] . తెలుగు కథా పాత్ర చిత్రణ – మధురాంతకం రాజారాం. తెలుగు కథ విమర్శక వ్యాస సంపుటి, ఆంధ్రసారస్వత ప్రచురణ సమితి, ప్రచురణ – 4, సెప్టెంబంర్ 1974. పుట: 102

పాత్రలను వైలక్ష్యణ్యం ప్రదర్శించే పాత్రలను చిత్రించడానికి గొప్ప ప్రతిభ కావాలి''[4] అని చక్కగా వివరించాడు.

ఎలిజాబెత్ బోవెల్ చెప్పిన పాత్రచిత్రణను గురించి విద్వేశ్వరి '' రచయిత పాత్రలను సృష్టించదు వాటిని వెతికి పట్టుకుంటాడు. ఒకరకంగా చూస్తే అవి అవసరాల ప్రభావంతో రచయిత మనస్సులో రూపుదిద్దుకుంటాడు. అవి మసక వెలుతురు లో వెనకబేంచి మీద కూర్చొని తమను గురించి రచయితకు చెప్పుకునే సహప్రయాణికుల వంటివి. అని వివరించింది. ''[5]

వడ్డెరచండీదాస్ పాత్రలను గురించి '' పాత్రలు వీళ్లెక్కడినుంచో వస్తారంటే ఎక్కడి నుండైనా రావచ్చు తనలోంచి. ఇరుగు పొరుగులోంచి, పుస్తకాల్లోంచి, ఆలోచనల్లోంచి ఎక్కడి నుంచి వచ్చినా పరవాలేదు అయితే వాళ్లు తన అనుభూతిలోంచి రక్తమాంసాల జీవులుగా ప్రాణం పోసుకొని రావాలి. అలాంటి పాత్రలు వీలైనంత వరకు ఇతివృత్తానికి అనుగుణంగా ఉండేలా ప్రయత్నించాలి. కాని పాత్రలు మాట్లాడితే భావానికి ప్రతిధ్వనిగా ఉండకూడదు. అలా ఉండకూడదంటే వాళ్ళచేత నేర్పుగా, నంగనాచిగా, మాయగా, భావాలను ప్రయోజనాలను సాధించుకోవాలి. అది సాహిత్య శిల్పపు జానతనం సొగసు.'' అన్నాడు [6].

కథలోని పాత్రకు కథ బయట ఉన్న వాస్తవిక జీవనానికి మధ్య ఉన్న సంబంధాన్ని దృష్టిలో ఉంచుకొని రచయిత పాత్రచిత్రణ చేయాలి. పాత్రల మంచి చెడులను గురించి రచయిత చక్కగా వివరించారు. సాక్షిమాత్రులుగా కథ చెప్పుకుంటూ పోతారు. ఆయా ఘట్టాలలో పాత్ర వ్యవహరించే విధానం సహజత్వానికి దగ్గరగా ఉంటుంది. కథ మొత్తం చదివి ముగించిన తర్వాత ఆ కథలోని పాత్రలు మంచి చెడ్డలతో సహా బాగా తెలిసిన వ్యక్తులలాగా పాఠకులు హృదయాలకు చెరగని ముద్రణ వేస్తాయి. రచయిత్రులు తాము నివసించే పాంత్రపు ప్రజలను ఎక్కువగా పాత్రలుగా స్వీకరించారు. సమకాలిన సమాజంలోని వ్యక్తులని వాళ్ళ సజీవ

---

[4] పాలగుమ్మి పద్మారావు, తెలుగు కథా వికాసం, (తెలుగు కథకి ఈడొచ్చిందా?) తెలుగు కథ, పుట: 61

[5] నవలా పరిణామ క్రమంలో పాత్రోన్మీలనం – డి. విద్వేశ్వరి, అభ్యుదయ ఈ శతాబ్ది నవల, జనవరి 1980, పుట: 213

[6] కథలెలా రాస్తారు, (నేనేలా రాస్తానంటే) వడ్డెర చండీదాస్, పుట: 136

భాషల్ని వాడడం చేత ఈ కథలు వాస్తవ చిత్రణలుగా రూపొందించబడ్డాయి. పాత్రల యొక్క వ్యక్తిత్వ నిరూపణకు ప్రాధాన్యాన్ని ఇచ్చాయి. దీనితో పాటు నివసిస్తున్న సమాజంలోని కొన్ని విచిత్రమైన పరిస్థితులను సంఘటనలని విలక్షణమైన మనస్తత్వాలను పరస్పర విరుద్ధమైన భావాలని కథల్లో వ్యక్తీకరించారు. సిద్ధహస్తులైన రచయిత చేతిలోనే పాత్ర సమగ్ర చిత్రణకు నోచుకుంటుంది. అది పాఠకుడి మనస్సుకు స్థిరంగా హత్తుకుంటుంది. కథలోని పాత్రలు సమకాలిన సమాజానికి అద్దం పట్టేవిగా ఉన్నాయి. ఈ పాత్రలని రెండు పాత్రలుగా చెప్పవచ్చు. ఒకటి పురుష పాత్రలు రెండు స్త్రీ పాత్రలు.

### 3.1 పాత్ర చిత్రణ

కథా నవల కథానిక దేనికైనా వస్తువు ఒక ఎత్తు అయితే ఆ నవల వస్తువును నడిపించే పాత్రలు చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి.కథ గంభీరమైనది అందులో పాత్రలు అల్పంగా చూపిస్తే రచయిత కథను నడిపించడంలో విఫలం అవుతాడు అనడంలో సందేహం లేదు. ఎర్ర ఓబన్న పల్లె కథావస్తువు వాస్తవ చిత్రణ సజీవమైనది. కనుక ఇందులోని పాత్రలన్నీ సజీవమైనవే. సజీవ పాత్రలకు అనుబంధంగా కొన్ని సహాయ పాత్రలు వచ్చి వెళ్ళిపోతుంటాయి. కానీ అదృశ్య పాత్రలు కూడా కథలో భాగస్వాములు అవుతుంటాయి.

మా ఎర్ర ఓబన్నపల్లె నవల ఎల్లమంద దగ్గర ప్రారంభమవుతుంది యలమంద పాత్ర కేవలం బతుకు చిత్రమే ఆయన అడవికి వెళ్లి అడవిలో క్రూరమృగాల బారిన పడి చనిపోయిన మాంసం తెచ్చుకుని బిడ్డలకు పెట్టుకొని జీవనం సాగించేవాడు.ఎలమంద కొడుకు ఎర్ర ఓబయ్య.

### 3.1.1 ఎర్ర ఓబయ్య:

సహజంగా దుగ్గినపల్లి వారి వంశంలోని స్త్రీలైన, పురుషులైన ఆజానుబాహులు పొడవాటి ముక్కు ఎర్రనీఛాయా ఉంగరాల జుట్టు చక్కని పలువరుస ఉంటుంది.ఎర్ర ఓబయ్యకు తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమి ఒకటిన్నర ఎకరం భూమి అది ను కాక రైతుల వద్ద కౌలుకు తీసుకొని తన చిన్ననాటి స్నేహితుడైన నర్సిరెడ్డి ఇద్దరు కలిసి చెరొక ఎద్దు వ్యవసాయం వృత్తిగా జీవిస్తూ మిగతా

సమయాల్లో తన కులవృత్తి కొనసాగించేవాడు. దక్షిణ భారత దేశంతో పాటు రాయలసీమలో కూడా కరువు సంభవించడంతో ఎఱ్ర ఓబయ్య తన కుటుంబం తన మిత్రుడు నర్సిరెడ్డి కుటుంబం కలిసి కనిగిరి ప్రాంతానికి వలస వచ్చి స్థిరపడి చాకచక్యంగా తన పాదం మోపిన ప్రదేశానికి ఎఱ్ర ఓబన్న పల్లె అని నామకరణం జరిగేటట్లు చేసుకున్నాడు బహుశా భారతదేశంలోనే దళితుడు పేరు మీద ఏ ఊరు ఏర్పడడం అదే ప్రథమం ఏమో అని రచయిత తన అభిప్రాయం వెలిబుచ్చారు.

ఎఱ్ర ఓబయ్య కొడుకు ఎఱ్ర చెన్నయ్య తండ్రి ఎఱ్ర ఓబయ్య ఉండగానే తన కొడుకును కరణం దగ్గర తలగిరిమాదా పెట్టాడు.ఒక వైపు వ్యవసాయం, రెండో వైపు కులవృత్తి, మూడవదిగా గ్రామ నౌకరు ఈ మూడు పనులకు ఎక్కడ ఆటంకం లేకుండా సాగిపోతుంది. ఎఱ్ర చెన్నయ్య యవ్వన జీవితం.

## 3.1.2 ఎఱ్ర చెన్నయ్య

ఇతను రైతుల వద్ద వసూలు చేసిన పంట తాలూకు పన్ను జోలెకట్టి తన నడుముకు బిగించుకొని చేతిలో పన్ను కఱ్ర పట్టుకొని పరుగులు లంకించుకున్నాడు ఎఱ్ర చెన్నయ్య.బోడబండ కొండ దగ్గరకు వెళ్ళేసరికి ఎవరో కొంతమంది పురుషులు ఆడ మనిషి మీద అఘాయిత్యం చేస్తున్నట్లు అర్థం అయింది ఎఱ్ర చెన్నయ్యకు ఒక్క క్షణం ఆగాడు ఆ సందర్భంలో నేను అక్కడికి వెళ్ళి నా దగ్గర ప్రభుత్వం సొమ్ము ఉంది వెళ్లకపోతే ఆడ మనిషి భంగం అయిపోయింది అని తన అంతర్మథనాన్ని కవి పాఠకులకు వివరించిన తీరు అద్భుతం.ఆరుగురు ఎఱ్రగొల్లలను ఎదిరించి ఆడ మనిషిని రక్షించిన తీరు అద్భుతం. పైగా దొంగలంతా చిత్తుగా తాగున్నారు.విచక్షణ కోల్పోయి ఉన్నారు అలాంటి ఆరుగురు దొంగల్ని కడ ముట్టించి మరలా వెనుతిరిగి జరిగిన సంఘటనను కరణంతో వివరించిన తీరు అద్భుతం.

ఇది మాత్రమే కాదు ఎఱ్ర చెన్నయ్య మాదిగ పల్లెలో ప్రతి వారి నోట్లో నాలుకలా ఎవరికి ఏ కష్టం వచ్చినా ఎఱ్ర చెన్న మామ అంటే అర్ధరాత్రి అపరాత్రి అనుకోకుండా పలికేవాడు. పోలేరమ్మకు దున్నపోతు నరికే క్రమంలో చూడాలి ఎఱ్ర చెన్నయ్యను అతను అసలే ఎఱ్రటి దేహరంగు పైగా అతని చేతిలో కొంగవాలు కత్తి ఒళ్ళంతా కుంకుమ పుస్తారు నొసట ఎఱ్రటి జలపాతం లాంటి సింధూర తిలకాన్ని బొట్టుగా

పెడతారు .తను తన మనుషుల తప్పెట్ల ఊరేగింపుతో దున్నపోతు నరకడానికి పోలేరమ్మ గుడి ముంగిటకు వస్తుంటే మధ్యరాత్రి మరలా సూర్యుడు ఉదయించాడు అన్నట్లుంటుంది అతని దేహ సౌందర్యం. ఎర్ర చెన్నయ్య అంటే నిజంగా ఎరుపెక్కిన సూర్యుడే అన్నట్లు కథా కథనంలో మలుపు తిప్పారు నవల రచయిత.

## 3.1.3 బాల నర్సయ్య:

ఈయన ఎర్ర చెన్నయ్య ఐదుగురు సంతానంలో ఆఖరివాడు. సహజంగా తండ్రి తరపు వారసత్వంగా నాయకత్వం పెద్దవాడైన నర్సయ్యకు రావాల్సి ఉంది ఆయన మెతక వైఖరి మనిషి మిగతా ముగ్గురు అంతే అందుకే కావచ్చు పెద్ద మాదిగ ఇంకా మిగతా హోదాలని బాల నర్సయ్యనే అందిపుచ్చుకున్నాడు. ఆవేశపరుడే కాదు ఆలోచనాపరుడు కూడా రాజకీయ చాణిక్యుడు కమ్యూనిస్టు వాళ్ళు వచ్చి పంచాయతీ ఎన్నికల్లో నీన్ను పెద్దిరెడ్డి మీద పోటీగా నిలబెట్టాలి అనుకుంటున్నాము నీ ఉద్దేశం ఏమిటి అని వాళ్ళు అడిగినప్పుడు కొండకు నాగేలు మోగించినట్లు నేను ఏ పార్టీ నాకు వద్దు అదే రెడ్డి కులానికి చెందిన చదువుకున్న పెద్దిరెడ్డి మాలకొండారెడ్డిని నిలబెట్టి 12 ఊర్లకు పెత్తందారీ అయిన పెద్దిరెడ్డి ని ఓడించిన ధీరోదాత్తుడు బాల నర్సయ్య. మాల కొండా రెడ్డి ది కాదు గెలుపు బాల నర్సయ్యది అనే ఊరు ఊరంతా సంకలు చరుచుకున్నారు. ఈ పాత్ర చిత్రణలో రచయిత చాలా ఉన్నతంగా సఫలమయ్యాడు అనడంలో సందేహం లేదు కథలోలోనివి సజీవ పాత్రలు అయినప్పటికీ వాటిని రచయిత మలచిన తీరు అద్భుతంగా ఉంది.

## 3.1.4 దుగ్గినపల్లి రాజు:

ఈయన బాల నర్సయ్యకు ఒక్కగానొక్క కొడుకు తండ్రి దగ్గర ఉంటే తాగి పాడై పోతాడేమోనని రాజు వాళ్ళ అవ్వ ముత్యాలమ్మ దగ్గర పెట్టుకొని చదివించి పెద్ద చేసే క్రమంలో రెండో ప్రపంచ యుద్ధం(1942-44) ప్రారంభం కావడం పైగా రాజు ఎస్.ఎస్.ఎల్.సి చదువుతూ తన స్నేహితులతో కలిసి మిలటరీకి వెళ్లి దేశ సేవలో నిమగ్నం అవ్వటం తిరిగి తన ఊరిలో అడుగు పెట్టిన తర్వాత ఎలాంటి ఉద్యోగ ప్రయత్నాలు చేయకుండా ఉన్న కాస్తంత వ్యవసాయ భూమి చేసుకుంటూ రైతులకు

చాకిరీ చేస్తూ జీవితం నడుస్తున్న క్రమంలో పెద్దిరెడ్డి మాదిగ పల్లెలపై చేసిన దాడిని తను సునిశితమైన జ్ఞానంతో బలమైన శత్రువశత్రువుని ఎదుర్కొనే క్రమాన్ని రచయిత పదునుగా రాశారు. మాదిగ పల్లెల మీద దాడి జరిగింది. పెద్దిరెడ్డి మనుషులు ముగ్గురు చనిపోయారు వాళ్ళు తాలూకు మృతదేహాలను వాళ్ళు తీసుకువెళ్ళిన తర్వాత మాదిగ పల్లె రూపాన్ని రూపురేఖలు మార్చేశాడు రాజు. ఇంటిపైకప్పులన్నింటిని పీకించి ఇంట్లో దాన్యం అంతటినివీధిలో చల్లించి ఇంకా గాదెలు, గరిజలు దొర్లించి స్త్రీల బట్టలు తగలబెట్టి నుంచి దాడి దృశ్యాన్ని రక్తికట్టించాడు. పోలీసులు మాదిగపల్లేలోకి రాగానే అమ్మో ఇంత దౌర్జన్యం జరిగిందా అనుకునేటట్లు కథను దృశ్యమానం చేసి రాజు పాత్రచిత్రణలో  రచయిత పరకాయ ప్రవేశం చేశారా అన్నట్లు రాశారు. ఇది మాత్రమే కాకుండా కమ్యూనిస్టులను కలవడం కోర్టుల చుట్టూ తిరిగి సరి అయిన లాయర్లను ఏర్పాట్లు చేసుకోవడం భౌతిక దాడి లో మాదిగలదే విజయం కోర్టు కేసులో మాదిగల గెలిచారు అంటే అందులో రాజు కృషి అనిర్వచనీయమైన చెప్పడంలో సఫలమయ్యారు రచయిత.

### 3.1.5 ఎజ్రా శాస్త్రి:

కథా మన ముందుకు తెచ్చిన ఎజ్రాశాస్త్రీ  కనిగిరి ఏబీఎన్ హాస్టల్లో చదువుకునే క్రమంలో క్రైస్తవ మిషనరీలు పెద్దేటి జార్జి వజ్రమ్మ (జార్జి రెండవ భార్య) హాస్టల్లోని పిల్లల్ని నరకయాతన పెట్టి వాళ్ళకు బ్రిటిషర్స్ పంపిన గోధుమలు,పలపింది పాలపిండి ఇతర తినుబండారాలు స్వాహాచేసి అమ్ముకునే క్రమంలో పిల్లలు ఆకలికి తట్టుకోలేక ఇంటికి వెళితే అమ్మానాన్న కొడతారు అని భయంతో హాస్టల్ విడిచి ఊరు వదిలి పారిపోయిన వాళ్లలో  ఎజ్రా శాస్త్రి కూడా ఒకరు.అయితే ఎజ్రాశాస్త్రి పాత్రలో ఒక ప్రత్యేకత ఉంది 11 మంది సంతానం గల రాజు, సంతోషమ్మ బిడ్డల అందర్నీ పెంచలేక చివరి ముగ్గుర్ని ఏబీఎన్ హాస్టల్ లో వేశారు. ముగ్గురిలో ఒకడు ఎజ్రా శాస్త్రి. ఏబీఎన్లో సరిపడా అన్నం పెట్టక ఆకలికి తట్టుకోలేక అమ్మ మిరపనారుకు అని తెచ్చిపెట్టుకున్న పన్నెండు రూపాయలు జేబులో పెట్టుకొని ఒంగోలు వచ్చి రైల్ ఎక్కాడు. ఏది ఎక్కడికి పోతుందో తెలియని వయసు రైలు పాట్నాలో ఆగింది అక్కడ దిగి మన తెలుగువాళ్ళ హోటల్లో పని చేసి అక్కడ ఉన్నంతసేపు అమ్మ గుర్తొచ్చే ఇట్టి వృత్తాన్ని రచయిత కంటతడితే తెప్పించాడు.ఎజ్రాశాస్త్రి బీహార్ నుండి మరల తిరిగి

వచ్చి కొంతకాలం రైతుల దగ్గర పాలేరుగా పని చేసి తర్వాత మరలా విద్యార్థిగా చదువు కొనసాగించే క్రమం పాత్రను క్రమక్రమంగా ఉన్నతీకరించాడు రచయిత.ఒకపక్క చదువుకోవడం రెండవవైపు వామపక్ష విద్యార్థి ఉద్యమాలు ఈ పాత్ర చాలా చైతన్యవంతమైనది. ఎన్నోసార్లు చదువుకు ఎన్ని అడ్డంకులు వచ్చిన దానిని కొనసాగించి ఒక ఉత్తమ కవిగా, రచయితగా, గొప్పతండ్రిగా రచయిత తనను తాను నిజ జీవితంలో కూడా అదేవిధంగా చూపించారు.

## 3.2 మా ఎర్ర ఓబన్న పల్లె నవల – స్త్రీ పాత్రలు

ఎఱ్ఱాశాస్త్రి ఈ నవలలో స్త్రీ పాత్రలను చిత్రించడంలో ఎంతో వైవిధ్యాన్ని గౌరవాన్ని ప్రదర్శించారు. దళిత సాహిత్యంలో మాతృస్వామ్యానికి అధిక ప్రాధాన్యం వుంటుంది. దీన్ని ఈ నవలలో అత్యధికంగా పాటించారు. అందువల్ల ఈ నవలలో స్త్రీ పాత్రల గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నాను.

### 3.2.1 ముత్యాలమ్మ:

ఈమె ఎర్ర ఓబన్న పల్లె వంగిపురం వారి ఆడబిడ్డ పెద్ద పాపయ్యకు ఇద్దరు భార్యలు చనిపోవడం మూడవ భార్యగా పెద్ద పాపయ్యను తను తన అక్క పిల్లల కోసం మూడవ వివాహం చేసుకుంది. ఆమె విరిచిన పసుపుకొమ్ములా ఉంటుంది .ముత్యాలు అంటే ఆకాశంలో అరుంధతి అనేవారు. చమురు లేని తలవెంట్రుకలు, చారెడేసి కళ్ళు, చక్కని పలువరస ఊర్లోని ఆసాములు అంత ముత్యాలు మీ మాదిగ ఇంట్లో పుట్టల్సింది కాదు అంటుంటే కూటికి పేదొల్లం కానీ కులానికి పేదొల్లం కాదు మాది జాంబవ వంశం మహారాజులం అనే వాడు ముత్యాలమ్మ తండ్రి పెద్దన్న.

వాళ్ళ నాన్న వారసత్వంగా ఆమెకు వైద్యం తెలుసు. దేవుడికి నైవేద్యం పెట్టడం తెలుసు. అప్పట్లోనే ముత్యాలమ్మను ఆడ స్వాములు అనేవారు.చేనులోకి అరక దున్నడానికి వెళ్లిన భర్త పిడుగు పడి చనిపోయే సరికి ముత్యాలమ్మకు ఇద్దరు పిల్లలు.మంచి యవ్వనంలో ఉంది అలా తన యవ్వనప్రాయాన్ని ఏటికి కొట్టుకుపోనివ్వలేదని రచయిత ముత్యాలమ్మ పాత్రను భక్తిశ్రద్ధలతో మలచినట్లు కనబడుతోంది. పాముకు వైద్యం చేయడం పాము ఒక మణి తెచ్చివ్వడం రెడ్డి

దౌర్జన్యంగా ఆ మణిని లాక్కొని ముత్యాలమ్మను హింస పెట్టిన తీరు కళ్ళు చెమర్చుతాయి.

ఆఖరికి రెడ్డికి రాచపుండు( క్యాన్సర్ ) వచ్చి ఎన్ని ఆసుపత్రులు తిరిగినా బాగుపడని వైనం రెడ్డి ముత్యాలు నీకు అన్యాయం చేసి దేవుడు ప్రసాదించిన మణి లాక్కున్నందుకే ఇలా జరిగిందేమో అని బతిమాలు కుంటే ముత్యాలమ్మ రెడ్డి రాచపుండును మాన్పింది. ఆ ఏముంది చేతబడి చేసిన వాళ్లకే అది ఇప్పుడు కూడా తెలుసు అంట ముత్యాలు రెడ్డికి చేతబడి చేసి మరలా తిప్పింది అని ముత్యాలమ్మ అంటే పడనివారు పెదవి విరిచిన పరిస్థితి రచయిత పాఠకుల కళ్ళముందు ఉంచాడు. తన యవ్వన కాలము నుండి మరణం వరకు ఎలాంటి అపనిందలు తెచ్చుకోకుండా ముత్యాలమ్మ 105 సంవత్సరాల వయస్సులో మునిమనమల పిల్లల్ని కళ్ళతో చూసి కన్నుమూసిన సంఘటన రచయిత అద్భుతంగా వివరించారు.

### 3.2.2 అచ్చమ్మ:

ఎర్ర చెన్నయ్య ఐదుగురు కుమారుల తరువాత కడగొట్టు బిడ్డ అచ్చమ్మ అంటే అన్నలందరికీ అమితమైన ప్రేమ కనపర్చే విధానాన్ని రచయిత అన్నల పాత్రల ద్వారా చూపించాడు. చెల్లిని అచ్చమ్మ అనకుండ అచ్చోడ అని ప్రేమగా పిలుచుకునే వారు అచ్చోడుకి పెద్దలంటే గౌరవం, పిన్నలంటేప్రేమ పోలేరమ్మ గ్రామ దేవత భక్తురాలు.

పెదారికట్ల బొజ్జలకు సంబంధం కుదిర్చిన వివాహం చేసి ఆ పెళ్ళి తంతులో అన్న బాల నర్సయ్య ఊరి నడిబొడ్డున రామస్వామి గుడి కాడ కాగడా ఎలిగించి ఎర్ర జెండా ఎగరవేయడం ఊరిలో రైతులు నివ్వెరపోయి కన్నెర్ర చేసి తలలో నాలుక లాంటి అచ్చమ్మ పెళ్లిని భిన్నం చేయకూడదని సముదాయంచుకున్నారు.

పెదారికట్ల లక్ష్మీనరసింహస్వామి గుడి ధ్వజస్తంభం (రాతిస్తంభం) నిలబెట్టే క్రమాన్ని రచయిత కళ్ళకు కట్టినట్టు చూపించారు.ఆ ధ్వజస్తంభం ఎంత చక్కదిద్దిన ఇంకా ఒకపక్క వంకరగానే ఉంది. దీనిని పురస్కరించుకొని ఊరి మున్సాబ్ 12 పరిగణలో దండోరా వేయించాడు. పెదారికట్ల ధ్వజస్తంభం తన శక్తి సామర్థ్యంతో గాని, భక్తి యుక్తులతో గానీ చక్కగా నిలబెడితే వారికి తగిన బహుమతి ఇస్తామని ప్రకటించారు.ఆ ప్రకటన విని ఎంతో మంది కాపులు,కరణాలు, రెడ్డి గార్ల స్త్రీలు వచ్చి

ధ్వజస్తంభానికి టెంకాయ కొట్టి తల్లి నాలో సత్యము ఉంటే సక్కగా నిలబడు అని మొక్కుకున్న విధానం రచయిత రచనా చాతుర్యంతో నవలను ముందుకు తీసుకెళ్లారు.

అయితే పెద మాదిగ స్త్రీ అచ్చమ్మ తలస్నానం చేసి ఉన్న బట్టలే శుభ్రంగా ఉతుకొని కట్టుకొని కుంకుమ విభూతి బొట్టు పెట్టుకొని అన్నలు,భర్తతో కలిసి లక్ష్మీనరసింహస్వామి గుడి కి దూరంగా నిలబడి కరణాలు అనుమతి కోసం ఎదురు చూస్తుంది అచ్చమ్మ.

మా వల్ల కాలేదు కానీ ఈ మాదిగ దాని వలన అవుతుందా కూటికి గుడ్డకు లేని నీచులు అని అగ్రవర్ణ స్త్రీలు తమలో తాము ఆడిపోసుకుంటున్నారు.మున్సబ్, తలారితో కబురు పంపాడు. క్రతువు కానీ అని మున్సబ్ గారు చెప్పారు అనగానే అచ్చమ్మ వినయముతో ముందు తన భర్తకు తరువాత తన అన్నలు పాదాలకు నమస్కరించుకుని తూర్పు తిరిగి తిరిగి సూర్య నమస్కారం చేసుకొని తన ఇష్టదైవమైన పోలేరమ్మను మనసులో తలచుకుని తల్లి నిజంగా నాలో సత్యం ఉంటే ఆ ధ్వజస్తంభం చక్కగా నిలబడాలి అని మనసులోతలచుకొని రాతిమీద టెంకాయ కొట్టి పైకి లేచి నిలబడే సరికి ధ్వజస్తంభం చక్కగా నిలబడింది.అలాంటి సన్నివేశాన్ని అచ్చమ్మ పాత్ర ఎంతో గొప్పగా ఆధ్యాత్మికంగా రచయిత మనకి చూపించారు.

ధ్వజస్తంభం నిటారుగా నిలబడిగానే ఊర్లో రైతులు, మాల,మాదిగలు ఇంకా అగ్రకులాలవారు ముక్కు మీద వేసుకున్న దృశ్యం అద్భుతం. దుగ్గినపల్లి వాళ్ళ ఆడబిడ్డ బొజ్జోల్ల కోడలు పెదారికట్ల స్తంభం ఎత్తింది అంటా.ఇది ఓ చారిత్రక ఘట్టంగా నిలిచి పోయేటట్టు రాసారు రచయిత.ఆ సంఘటన ఓ సామెతగా ప్రసిద్ధికెక్కింది. అబ్బో ఈమె మహా పతివ్రత పెదారికట్ల స్తంభ నెత్తిన అచ్చమాంట అనే సామెత నేటికీ జనాల లో నాలుక మీద ఉంది.ఓ ఆడపడుచు వివాహానికి ముందు తల్లిదండ్రులకు వివాహమైన తర్వాత అత్త వారికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలి అనే ఈ నీతి సూత్రం కూడా ఈ అచ్చోడి ఉదంతం ద్వారా రచయిత మన ముందుంచాడు.

### 3.2.3 పెద్దిరెడ్డి:

ఇది ప్రతినాయకుడి పాత్ర ఎలమంద దగ్గర నుండి ఎఱ్ఱాశాస్త్రి దాకా ప్రతి తరంలో ఒక రెడ్డి తర్వాత మరో రెడ్డి భూస్వామి వారసత్వం రెడ్డి కుటుంబంలో చాలా వరకు ఒకరు లేక ఇద్దరు మగ సంతానం మిగతా ఆడవారు. పెత్తనం(పెద్దరికం) చేసే వారిని పెద్దిరెడ్డి, పెద్దాయన, స్వామి,దొర అనే సంప్రదాయం ఉంది.ఇక్కడ ఈ సాంప్రదాయాన్ని రచయిత విశదీకరించారు. ఎర్ర ఓబయ్య హయాంలోని పెద్దిరెడ్డి, ఎర్ర ఓబయ్య,ఆయన సంతానంతో చాకిరి చేయించుకోవడమే కానీ ఎర్ర ఓబయ్యకు కౌలు కు కూడా బెత్తెడు భూమి ఇవ్వలేదు.అది మల్లవరమైన, ఎర్ర ఓబన్నపల్లి అయినా,ఎడవల్లి అయినా ఆయన భూస్వామి. మిగతా పేద బడుగు జీవుల తో చాకిరి చేయించుకుని వాళ్ళ చెమటను దోచుకోవడమే పేద, దళిత, బడుగు,బలహీన వర్గాల ప్రజలు తమ చెప్పు చేతుల్లో తమ చెప్పు కింద తేలులా పడి ఉండాలని నైజాన్ని రచయిత ఈ పాత్ర ద్వారా చూపించాడు .

ఎర్ర ఓబయ్య దగ్గర నుండి బాల నర్సయ్య దాకా పాత్ర నుండి మరో పాత్ర చైతన్యవంతమవుతూ రెడ్డి ఆధిపత్యాన్ని సున్నితంగా తిరుగుబాటు లేకుండా తిరస్కరించినా సందర్భాలు ఉన్నాయి.బాల నర్సయ్య దగ్గరకు వచ్చేసరికి భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీలోకి వెళ్లాలి అనుకోవడం అది పేదల పక్షం వహించడం ఆ పోరాటం వల్ల బాలనర్సయ్య తన మనస్సులోస్ఫూర్తిని నింపింది.అందుకే రెడ్డి సింహాసనం లాంటి మంచాన్ని ఎగిరి కాలితో తన్నినా విధానం ఒక గొప్ప మార్పుకు నాందిగా మనకి అర్థం అవుతుంది .అప్పుడు పెద్దిరెడ్డి కోపోద్రిక్తుడై తన ఆధిపత్యానికి ఎక్కడ చిల్లు పడుతుందో అన్న భయం ఆయనలోని రౌద్రనికి కారణభూతమైన విషయాన్ని రచయిత ప్రతినాయకుడి పాత్ర ద్వారా తెలియజేయసాడు. అందుకే తన తాలూకు రెండు వందల మందిని మాదిగ పల్లె పై దాడి చేయించి తన సహజ నైజాన్ని ఎలా చాటుకున్నాడు రచయిత చక్కగా రాసారు. అదే కాకుండా ల్యాండ్ సీలింగ్ చట్టం లో తన భూమి ఎక్కడ పోతుందో అని భయపడి తన తాలూకు భూమిని తన పాలేరులకు,జీతగాళ్లులకు 120 ఎకరాలు రాసినట్లు ప్రకటించి ఆ భూమిని తన స్వాధీనంలోనే ఉంచుకోని దాన్ని ఫలసాయం రెడ్డి

అనుభవిస్తూ జీతగాళ్లలకు జీతం మాత్రమే ఇస్తూ తన పబ్బం గడుపుకునే రీతిని చక్కగా మలిచారు రచయిత.

### 3.2.4 కురేషు:

కురేషు అంబే శాపగ్రస్తుడు అర్థం అని అంటారు పెద్దలు పేజీ 27 వంగిపురం దేవయ్య రంగమ్మకు పుట్టిన సంతానం రచయితకు కురేషు పాత్రను చాలా చాకచక్యంగా ఉన్నతంగా తీర్చిదిద్దాడు.మనుషుల తలరాత బ్రహ్మ రాస్తాడు అంటారు. కానీ పాత్రల రాత రచయిత రాస్తాడు. సజీవ పాత్రలు అయినప్పటికీ అది చెప్పే విధానం సరిగ్గా లేకపోతే పాత్ర మృత కళేబరం అవుతుంది. పాత్రల నోటిలో చక్కనైన మాటలు పోసి నడిపించడంలో రచయిత సఫలంఅవ్వాలి. కురేషు అంత గొప్ప సాధువు సన్యాసి పూజారి కావటానికి కారణం ఏంటంటే పూర్వజన్మలో అతగాడు బ్రాహ్మణుడు అంటారు.వాడి నీ పూజకు పూలు కోసుకు రమ్మంటే చనిపోయి ఎండిపోయిన ఓ ఆవుపుర్రెను ఎత్తుగా వేసుకొని పూలు కోసిన సంగతి గురువు గారికి దివ్య దృష్టి లో కనబడి భ్రాష్టుడ నీవు వచ్చే జన్మలో మాదిగోడి ఇంట్లో పుడతావు అని మర చెంబులోని గంగాజలం తీసి బాలుడు మీద చల్లుతాడు.వాడు చనిపోయి వంగిపురం దేవయ్య రంగమ్మ కడుపున పుట్టి పుట్టగానే వాడు నులక మంచం మీద పడుకోపడుకోక ఒకటే ఏడుపు మంచం మీద వేస్తే కింద పడతాడు.తల్లితండ్రులు ఆ బాలుని జడల స్వామి కాడకు తీసుకుపోతే జరిగిన సంగతి చెప్పి ఓ పాత జింక చర్మం ఇస్తాడు.అది వేసి బాలుని దాని మీద పడుకోబెట్టగానే ఏడుపాపి తల్లి దగ్గర పాలు తాగుతాడు.ఏడాది గడిచాక మరలా జడల స్వామి దగ్గరకు పిల్లల్ని తీసుకుపోయి అయ్యా స్వామి అని చెప్పావు బాగానే ఉంది వీడికి ఏదైనా పేరు పెట్టి దొర అని తల్లిదండ్రులు అడిగితే కురేషు అని పెట్టాడు ఆ జడల స్వామి.ఇప్పటిదాకా జరిగినది ఒక ఎత్తయితే బాల్యం దాటి యుక్తవయస్సు వచ్చే సమయంలో కురేషు శ్రీశైలం వెళ్లి అక్కడ ఎంతో మంది సాధు సన్యాసుల వద్ద అనేక మార్మిక విద్యలు నేర్చుకొచ్చిన విధానం రచయిత మనకు ఈ సందర్భంగా చూపిస్తాడు..ఇది సైద్ధాంతిక తిరుగుబాటు పాత్ర రెండు వందల సంవత్సరాలకు పూర్వమే కురేషు ఆది జాంబవంతున్ని ఆదర్శంగా స్వీకరించి జంధ్యం ధరించి పెదారికట్ల చినారికట్ల మాస బత్తిని వాళ్ళ కంటే మెరుగైన తాంత్రిక విద్యలు

ప్రదర్శించిన నేపథ్యంలో వాళ్ల ప్రాబల్యం తగ్గి 12 గ్రామాల ప్రజలు మాదిగ కురేషు దగ్గరకు వచ్చి మందు, మాకు, తాయత్తులు తీసుకెళ్తూ కురేషు పాదాలకు నమస్కరించేది ఇది అంతా ఊరిలో రెడ్డి,మండబ్ మన్సబ్, కరణలకు, మాసభక్తిని వారికి నచ్చక కురేషు ఆశ్రమం తగలబెట్టేసి అందులో నుండి తను, తన అనుచరులు బయటపడిన క్రమం రచయిత కళ్ళకు కట్టినట్లు చూపించాడు.

చివరగా రచయిత కురేషిపాత్ర ద్వార ఒక మాట చెబుతాడు. ఈ పాడు సమాజం నుండి నేను వెళ్లిపోయి సజీవ సమాధి అవుతాను సమాధిలో ఉంటా కష్టం వచ్చినా ఎవరైనావచ్చి పలకరిస్తే పలికి మీ సమస్యకు పరిష్కారం చెబుతా మీరంతా ఐక్యమత్యంగా ఉన్నంత వరకు ఎవరూ ఏమీ చేయలేరు జాగ్రత్తగా ఉండండి. అని చెప్పి కురేషు సజీవ సమాధి అయిన తీరు రచయిత తెలిపాడు .

ఒక సాధువుగా సన్యాసి గా విభూతి నామాలతో జంధ్యాన్ని ధరించి ఎర్ర ఓబన్నపల్లెలో ఏ కష్టం వచ్చినా నేనున్నాను అంటూ కురేషి పాత్రద్వారా వస్తు వైవిధ్యాన్ని చక్కగా మలిచాడు రచయిత. ఊరి పొలిమేరల్లో ఒక ఆశ్రమం నిర్మించుకొని తనతోపాటు మాదిగ పల్లెల్లోని యువకులను ప్రోత్సహించి ఆధ్యాత్మిక చింతనలతో వాళ్లను ముందుకు నడిపించిన క్రమం ఎంతో గొప్పది. పల్లెల్లోని మాదిగ యువకుల చైతన్యం నడవడి ప్రవర్తన గమనించిన రైతుల ఆడ మగ పిల్లలు కురేషి వైపు ఆకర్షితులైన తీరు కథలో ఓ గొప్ప మలుపు. అది గమనించిన ఆధిపత్య బ్రాహ్మణ కుల పెద్దలు గ్రామంలోని ఆడ పిల్లల్ని చేరదీసి పాడు చేస్తున్నాడు అనే నెపం పెట్టి కురేషి ఆశ్రమాన్ని నిలువునా దగ్ధం చేసిన తీరును బట్టి అప్పటి బ్రాహ్మణుల అహంకారం మనకి కనిపిస్తుంది. అనేక సంఘటనలు మార్పుల తర్వాత ఇది పాడు లోకం ఈ లోకం లో మరీ ముఖ్యంగా మన రాజ్యంలో మనలాంటి కింది కులాలు కేవలం బువ్వ కోసం కాపుల చెప్పు కిందే బ్రతకాలికానీ ఏమాత్రం మెలకువ కలిగి విజ్ఞానవంతులు అవ్వడం వారికి ఇష్టం లేదు. అందుకని ఇలాంటి సమాజంలో బ్రతికే కన్నా సజీవ సమాధి అవ్వడం మంచిదని సమాధిలోకి వెళ్ళినతీరు చాలా రక్తికడుతుంది. కురేషి తన సజీవ సమాధిలోకి వెళ్ళేముందు పలికిన పలుకులు పాఠకులకు కన్నీళ్లు తెప్పిస్తాయి. ఇది నవలలో వస్తు వైవిధ్యానికి నిలువుటద్దం.

కరువు తాండవిస్తున్న ఆ కాలంలో చాలామంది దారిదోపిడి ఎంచుకొని తారతమ్య భేదం లేకుండా ప్రజల ఆస్తిపాస్తులే కాకుండా మాన ప్రాణాలు కూడా తీసేవారు. వారి కోవలోకి వస్తారు మర్రిపూడి ఎర్రగొల్లలు. వడ్డెర కులానికి చెందిన స్త్రీ వారి మగాళ్లకు కూడు ఏత్తుకుపోతున్న ఈ క్రమంలో దొంగలు ఆమెను అడ్డగించి తన వాళ్లకు తీసుకెళుతున్న రాగిముద్దల్ని నేలపాలు చేసి ఆమెను మానభంగం చేయబోగా దానిని నిరోధించి దొంగలను తన చేతిలోని పొనకర్రతో హతమార్చి ఆనాటి వెంకటగిరి రాజా వారి చేతుల మీదుగా ఐదు ఎకరాల భూమిని మాన్యంగా పొందిన ఎర్ర చెన్నయ్య చాకచక్యం సమయస్ఫూర్తిని మనకు ఈ నవలలో రచయిత దృశ్యమానం చేశాడు.

మంగలి జోగన్న మేళానికి జోగన్న భార్య బిడ్డను గుడ్డజోల్లో వేసి ఆవు దూడ ను జోలె పక్కన నిట్టాడుకు కట్టేసి మా లచ్చమ్మ గడ్డికి పోయింది. ఆవు దూడ కు గుడ్డలు నమిలే అలవాటు ఉండటం వలన గుడ్డ నములుతూ పసిబిడ్డ చెయ్యి కూడా నమిలే క్రమంలో ఆ పసిబిడ్డ రోదించిన క్రమము హృదయవిదారకమైనది. తల్లి మా లచ్చమ్మ ఇంటికి రాగానే జోలెలో ఉన్న పసిబిడ్డ చేయ్యంత ఆవుదూడ నమిలి జోలె అంత రక్తసిక్తమైన దృశ్యం నవల చదువుతున్న పాఠకులకు కన్నీళ్ల తెప్పిస్తుంది. అన్నట్లు రాశాడు రచయిత.

ఆవు దూడను మాదిగ పల్లెకు తెచ్చి దీనిని మీరు అయినా తినండి లేదా కసాయి వాడి కైనా ఇవ్వండి అంటూ మంగలి జోగన్నా ఏకరువు పెట్టడం దానికి ఎర్ర చెన్నయ్య అదేట్ట జోగన్న మీ బిడ్డ తో పాటు ఆవుదూడ కూడా నోరు లేని లేగదూడ.అది పాల పిచ్చి తో జోలె గుడ్డ నములుతున్నాను అనుకుంది కానీ బిడ్డ చేయ్యి నమ్ముతున్నానని దానికి ఏ మాత్రం తెలుసు.అయినా అలాంటి లేగదూడలను కోసుకు తినేంత దుర్మార్గులు కాదు మా మాదిగోళ్ళు.అలాగా నేను దానిని కసాయి వాడికి ఇవ్వడం కూడా భావ్యం కాదు.ఎవరికైనా పాలుకు పెంపకానికికి ఇవ్వు పెంచుకొని దాన్ని ఫలసాయం మీకు వాట ఇస్తారు అని మంగలి జోగన్నకు నొప్పి తగలకుండా ఎర్ర చెన్నయ్య మంగలి జోగన్న తో వివరించిన విధానం పాఠకులను ఆలోచింపజేస్తుంది అని కవి తెలిపారు.

ఎర్ర ఓబన్నపల్లి అంటే ఓ మట్టినేల వర్షాలు పడవు అయితే గుడ్డి కంటే మెల్ల మేలు అని ఎదంకల్లు కంటే దొందేగా నయం చుట్టూ 3 వాగులు వంకలు కుంటలు పంటలు పండటానికి పశువులకు ఇంత నెలగడ్డి తాగడానికి ఇన్ని నీళ్లు దొరుకుతాయి. వర్షపు సాంద్రత తక్కువ కాబట్టి పొలంలో పూలు కంటే ముల్లు ఎక్కువగా కనబడుతుంటాయి. పగలు ముళ్ళు రాత్రులు విషపు పురుగులు చెప్పులు లేకుండా అడుగు కింద పెట్టడం చాలా కష్టతరమైన పని.

ఓ అర్ధరాత్రి మరియమ్మ కు పాము కరిచింది వామ్మో పురుగు ముట్టింది అని గట్టిగా అరిచి పడిపోయింది. దీపం బుడ్డి తెచ్చి మరియమ్మ ను పలకరించాడు దావీదు దీపం బుడ్డి వెలుతురుకు మరియమ్మ కళ్ళుతిరిగి పడిపోయి నోట్లో నుండి నురుగవచ్చింది. ఎర్ర చెన్నయ్య వచ్చి ఏందిరా చూసేది చిన్న వెంకయ్య కాడికి పో వక్క రవ్వ మంత్రం ఏపిద్దం పదండి అని చిన్న వెంకయ్య కాడికి తీసుకుపోవడం. నీళ్లు పోసుకుందామని గోచి పెట్టుకుటున్నా వెంకయ్య గోచి తోటే వచ్చి మరియమ్మ అని పిలిచి నాడీ పట్టి చూసి మరియమ్మ చనిపోయింది. రాధా అనడంతో దావీదు గొల్లు మనడం పాము కాటు సందర్భాన్ని దృశ్యమానం చేసి కథ రక్తికట్టించాడు రచయిత.

ఇక్కడ కథ మూలం వాస్తవ జీవితం కనుక కథ రక్తికట్టించింది కట్టించింది అనడంలో అతిశయోక్తి లేదు.

కరువుకాటకాల వలన మనిషి జీవించడమే కష్టమైన నేపథ్యంలో అరకొరగా పండిన పంటను నెల్లూరు వైశ్యులు రైతుల దగ్గర సేకరించి దానిని నెల్లూరు చేర్చే నేపథ్యంలో ఎర్ర ఓబన్నపల్లె మాల మాదిగ పల్లెలు ధాన్యం లారీని ఆప్చేసి ఎవరికీ అందిన ధాన్యం బస్తాలు వాళ్ళు తెచ్చి ఇళ్లలో పోసుకోవడం ఆ సంఘటన చూసినా షావుకారు గుండె ఆగినంత పనై మూర్చిల్లి పడిపోవడం జరిగింది.ఈ సంఘటనలో పోలీసులు దాకా వెళ్లి కనిగిరి ఎస్సై తన సిబ్బందితో వచ్చి ప్రతి మాదిగ, మాల పల్లెలు తనిఖీ చేసి దొంగిలించిన ధాన్యాన్ని సేకరించి మరల లారీలకు ఎత్తించాడు ఎస్ఐ. కొంతమంది ఏదో కడుపత్రానికి తెచ్చుకున్నాను దొర క్షమించండి అని కాళ్లావేళ్లా పడ్డారు.కొంతమంది యువకులు ఎంత మందిని అరెస్టు చేస్తారో చెయ్యండి అని ఎదురు తిరిగారు.కూడు గుడ్డ లేని పేద దళితుల పై ఆ కాలంలో పోలీసుల అండతో దళారుల దౌర్జన్యం ఎలా ఉండేదో రచయిత ఈ సన్నివేశంలో వివరించారు.

కనిగిరి ప్రాంతంలో కరువు రావడంతో కనిగిరి ప్రాంత ప్రజలు ఓ మధ్యవర్తి ద్వారా పనుల కోసం బర్మా వెళ్ళడం అక్కడికి వెళ్ళిన తర్వాత ఏదో జూట్ మిల్లులో పని కుదిరిన బాల నర్సయ్య అక్కడ యాజమాన్యం కార్మికుల పట్ల ప్రదర్శిస్తున్న తీరు అవిశ్రాంత శ్రమ పనిగంటలు ఎక్కువ కూలి తక్కువ కార్మిక చట్టాలు ఏమి అమలు కాక శ్రామికులు అష్టకష్టాలు పడటం అందులో బాల నర్సయ్య ఓ చైతన్యం ఉన్న యువకుడు కార్మికులంతా ప్రకాశం జిల్లా, విజయనగరం, శ్రీకాకుళం వాసులే కొద్దిమంది యువకుల సహకారంతో జూట్ మిల్లులో పనిచేసే కార్మికులు అందర్ని సమీకరించి జరుగుతున్న అన్యాయానికి నిరసనగా జూట్ మిల్లు యాజమాన్యానికి వ్యతిరేకంగా కార్మికుల తో సమ్మె చేయించిన తీరు ఒక రెండు వందల ఏళ్లకు పూర్వమే అంతటి చైతన్యం ప్రదర్శించిన తీరు ఈ నవలలోని వస్తు వైవిధ్యానికి నిదర్శనం.మిల్లు యాజమాన్యానికి వ్యతిరేకంగా నిరసన గళం విప్పినా బాల నర్సయ్యను కంపెనీ పని నుండి తప్పించింది.ఇంత కాడికి వచ్చింది ఉన్న ఊరు వదిలి పెట్టి వచ్చిన తర్వాత వట్టిచేతులతో ఇంటికి పోయేది ఎలా అని బర్మాలోనే రెండు చక్రాల రిక్షా మూడో చక్రం మనిషే రిక్షానో లాక్కుంటూ పోవడమే అలాంటి రిక్షా తో లాగి డబ్బు సంపాదించి ఇంటికి పంపించిన తీరును రచయిత అద్భుతంగా మలిచాడు.

ఎడవల్లి భూస్వామి పెద్దిరెడ్డి తన మూడు వందల ఎకరాలు ఒకే విస్తీర్ణము. పెద్దిరెడ్డి ఉదయాన్నే తన ఎస్టేట్లో బావి గట్టు మీద నులకమంచం వేయించుకొని దర్జాగా చుట్ట తాగుతూ ఉంటాడు. ఆయన ఆ బావి కట్టమీద నిల్చుంటే తన ఎస్టేట్ అంతా కనబడుతుంది.

1950 నాటికి కమ్యూనిస్టులు ఆంధ్ర రాష్ట్రంలో తమ కార్యకలాపాలు నిర్వహించే క్రమంలో ఎడవల్లి, ఎర్ర ఓబన్నపల్లె గ్రామ కమిటీలకు బాలనర్సు, సౌలులను ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ గా నియమించింది కమ్యూనిస్టు పార్టీ. కమ్యూనిస్టులు తన వెనకాల ఉన్నారని ఉద్దేశంతో ఎడవల్లి లో గముళ్ళ బాలయ్య ఇంటి దగ్గర సారాయి తాగి రెడ్డి గారి బావి మీదున్న మంచాన్ని ఒకే ఒక్క తన్ను తన్నాడు సౌలు.అది కాస్త బావిలో పడింది ఆ సన్నివేశం చూసినా రెడ్డి అనుచరులు జరిగిన సంగతి రెడ్డికి పూసగుచ్చినట్లు చెప్పారు. అదికాదు దొర ఆ మంచం అంటే మీ సింహాసనం దాన్ని తన్నినా మిమ్మల్ని తన్నినట్లే రెడ్డికి ఎక్కించారు.రెడ్డి అనుచరులు

రెడ్డికి ఆ మాటలు విని చిర్రెత్తుకుపోయింది. ఉన్నఫలంగా తన మేనల్లుడు ని పిలిపించి 200 మందిని తీసుకెళ్లి సౌలు గాడిని ప్రాణంతో పట్టుకురండి అన్న పెద్దిరెడ్డి మాటల హావభావాలు ఓ ప్రళయకాల రుద్రున్ని మరిపించాయి. ఇంకా చూస్తూ నిలబడ్డ ఏందిరా పొండి అని ఒక్కసారి గర్జించాడు సింహంలా పెద్దిరెడ్డి.

ఏముంది రెడ్డి ఆ కమ్యూనిస్టు వాళ్ళ అండ చూసుకొని ఇయ్యాల నీ మంచాన్నితన్నారు మరి రేపు నిన్ను తన్నితే ఒక్కటి నీ మంచాన్ని తన్నితే ఒక్కటా అని తన అనుచరులు రెడ్డి తో మాట్లాడిన మాటలు రచయిత ఒక దృశ్యమానం చేశాడు. అది సరే ఆ మాటలు విన్న పెద్దిరెడ్డి రెండు వందల మంది తన మనుషులను మాదిగ పల్లె మీదకు మారణాయుధాలతో పంపడం వాళ్ళు దండు కట్టుకుని సైన్యంలా మాదిగ పల్లే మీదకు వచ్చే సన్నివేశాన్ని చాలా చక్కగా రాశాడు రచయిత.

200 మంది పెద్దిరెడ్డి మనుషులు ఒక్కసారి మాదిగ పల్లె మీద దాడి చేయడం సౌలు పారిపోయే గ్రామంలో యాడికి రా పోయేది రా నా ఇంట్లో ఉండు ఎవడొచ్చి ఏం చేస్తాడో ఈరోజు నువ్వు పారిపోతే రేపు కూడా పారిపోవాలి అది మొత్తం మాదిగ పల్లెకు అవమానం అని సౌలుకు కత్తి ఇచ్చి తన ఇంట్లో దాచడం కథను అనుకొని మలుపు తిప్పాడు రచయిత .

మూకుమ్మడిగా దాడి చేసిన పెద్దిరెడ్డి అనుచరులపై బాలనర్సు, అతని కొడుకు రాజు వాళ్ళ చేతిలో ఉన్న సంప్రదాయ ఆయుధాలతో రెడ్డి మనుషులపై ఒక్క ఉదుటున దాడిచేసి ఇద్దర్నీ హతమార్చడం సౌలు పై దాడి చేసిన బరిగే చెన్నకేశవులును సౌలు కత్తితో పొడవుగానే అతని పేగులు బయటకు వచ్చి నేలకొరిగే క్రమంలో రాజు భార్య బయటకు వచ్చిన పేగులను లోపలికి దోపి చెన్నకేశవ నడుముకు ఉన్న కండువా బిగించే క్రమాని రచయిత వస్తు వైవిధ్యాన్ని కళ్లకు కట్టినట్లు చూపించడమే కాకుండా మాదిగ జాతి పురుషులే కాదు సమయం సందర్భం వచ్చినప్పుడు స్త్రీలు కూడా శత్రువులను ఎదుర్కోవడమే కాకుండా ప్రాణాపాయంతో ఉన్న వారినీ కాపాడే జాలిగుణం కూడా ఉంటుందని రచయిత చెప్పకనే చెప్పాడు.

మాదిగ పల్లె మీద దాడి చేసిన అగ్రవర్ణాల పై దాడి చేసి శత్రువులు హతమార్చడం కాకుండా చట్టపరంగా దర్శి కోర్టులో విజయం సాధించిన తీరు ఈ నవల అంతటికీ తలమానికం అయింది.భారతదేశ చరిత్రలో ఆ సేతు హిమాచలం

వరకు దళితులు దాడికి గురై మానాలు, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పారిపోయిన సంఘటనలే మనకు ఎదురవుతాయి.ఎర్ర ఓబన్న పల్లె కథావస్తువు అలా కాకుండా ఇప్పటి వరకూ జరిగిన చరిత్రకు ఆధారభూతమైన ఎన్నో సంఘటనలకు భిన్నంగా జరిగిన వాస్తవసంఘటనలను రచయిత కథగా నవలగా మలిచిన తీరు అమోఘం.ఈ మా ఎర్ర ఓబన్నపల్లె నవలా రచయిత దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి ఈ సంఘటనలను పాఠకుల ముందుకు తెకపోయినట్లయితే ఇది మరుగున పడిపోయేది ఎర్ర ఓబన్న పల్లె లాంటి గొప్ప విజయగాథలను ఎజ్రాశాస్త్రి అక్షరబద్ధం చేసి ప్రజలకు పాఠకులకు విశ్వవిద్యాలయాలకు ఎంతో తోడ్పడ్డారు అనడంలో సందేహం లేదు. మా ఎర్ర ఓబన్నపల్లె గొప్ప వస్తు వైవిధ్యాన్ని వివిధ పాత్రలతో ఎంతో నైపుణ్యంతో నడిపించిన నవలగా స్పష్టమవుతుంది.

రాబోయే అధ్యాయంలో ఈ నవలకు సంబంధించిన శిల్పగతాంశాలను పరిశీలించే ప్రయత్నం చేస్తాను.

## అధ్యాయం –4

# మా ఎర్ర ఓబన్నపల్లె నవల – శిల్ప వైవిధ్యం

### 4.0 పరిచయం

రచయిత దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి నవలలో శిల్ప లక్షణాలను సమన్వయం చేసి చూపటం ఈ అధ్యాయం లో జరుగుతుంది. శిల్పం అనేది నవలా లక్షణాలను పాటించడాన్ని బట్టి కూడా ఆ నమునా స్థాయిని నిర్ణయించవచ్చు. వస్తువు ఏది తీసుకున్నప్పటికీ కళాత్మక అభివ్యక్తి బట్టే అది సాహిత్యంగా గుర్తించాలో లేదో తెలుస్తుంది.అసలు అది సాహిత్యమో కాదో నిర్ణయించే అంశం కూడా శిల్ప లక్షణాలను అనుసరించే ప్రధానంగా ఉంటుంది.

### 4.1 శిల్పం:

సాహితీవేత్తలు శిల్పమనేది టెక్నిక్ అనే శబ్దానికి సమానార్థకంగా వ్యవహరిస్తున్నారు. లక్షణాలను నిర్దేశించడంలోనూ విమర్శకులలో ఎన్నో వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. ఒక రచయిత తన రచనలో కళా కౌశలాలను (నైపుణ్యాన్ని) వినియోగించే రీతి సామర్థ్యం ఒక నిర్దిష్ట రంగంలో వినియోగించే ప్రత్యేకికృత పద్ధతులు ప్రక్రియ విధానాల సమాహారం అన్నది స్పష్టమవుతోంది. సంగ్రహంగా చెప్పాలంటే ఏ పనిలోనైనా రచయిత తన కళానైపుణ్యాన్ని చూపే పద్ధతిని శిల్పం అనవచ్చును అంటారు. ప్రముఖ సాహిత్య విమర్శకులు పోరంకి దక్షిణామూర్తి.

నవలలో ఏది ఎక్కువ ప్రస్పష్టంగా చిత్రించారు. నిర్ణయించడమే నవలాశిల్పంలో ముఖ్యమైనది కష్టమైనది. నవలలోని ప్రతి వాక్యము ప్రతి భావ చిత్రము మెరుస్తూ ఉండాలి వైచిత్రి నవలకు ప్రాణం. అసలు శిల్పం అంటే ఏమిటో పై నిర్వచనాల ద్వారా చాలావరకు స్పష్టమవుతోంది అయితే శిల్పం అనే పారిభాషిక పదాలు నిర్వహించడం అంత సులభమైన విషయం కాదు కానీ ప్రామాణికులైన కొంతమంది నిర్వచనాలను లక్షణాలను గ్రహించడం వలన శిల్పం పట్ల అవగాహనకు రావడం సాధ్యపడుతుంది. శిల్పానికి ఉండవలసిన శిల్పాన్ని కింది విధంగా వర్గీకరించారు సాహిత్య విమర్శకులు.

వస్తు విన్యాస శిల్పం, పాత్ర చిత్రణ శిల్పం, సంఘటన శిల్పం, సన్నివేశ శిల్పం, కథనశిల్పం, వర్ణనశిల్పం, శీర్షికశిల్పం  అని సాహిత్య విమర్శకులు వర్గీకరించారు. కథలలో ఈ వర్గీకరణ చేయవచ్చును అలాగే నవలలోనూ వస్తువులతోపాటు శిల్పము ప్రధానంగా ఉంటుంది.వస్తువు ఉండి శిల్పము లేకపోయినా శిల్పము ఉండి వస్తువు లేకపోయినా ఆ కథనం అసంపూర్తిగా ఉంటుంది.నవలలో శిల్పం ఉన్నంతగా వస్తు వైవిధ్యం ఉండదని సాహిత్య విమర్శకుల ఉవాచ.

దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి రచించిన మా ఎర్ర ఓబన్న పల్లె నవలలో పైన ఉదాహరించిన అన్ని రకాల శిల్పసౌందర్యం మెండుగా ఉన్నాయని సమీక్షకులు విమర్శకులు వివరించడం జరిగింది

## 4.2 శిల్పం నిర్వచనం లక్షణాలు

శిల్పం విషయంలో కవులూ, విమర్శకులూ ఎన్నో నిర్వచనాలను చేశారు. శిల్పంను ఆంగ్లంలో Technique అనే పదానికి సమానార్థంలో వాడుతున్నాం. వస్తువు ఏ రూపంలో అభివ్యక్తం అవుతుందో ఆ రూపాన్ని 'శిల్పం' అంటారు. ప్రక్రియ, భావ ప్రతిమలు, భాష శిల్పంలో ముఖ్యమైన అంగాలు. ఈ మూడు అంశాల్ని కలిపే శిల్పం అంటారు. వస్తువుని నలుగురు నాలుగు విధాల దర్శించవచ్చు. దర్శనంలో ఇలా భిన్నత్వంఉండడం వల్ల వస్తువు, శిల్పమూ అనే విచక్షణ కలుగుతోంది. ఇది భ్రమ, వస్తువుకి ఆకృతి లేదు. రచయిత దర్శనమే వస్తువుకి ఆకృతి కల్పిస్తుంది. అన్నీ భిన్నమైన నిర్వచనాలే. వీటిని అన్నింటిని విశ్లేషిస్తే శిల్పానికుండే లక్షనాలు అవగతమవుతాయి.

## 4.3 లక్షణాలు

1. కవి సృజనశీలతలోగల గొప్పతనాన్ని బట్టి అభివ్యక్తం కావటం,

2. శిల్పాన్ని కళ అని కూడా వ్యవహరించడం.

3. వస్తువు రూపం రూఢైన రీతిలో అభివ్యక్తం అయ్యేటప్పుడు దానిలో ఏదో ఒక శిల్ప పద్ధతి. తప్పకుండా ఉండడం.

4. శిల్పంలో భాష, అలంకారాలు, శైలీ, సంవిధానాలు ఇమిడిపోతాయి. కొన్ని సార్లు వాటి ద్వారా కూడా శిల్పం శోభిస్తుంది.

5. కవితలోని వస్తువు, రూపం ఎన్నుకోవటాన్ని బట్టి కూడా శిల్పం ఆధారపడుతుంది. సరైన శిల్పాన్ని ఎన్నుకుంటే ఔచిత్యవంతంగా పాఠకునికి చేరి, కవి ప్రయోజనం నెరవేరటంలో సహకరించటం.

6. వస్తువు, రూప శిల్పంపై ఆధారపడుతుంది. అవి శిల్పంపై ఆధారపడే సందర్భాలు కూడా కనిపిస్తుంటాయి.

(స్వాతంత్ర్యానంతర తెలుగు కవిత వస్తువు, రూపం, శిల్పం: పుట: 27, 28)

## 4.4 వస్తు విన్యాస శిల్పం:

రచయిత దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి తాను అనుకున్న వస్తువులు నుంచి ఒక ప్రణాళిక రూపొందించుకొని కథానుసారంగా వివిధ అంశాలను పొందుపరచి నవలా శరీరానికి ఒక సౌష్టవం సౌందర్యం సంచరించేటట్టు చేయగలిగారు. అందుకే ఈయన నవలలో వస్తువిన్యాస శిల్పం అద్భుతంగా ఉంది.

## 4.5 పాత్ర చిత్రణ శిల్పం:

నవలలోని వివిధ పాత్రలలను కల్పించవలసి వస్తుంది. కొన్ని సజీవ పాత్రలు ఉంటాయి. ఎజ్రాశాస్త్రి మా ఎర్ర ఓబన్నపల్లె నవలలోనివి అన్ని సజీవ పాత్రలే.వస్తు స్వభావాన్ని బట్టి లేదా నవలను బట్టి రచయిత చెప్పదలచుకున్న భావానికి అనుగుణమైన ఒక పాత్రను సృష్టించివలసి ఉంటుంది.నవలలో పాత్రచిత్రణ పరిశీలించినప్పుడు ఒక నవలలో అనేక పాత్రలు ఉన్నప్పటికీ వేటికి ఉండే ప్రత్యేకత వాటిలో కనిపిస్తుంది.ఆ పాత్ర స్వభావాన్ని ఆద్యంతము కాపాడుకొనడాన్ని పాత్రచిత్రణము అంటారు. ఉదా_ మా ఎర్ర ఓబన్నపల్లె నవలలో ఆరు తరాలు ఒక్కో తరానికి ఒక్కో కథా నాయకుడు ప్రతి తరంలోనూ ఎలమంద, ఎర్ర ఓబయ్య, ఎర్ర

చెన్నయ్య, బాల నర్సయ్య, రాజు, ఎర్రాశాస్త్రి ఎవరికి వారు వారి వారి పాత్రల ఔనత్యాన్ని కాపాడుకుంటూ వచ్చారు.నవలలోని పాత్రలు సజీవమైనవి అయినప్పటికీ రచయిత ఆయా పాత్రలను నడపడంలో చాలావరకు సఫలమయ్యారు అని చెప్పవచ్చును. పాత్రలు వాటి స్వభావాన్ని గొప్పగా నడిపారు అనడంలో సందేహం లేదు. పాత్ర చిత్రణ శిల్పాన్ని రక్తికట్టించారు ఎర్రాశాస్త్రి. కవిత్వంలో కావచ్చు కథలో కావచ్చు నవలలో కావచ్చు పాత్రల్లో రచయిత కల్పనా పాత్రల్ని సృష్టించేటప్పుడు తన భావాలే అందులో ఉన్నప్పటికీ ఏదో ఒక భావాన్ని చెప్పడం లక్ష్యంగా పాత్రని ఎన్నిక చేసుకోవడం ప్రధానం కాబట్టి పాత్రలన్నీ సహజత్వానికి దగ్గరగా ఉంచుతూనే వయసుని, ఆ పాత్ర వచ్చిన సమాజాన్ని విద్యాధిక విషయాలను అన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటూ పాత్రను తీర్చిదిద్దిన వలసి ఉంటుంది మా ఎర్ర ఓబన్న పల్లె నవలలోని సజీవమైన పాత్రలు కనుక వాటి సహజ గుణాలను రచయిత నడిపించాడు.తెలివి, చాకచక్యం, చురుకుదనము, సాత్వికము, రాజసం, రామగుణం, హృదయసౌకుమార్యం, తిరుగులేని తెగువ వీటన్నింటినీ పాత్రలలో చూపించారు రచయిత.

ఈ మాదిరి పాత్రలకు రూపకల్పన చేసి రమ్యంగా చిత్రించడంలో ఆయా రచయితల కల్పన శిల్ప సామర్థ్యం వెల్లడవుతోంది కాబట్టి పాత్రచిత్రణ అనేది కూడా శిల్పంలో ఒక భాగం అవుతుంది.రచయిత తన ఎర్ర ఓబన్నపల్లె నవలలో పాత్రలను చిత్రించేటప్పుడు పెళ్లైన స్త్రీలు పెళ్ళికాని యువతీ మనస్తత్వం ఎలా ఉంటుందో పెళ్ళికూతురు మనస్తత్వం ఎలా ఉంటుందో తల్లిదండ్రుల బాధ్యత లు ఎలా ఉంటాయో పాత్రలలో చాలా చక్కగా చిత్రించారు రచయిత. పాత్రచిత్రణలో రూపం మనస్తత్వం కూడా ప్రధానమని భావించవచ్చు రూప చిత్రణ వల్ల ఒక దృశ్యాన్ని పాఠకుడు ఊహించుకుంటాడు మనస్తత్వ చిత్రణ వల్ల ఆ పాత్ర ఎలా వస్తుందో పాఠకుడు గమనిస్తాడు రూపం అందంగా ఉన్నంత మాత్రాన మనస్సు గొప్పగా ఉండాలని ఉండదు వివిధ మనసులో విభిన్నరీతిలో ఉంటాయి అలాంటి పాత్రలను మా ఎర్ర ఓబన్న పల్లె నవలలో రచయిత చిత్రించారు.

## 4.6 సంఘటన శిల్పం:

నవలలో ఆకర్షక కేంద్రాలుగా భాషించే సంఘటనలు వీటిని సమర్థవంతంగా సహజంగా కూర్చుడు. ప్రభావపూర్వకంగా నిర్వహించడం గొప్ప శిల్పం అని చెప్పి జీవితం గతిశీలమైనది సంతత, చైతన్య, సంపద శీలకమైనది నవలలో అది ప్రతిబింబించాలి దీనిని స్వార్థకంగా నిర్వహించిన సందర్భాలలో సంఘటన శిల్పం రమణీయంగా భాసిస్తుంది అంటారు విమర్శకులు.ఈ విధమైన శిల్పం ఈ నవలలో,ఇంకా చాలా నవలల్లో కనిపిస్తోంది.

ఉదా. మా ఎర్ర ఓబనపల్లె నవలలో ఎర్ర చెన్నయ్య బ్రిటిష్ వారికి కట్టవలసిన పన్నును వసూలు చేసి ఆ డబ్బులను జోలెలో వేసి నడుముకు చుట్టుకొని పరుగు తీస్తున్న సందర్భంలో దారి దోపిడీ దొంగలు ఏడుమంది ఒక వడ్డెర స్త్రీ, తన భర్తకు సద్ది బువ్వ తీసుకువెళ్తున్న క్రమంలో ఆమెను అడ్డగించి మానభంగానికి ఉపక్రమించిన సంఘటన గొప్ప దృశ్యమానం చేశారు రచయిత.అదే కాకుండా దారిదోపిది దొంగలందర్నీ తుదముట్టించే సన్నివేశం పాఠకుల ముందు ఉంచాడు రచయిత .ఎర్ర చెన్నయ్య ఆమెకు ధైర్యం చెప్పి దొంగల్ని ఎదుర్కొనేక్రమాన్ని నవలాశిల్పంలో వివరించారు రచయిత.

## 4.7 సన్నివేశ కల్పనా శిల్పం:

నవలలో జరిగే సమయానికి అనుగుణమైన వివరాలను ప్రతీకాత్మకంగా చిత్రించడం అన్నది సన్నివేశ శిల్పం అని పోరంకి వారు అన్నారు. కానీ ప్రతీకాత్మకమే కానవసరంలేదు ఆ సన్నివేశం కళ్లకు కట్టినట్లు చిత్రించడం అనేది ఈ శిల్పంలో ముఖ్యాంశం అని గమనించవలసింది.మా ఎర్ర ఓబన్న పల్లె నవలలో పేజీ 14 లో ఎర్ర ఓబయ్య నర్సిరెడ్డి ఇద్దరు కలిసి సింగం మా దగ్గరకు వెళ్లి పూరి నిర్మాణం పేరు ఫలం గురించి చేతిలో దాన్యం పోసి గద్దె అడిగిన విధానం నర్సిరెడ్డి, ఎర్ర ఓబయ్య ఇద్దరిలో ఉత్కంఠ రేపింది ఎవరి పేరు ఫలం వస్తుందోనని ఆసక్తితో కూడిన సన్నివేశం రచయిత చాలా చక్కగా చిత్రించారు

## 4.8 కథన శిల్పం:

కథ చెప్పడంలోనీ సొగసునే అనే కథన శిల్పం అంటారు. ఇక్కడ మూల కథాంశం కరువు, వలస రాయలసీమ ప్రాంతం నుండి నర్సిరెడ్డి, ఎర్ర ఓబయ్య కనిగిరి

ప్రాంతానికి వచ్చి అక్కడ పెద్దిరెడ్డి అనుమతితో ఊరు నిర్మించుకొని నందిచేలో వ్యవసాయం మొదలుపెట్టి ఆధిపత్య వర్గాల కంటే ఎర్ర ఓబయ్య భేష్ అనిపించుకునే విధానం, ఒక పక్క తన కుల వృత్తి అయినా చెప్పులు కుట్టుకోవడం, మరోపక్క తరతరాలుగా వస్తున్న వ్యవసాయ సాంప్రదాయాన్ని కొనసాగించే కథన శీలత చక్కగా చూపించాడు రచయిత.కథ చెప్పే వాళ్ళను కథకులు నారెటర్స్ అని, పాఠకులు రీడర్స్ అని అంటారు ఇవి బాగా వాడుకలో ఉన్నవే అయినా స్పష్టత కోసం వీటిని పేర్కొంటున్నాము.అంటే కథలో ఒకవైపు రచయిత మరొకవైపు పాఠకుడు ఉంటాడు. కథనం సాధారణంగా ప్రత్యక్ష కథనం(డైరెక్ట్ నారెషన్), పరోక్ష కథనం(ఇండైరక్ట్నారెషన్ ) అని రెండు రకాలుగా ఉంటుంది. రచయిత కథక స్థానంలో ఉండి చెప్పేది ప్రత్యక్ష కథనం కథాగతమైన పాత్ర సన్నివేశం మొదలైన వాటి ద్వారా చెప్పేది పరోక్ష కథనం. కాబట్టి ఒక రకంగా చూస్తే పాత్రల స్వగతాలు సంవాదాలు ఈ సైద్ధాంతిక చర్చను బట్టి తేలేది ఏమిటంటే కథ రాయడానికి( చెప్పడానికి) ఏదో ఒక కథనం ఉంటుంది. ఏ ఏ పద్ధతిలో అయితే రచయిత తాను ఎన్నుకున్న వస్తువుని పాఠకుని మదికి హృద్యంగా చేర్చగలం అని భావిస్తాడో రచయిత మా ఎర్ర ఓబన్నపల్లె నవలలోని తన వంశపారంపర్య చరిత్రను ఎన్నుకున్నాడు. నవలలో రచయిత ఎన్నుకునే ఈ కోణాన్ని ఈ దృక్పథం(పాయింట్ ఆఫ్ వ్యూ) అని అంటారు. దృక్పథ వైవిధ్యాన్ని బట్టి కథా కథనం స్థూలంగా ప్రథమ పురుష కథనం, ఉత్తమపురుష కథనం అని స్థూలంగా రెండు రకాలుగా విభజించవచ్చు. మా ఎర్ర ఓబన్న పల్లె నవలలో రచయిత ఈ రెండు రకాలైన ధోరణిలో కథాన శిల్పాన్ని నడిపినట్లు పరిశీలన ద్వారా అవగతమవుతుంది. ప్రారంభం నుండి 90వ పేజీ దాకా ఉత్తమపురుష కథనంలోనూ 90వ పేజీ నుండి చివరి పేజీ దాకా ప్రథమపురుష లో రచయిత కథన శిల్పం నడిపిన విధానం అద్భుతంగా ఉంది.

### 4.9 ప్రథమ పురుష కథనం:

రచయిత కథలో ప్రత్యక్ష ప్రమేయం లేకుండా కేవలం సాక్షి బూతుడుగా నిలిపి కథకుడు చెప్పేది ప్రథమపురుష కథనం అవుతుంది. మా ఎర్ర ఓబన్న పల్లె నవలలో రచయిత ప్రథమ పురుష కథనం లో నవల నడిపారు. ఈ నవలలో ప్రథమ

పురుష కథనాన్ని గమనించేందుకు కొన్ని ఉదాహరణలు నర్సిరెడ్డి, ఓబయ్య, పెద్దిరెడ్డి కాడికి పోయి నిలబడిండ్రు ఆయన బాయి కట్ట మీద కాళ్ళ మంచం వేసుకొని చుట్టతాగుతూ దీర్ఘంగా ఆలోచిస్తుండు. ఏందిరా నర్సిరెడ్డి అన్నాడు పెద్దిరెడ్డి తలగికుంటు ఏమి లేదు మామ ఏడన్న నాలుగు ఎకరాలు చూపెడితే నేను ఓబిగాడు చేరో రెండెకరాలు దున్నుకుంటాం అన్నాడు నర్సిరెడ్డి (పుట.15) అదేవిధంగా పైన పేర్కొన్న సన్నివేశాలు ప్రథమ పురుష కథనంలో రచయిత నడిపారు ఇక ఉత్తమ పురుష కథనంలో నడిపిన సన్నివేశాలను పరిశీలిద్దాం.

## 4.10 ఉత్తమ పురుష కథనం:

కథలో పాత్ర అయినవాడు తన ఉనికి తెలిసేటట్టు చెప్పే కథనం ఉత్తమ పురుష కథనం దీంట్లో తరచుగా నేను అన్నా ప్రస్తావన కొనసాగుతూ ఉంటుంది. ఆ పాత్ర భావాలు అతని మాటల్లోనే వెలువడుతూ ఉంటాయి. కథను ఒక పాత్ర ద్వారా చెప్పినప్పుడు ఆ పాత్ర ఆ కథలో ముఖ్యపాత్ర అవ్వటం గాని లేక అది తన కథ కావడం గానీ జరుగుతుంది.అప్పుడు ఆ పాత్ర నేను అంటూ దిగుతాడు రంగంలోకి అటువంటి నవలలను ఉత్తమ పురుష నవలలు అనవచ్చును. ఈ రెండు అభిప్రాయాలు పరిశీలిస్తే కథకుడే ముఖ్యపాత్ర కావడమనేది అనవచ్చు. కొన్నిసార్లు కథకుడు అప్రధాన పాత్రలో కూడా ఉండవచ్చు. ముఖ్యము ప్రధానము అనేది ఆకథలో గల వస్తువు తిరిగే పాత్రను బట్టి గాని, గుణ నిర్ణయాలను బట్టి గానీ చేస్తుంటారు. దీన్నంతటినీ బట్టి తెలిసేది ఏమిటంటే రచయిత ప్రత్యక్షంగా పాత్రగా మారి చెప్పడం అనేది ప్రధానం.మా ఎర్ర ఓబనపల్లె నవలలో ఉత్తమ పురుష కథనం సన్నివేశాలు కొన్ని చూద్దాం(పుట.95)లో నేను పుట్టిన 5 సంత్సరాల తర్వాత డిసెంబర్ 25న మా చెల్లి పుట్టింది ఆమెకి మరియమ్మ అని పేరు పెట్టిండు మా అయ్యా.(పుట.96) నేను మా ఊరికి వెళ్లి పోతానురా అమ్మ గుర్తుకొస్తుంది అన్నాను. వాడు ఎందుకో ఏడ్చాడు. నేను ఎక్కడవెళ్తనో వెళ్తనో అని బాధపడ్డాడు. నేను వెళతానన్న విషయం చంద్రకళ సుజాతకు చెప్పాడువాళ్ళు వద్దని ఏడ్చారు అయినా నేను రైలు ఎక్కాను.

పైన తెలియజేసిన ఉదాహరణలు చూస్తే ఈ నవలతో రచయితకు చాలా అనుబంధం ఉన్నదని తెలుస్తుంది. ఈ నవలలో, ఈ భాగంలో, ఈ సన్నివేశంలో రచయిత

కథానాయకుడి పాత్రలో ఉన్నాడనిపిస్తుంది. కనుక ఈ నవల చివరి భాగం రచయిత ఉత్తమ పురుష కథనం లో కొనసాగించారని అర్థమవుతుంది.

## 4.11 ఫ్లాష్ బ్యాక్ పద్ధతి:

దీనిని శతస్మరణ శిల్పం అని కథాకృత స్వప్నం అని పిలుస్తున్నారు. ప్రథమ, ఉత్తమ పురుష కథనం లో భాగంగా కూడా ఇది నిర్వహించబడుతుంది. ఈ పద్ధతి వల్ల గతంలో జరిగిన అనుభవాలు పరిచయాలను స్మరించుకోవడం ద్వారా ఒక మధురానుభూతిని పొందగలగటం.ఈ కథని అమాంతంగా ప్రవేశపెట్టి ఏ బస్సులోనో, రైల్లోనో ప్రయాణిస్తూ నిద్రపోయి కలగానో, ఏదైనా వార్తాపత్రిక, పుస్తకం చదువుతూ ఉంటే అందులో ఉండే ఏదో ఒక అంశాన్ని బట్టి గతమంత గుర్తుకు రావడమో,ఈ దృశ్యాన్ని అయినా చూసినప్పుడు కూడా ఒక్కసారిగా లేదా అనేకసార్లు గతంలో జరిగిన విషయాలు స్మరించుకునే పద్ధతి సాగుతోంది. మా ఎర్ర ఓబన్న పల్లె నవలలో ముత్యాలమ్మ కళ్ళు తుడుచుకొంటూ ఇంటికొచ్చింది. (పుట.58) మన బిడ్డ అయితే తిరిగొస్తాడు లేకుంటే లేదు అయినా వాళ్ళ అయ్య అమ్మ వచ్చి అడిగితే ఏమని జవాబు చెప్పేది వాళ్ళకు ఒక్కగానొక్క కొడుకు ఆయాల వద్దంటే తీసుకొచ్చిన పిల్లోడ్ని తీసుకుపోయి ఈ నాయమా చేసేది అంటే ఎట్టా అని తను గతాన్ని మనసులో గుర్తు చేసుకుంటూ దుఃఖిస్తూ ఇంటికిచేరే సన్నివేశం రక్తికట్టించారు రచయిత. ఈ సన్నివేశంలో రచయిత ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలో చెప్పడంలో సఫలమయ్యాడు అని చెప్పవచ్చును. ఈ ఫ్లాష్ బ్యాక్ పద్ధతిలో కథా కథనంలో కొన్ని లోపాల్ని కూడా సరి చేసుకోవచ్చు. ఈ పద్ధతి సరిగ్గా నిర్వహించబడినట్లయితే పాఠకుడు కూడా కథ చదువుతూ గత స్మృతులలోకి వెళ్ళి పోతూ ఉంటారు. అలా జరిగినట్లయితే ఆ పద్ధతి వాడటంలో రచయిత విజయవంతమైనట్లుగా భావించవచ్చు. రచయిత తన నవలలో ఈ పద్ధతిని వాడి విజయవంతమయ్యారు అని చెప్పక తప్పదు.

## 4.12 చైతన్య స్రవంతి పద్ధతి:

దీనిని ఆంగ్లంలోconsciousness Technic అంటారు. జేమ్స్ జాయిస్ వర్జీనియా వుల్ఫ్ లు ఈ టెక్నిక్ ని ప్రయోగించడంలో ప్రసిద్ధులు తెలుగులో చైతన్య స్రవంతి పేరుతో బుచ్చిబాబు ఒక కథను రాసిన నవీన్ రాసిన అంపశయ్య నవలతోనే

ఈ టెక్నిక్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. మనిషి మన ప్రపంచంలో చెలరేగే విభిన్నమైన, విరుద్ధమైన భావాలను కల్తీ లేకుండా యధాతథంగా ప్రదర్శించే ప్రయత్నమే చైతన్యస్రవంతి రచనా విధానం. క్షణికమైన ఒక అనుభవాన్ని మొత్తం జీవిత అనుభవంతో ముడిపెట్టి ఈ రెండింటి తారతమ్యాలు విభజన లేకుండా ఉన్నది అన్నట్లు ప్రదర్శించే యత్నమే చైతన్య స్రవంతి అని బుచ్చిబాబు నిర్వచించారు. ప్రయత్నపూర్వకంగా స్మృతిపథంలో కి తెచ్చుకున్న జ్ఞాపకాలు కప్పివేస్తున్నప్పటికీ మధ్య మధ్య ఈ అసంకల్పిత స్మృతులు మెరుపుల తలెత్తుతుండటం జరుగుతుంది. కానీ వీరికి ఐచ్చిక స్మృతులు జాడ కనబడగానే ఇవి మాయమై పోతుంటాయి. అని చర్గాసన్ పేర్కొన్నారని వై.రామకృష్ణారావు తమ సిద్ధాంత గ్రంథంలో ఉటంకించారు.మనస్తత్వ శాస్త్ర దృష్టితో చూసినప్పుడు ఇది వ్యక్తుల ఆలోచనా ధోరణులు ఏవిధంగా ప్రవహిస్తుంటాయో తెలియజేస్తూ ఉంటుంది. ఓ పాత్ర మనస్తత్వాన్ని వర్ణించడానికి ఈ పద్ధతి కథలో గాని నవలలో గాని ఎంతో అనుకూలమైనది. ప్రతిభావంతులైన రచయితలు తాము ఎన్నుకున్న వస్తువుకి తగిన శిల్ప పద్ధతిని ఎన్నుకోవటం వలన ఆ రచన హృద్యంగా ఉండటమే కాకుండా ఔచిత్యంగా కొనసాగి ఉత్తమ రచన అనిపించుకో గలుగుతుంది.చైతన్య స్రవంతి లో ఆలోచనా ధోరణి ప్రవహించేటప్పుడు కొన్నిసార్లు ఒక దానికి ఒకటి గొలుసుకట్టుగా కొనసాగుతుంది. మనిషి ఆలోచన అనేది కూడా ఎప్పుడూ ఒకే మార్గంలో ప్రవహించినట్లే ఏదో ఒక వస్తువును చూసినప్పుడు దాన్ని అనుసరించినా ఆలోచనలు, అనుభవాలు, స్మృతులు వరుసగా మన తెరమీద ముద్ర ముద్రలు గా పడుతూ, దృశ్యాలుగా కదులుతూ ఉంటాయి. ఒక దృశ్యాన్ని చూడటం ద్వారా ఒక మాట పలకడం ద్వారా దానికి లింకు ఉన్నట్లుగా స్మృతులు కదులుతూ ఉంటాయి.

## 4.13 ఎత్తుగడ ప్రారంభ వాక్యం:

నవలను ప్రారంభించడంలో కూడా శిల్పం ఉంటుంది. నవల చదవడానికి ఉత్సుకత కలిగించగలిగే ప్రారంభం కూడా ప్రాధాన్యత సంతరించుకుంటుంది. మనస్సులో ఏర్పరుచుకున్న ఇతివృత్తాన్ని ఆవిష్కరించే ప్రక్రియలో రచయిత మొట్టమొదట ఏ అంశాన్ని ఎత్తుకుంటాడో ఆ రచన (నవల లేక కథ)కు అదే ఎత్తుగడ కొంతమంది దీనిని సంభాషణతో గాని, వర్ణ తో గాని మొదలు పెడతారు. ఎలా

మొదలు పెట్టినా పాఠకుల్ని నవలలో కి లాక్కెళ్ళ కలిగేటట్లు ఉండడం ముఖ్యం లేకపోతే ఎంత మంచి కథ అయినా ప్రారంభ వాక్యం చూసి పక్కన పెట్టే ప్రమాదం ఉంది. కొంతమంది రచయితలు సూర్యోదయంతోనో, సూర్యాస్తమయంతోనో, హఠాత్తుగానో కథను ప్రారంభిస్తారు. ప్రారంభానికి తర్వాత ప్రయోగించే వ్యాఖ్యలకి మధ్య సంబంధం ఉండడం వలన నవల లోకి పాఠకుడు వెళ్లిపోతుంటాడు ఒక సన్నివేశంనో, దృశ్యానో, వాతావరణన్నో చెప్తూతూ కూడా నవలలు ప్రారంభించ వచ్చు. మా ఎర్ర ఓబన్న పల్లె నవలలో రచయిత నవలను ఇలా ప్రారంభిస్తారు. వాన పడక మూడేండ్లయే ఎర్రటి ఎండే గాని నాలుగు చినుకులు పడిన పాపానబొల ఎక్కడ కూలబడదమన్న కాలు నిలువదాయె గొడ్లకు నీళ్లు, మేత ఎట్లా బాయిలు అడుగంటినాయి వాగులు ఎండిపోయినాయి రచయిత వాతావరణం, ఆనాటి కరువు పరిస్థితులను ఎత్తుగడలో మనస్సు చురుక్కుమని ఇంకా ముందు ఏమి జరుగుతుందో, రచయిత ఏమి చెబుతాడో అనే ఆతృత పాఠకుడు ముందుకి వెళ్ళేటట్లు నవలను ప్రారంభించిన విధానం అద్భుతం.

## 4.14 కథ ముగింపు:

నవలకు ముగింపు అనేది ఉంటుందా అనే ప్రశ్నకు కూడా ఉండవచ్చు. ఒక నవల రాసినప్పుడు చెప్పినప్పుడు ఎక్కడ ఆపేస్తే  అది అర్థంగా ఉంది చెప్పదలచుకున్నది శ్రోతలకు చేరిపోతుంది. దాన్ని ముగింపుగా భావించవచ్చును అయితే దాన్ని మరలా కొనసాగించినట్లు కూడా ఉండవచ్చును. మా ఎర్ర ఓబన్న పల్లె నవలలో రచయిత ఈ కథ ఇంతటితో ముగియలేదు మా దుగ్గినపల్లోల్ల ఏడో తరం వాడు సారథి సినిమా అసిస్టెంట్ డైరెక్టర్ కదా మిగిలిన కథ వాడు చెబుతాడు అని పైన చెప్పినట్లు నవల ఇంతటితో అయిపోలేదు అని దీనికి కొనసాగింపుగా రెండో భాగం మా కుమారుడు విజయ సారథి లేక రచయిత మా ఎర్ర ఓబన్న పల్లె రెండో భాగం వస్తుంది అని పాఠకలోకానికి రచయిత భరోసా ఇచ్చారు.

## 4.15 నవల పేర్లు ఔచిత్యం:

ఏది దేనికి తగి ఉంటుందో దాన్ని తెలిపేది ఔచిత్యం  అంటారు. పేరులోనే ఉన్నది పెన్నిధి అన్నట్లు కొన్ని నవలా పేర్లను ఎప్పటికీ మర్చిపోలేనంత గొప్పగా

ఉంటాయి. ఉదా. అంటరాని వసంతం జి.కళ్యాణరావు,  పంచమం చిలుకూరి దేవపుత్ర, అంపశయ్య నవీన్ ఇవి మరిచిపోలేనివి మరువరానివి నవలలు. ఈ పేరుతోనే నవలలు, కథా కథనం పాఠక లోకంలో ఇమిడిపోయాయి.నవల పేరు వినగానే ఆ నవలలో గల ఇతివృత్తం, రచయిత వాతావరణం మొదలైనవన్నీ పాఠకుల్ని ఒక అనుభూతికి గురిచేస్తాయి. పేర్లను బట్టి పాఠకుడు ముందుగా అనుభూతి చెందుతాడు పేర్లను కొంతమంది రచయితలు పొడవుగా గానీ, పొట్టిగా గానీ పెట్టవచ్చును. కానీ అది  ఔచిత్యాని పాటించేటట్లు ఉంటే బాగుంటుంది. సాధారణంగా కథలో ఉండే ప్రధాన పాత్ర పేరే కథకు శీర్షికగా పెట్టుకోవడం గాని లేదా ముఖ్య సంఘటనను తెలిపెటట్లు నవలల్లో ఉండే నిగూడ భాగాన్ని చూచించేదిగా పెట్టుకోవడం పరస్పర విరుద్ధ భావాలు గల పదాలను జతపరిచి పెట్టుకోవడం జరుగుతుంది. కథను ఎన్నిక చేసుకుని కథ రాయడం గానీ కథా రాసిన తర్వాత పేరు పెట్టుకోవడం గాని జరుగుతూ ఉంటుంది. ఇలా పేరు పెట్టిన అది బావర్జితంగా ఉన్నప్పుడే ఆ నవల రమణీయంగా ఉంటుంది.

## 4.16 ప్రధాన పాత్రలను బట్టే పేర్లు:

పేరు చూడగానే వీటి ప్రత్యేకత ఏమిటి అనే ప్రశ్న పాఠకునిలో మొదలవుతుంది . మా ఎర్ర ఓబన్న పల్లె నవలలోని ప్రధాన పాత్రను బట్టి ఆ పేరు నవలకు నామకరణం చేయడం జరిగింది.(పుట పుట. 14) లో సింగమ్మ చేటలో గింజలు పోసింద్రు ఆమె ముక్కోటి దేవతలను కోలిసింది, తలిసింది ఒరే నర్సిరెడ్డి ఆడ మాదిగ ఎర్ర బాబి గాడిపేరు ఫలం బాగుంది రా  అని అమ్మ ఒంట్లోకి వచ్చి చెప్పింది. అప్పటి నుండి ఆ ఊరికి ఎర్ర ఓబన్న పల్లె అని పిలవసాగారు. కనుక కథ ప్రధాన పాత్రధారి ఎర్ర ఓబయ్య కనుక ఆ పాత్రను బట్టి ఏ ఊరు ఏర్పడింది కనుక నవల పేరు శీర్షిక కూడా ఆ ప్రధాన పాత్రలను బట్టి రచయిత ఆ నవలకు మా ఎర్ర ఓబన్న పల్లె పేరు అని పెట్టడం జరిగింది.

## 4.17 ముఖ్య సంఘటన బట్టి పేరు:

పేరు పెట్టడం వలన వల్ల చదవాలనే ఆసక్తి రేకెత్తిస్తోంది భగవంతుడు పిల్లల్ని ఇవ్వకపోయినా మనసుని ఇచ్చాడు కదా పిల్లల ఆటలు వాళ్ళ నవ్వులు చూస్తుంటే

పాపల బుగ్గలమీద కన్నీళ్లు చూస్తే వాళ్లను గుండెలకు హత్తుకోవాలని అనిపిస్తుంది నీకు నేను ఉన్నాను రా కన్నా చీ చీ ఏడవకు కూడదు అనాలనిపిస్తుంది. కానీ ఎవరికీ ఎవరు? అట్లాగా చేస్తే తల్లులందరూ తనని విడ్డూరంగా చూడరు?

## 4.18 భాషా శైలి:

నవలలు కానీ కథలు కానీ మౌఖికమైనవి, లిఖితమైననవి అనే రెండు రకాలుగా చెప్పవచ్చును. వీటిలో లిఖితమైన నవలకు లిపి కావాలి అది లిపి రూపంలో రాసినప్పుడు నవలా ఏదో ఒక భాషకు చెందినది అవుతుంది. ఆంగ్ల నవల, రష్యన్ నవల హిందీ నవల, బెంగాలీ నవల, తెలుగు నవల అనేది భాషను బట్టి చెప్పేది అవుతుంది. నవలల్లో భాషను పరిశీలించినప్పుడు ప్రధానంగా రెండు కోణాల్లో అధ్యయనం చేయవలసి ఉంటుంది. 1)భాష ప్రయోగము వ్యాకరణ అంశాలు,2)భాష ప్రయోగము సామాజిక దృక్పథం. మా ఎర్ర ఓబన్న పల్లె నవలలో పై వాటిని సమన్వయ పరిచే ముందు భాషల నిర్వచనం లక్షణాలను సంక్షిప్తంగా తెలుసుకోవడం మంచిది.మన అభిప్రాయాలు మరొకరితో చెప్పుకోవటానికైనా వినడానికైనా అనేక మార్గాలు ఉన్న నవలకు భాషే బలమైన సాధనం. ఒకరి భావాల్ని మరొకరికి వ్యక్తం చేసుకోవడం శాశ్వతంగా వాటిని మళ్ళీ మళ్ళీ వ్యక్త పరుచుకోవడానికి లిపి ద్వారానే వీలవుతుంది. భాష అంటే ఏమిటో Black & Trager నిర్వచనాన్ని భాషాశాస్త్రవేత్తలు ప్రామాణికంగా భావిస్తున్నారు.

ఒక మానవ సమాజానికి కలిసి మెలగడానికి ఉపయోగించే నిర్వ్యాజ్య,వాక్స్ సంకేతాల ప్రక్రియ భాష .ఈ లక్షణాలు గల భాషను ప్రయోగించుకోవటానికి ఒక వ్యవస్థ అవసరం. లక్ష్య నుంచి లక్ష్యం ఏర్పడటం అంటే అదే అలా ఏర్పడినవే వ్యాకరణ సూత్రాలు. ఈ సూత్రాలను అనుసరించి ప్రయోగించడం వలన ఆ భాషను అభ్యసించిన వాళ్ళు అంతా ఒకే రీతిలో అర్థం చేసుకోగలుగుతారు. అంటే సౌలభ్యం కోసం లక్షణాలన్నింటినీ ఏర్పరుచుకున్నారు అని అర్థమవుతుంది. తెలుగుభాషకు చాలా రకాల వ్యాకరణాలు ఏర్పడ్డాయి వాటిని లాక్షణికులు ప్రాచీన ఆధునిక వ్యాకరణ సూత్రాలు గా చెబుతున్నారు . కర్త కర్మ క్రియ వరుసలో తెలుగు భాష వాక్యాలు ఉండడం సర్వసాధారణం కానీ అలా ఉండాలినీ కూడా లేదు అవి కొన్నిసార్లు వాక్యంలో కనిపించకపోయినా అంతకుముందు ప్రయోగించిన వాక్యాన్ని బట్టి

సందర్భాన్ని బట్టి పూర్తి అర్థంని ఇస్తూ ఉంటాయి.కర్త కర్మ క్రియ ఎక్కడ ఉండాలి విభక్తులు ప్రత్యామ్నాయాలు ఎక్కడ ఉండాలి ఏ కాలానికి ఏ ప్రక్రియ వాడాలి ఏ లింగాన్ని వాడాలి మొదలైన విషయాలన్నీ భాషా ప్రయోగ వ్యాకరణాల దృక్పథంలో అధ్యయనం చేయవలసిన విషయాలు భాషా శాస్త్రవేత్తలు భాష ప్రయోగాన్ని వాడుకను బట్టి ప్రామాణిక భాష,

భాష అనేది మన సౌకర్యం కోసం ఏర్పడిందని గుర్తించి జీవద్భాషగా కొనసాగినపుడు మార్పులు చేర్పులు జరుగుతూ ఉంటాయి. ఏదో నిర్ణయించిన కొన్ని విషయాలు సూత్రాలు మాత్రమే సరిపోవని జాతి, మత, కుల ప్రాంతాలను బట్టి భాష ప్రయోగం మారుతోందని దాన్ని అనుసరించి ఎప్పటికప్పుడు భాష నిర్మాణ పద్ధతులను గుర్తించాలని భావించేది సామాజిక భాషా దృక్పథం.దీనితోనే అర్థవివరణ నియమాల వల్ల భాష మారే  స్థితిని తెలుసుకోవడం కూడా జరుగుతుంది.socio linguistics ఎక్కువగా ఈ దిశగా అధ్యయనం చేస్తోంది.భాషా శాస్త్రవేత్తలు భాష ప్రయోగాన్ని వాడుకను బట్టి ప్రామాణిక భాష, మాండలిక భాష అనే విభజనను కూడా చేశారు. తెలుగు లో అధిక సంఖ్యాకులు మాట్లాడే గ్రంథస్తమైన మధ్య మాండలిక భాషను ప్రామాణిక భాషగా గుర్తించారు. తెలుగు భాషను  మాండలిక విభజన చేసి ఉత్తర, దక్షిణ, కళింగ, మధ్య అని పేర్లు పెట్టారు. ఆంధ్రప్రదేశ్లో ఎక్కువగా వాడుకలో ఉన్న భాష మధ్య మాండలికంగా పరిశోధనల వలన తెలియడం వలన దాన్ని ప్రామాణిక భాషగా గుర్తిస్తున్నారు. ఇందులో చెప్పొచ్చేదేమిటంటే మా ఎర్రఓబన్నపల్లె నవల ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత మాండలికాన్ని రచయిత వాడటం జరిగింది. ఇది చదువుకోని వాళ్ళు చదువుకున్న వాళ్ళు అనే భేదం లేకుండా పశ్చిమ ప్రకాశం ప్రజలు విరివిగా వాడే మాండలికాన్ని రచయిత రికార్డు చేశారు.భాషా పరిశీలన చేయడం అంటే ధ్వనులు,వర్ణాలు, సంధి, క్రియ, వాక్యం, లింగం, విభక్తి ప్రత్యయాలు మొదలైన వాటిన్నింటినీ సవివరంగా పరిశీలించవలసి ఉంటుంది. అయితే దీనికి ప్రత్యేక పరిశీలన అవసరం అవుతుంది కానీ కొన్ని విశేషాలను మాత్రం ప్రస్తుతం ఈ పరిశోధనలో పరిశీలించడం జరిగింది దీనివలన మా ఎర్ర ఓబన్న పల్లె నవల భాషా దృక్పథం పట్ల ఒక అవగాహనకు అవకాశం ఉంటుంది.

## 4.19 ఎర్ర ఓబన్న పల్లె నవల–భాష:

ఎర్ర ఓబన్న పల్లె నవల రెండు వందల సంవత్సరాల పూర్వం నుండి స్వాతంత్ర్యం వచ్చిన దాకా నడిచింది.అప్పటికే ఆంగ్లం వల్ల, అరబిక్ వల్ల, సంస్కృతం వల్ల, తెలుగు భాష తన వైభవం కోల్పోయింది.కాలానుగుణంగా సమాజం సాంస్కృతిక మార్పులు జరుగుతున్న క్రమంలో భాషలో కూడా మార్పులు వస్తుంటాయి.ఇక్కడ ఇంకో విషయం కూడా చెప్పాల్సి ఉంది ఓకే ఊరిలో ఊరి భాష, వాడ భాష వేరువేరుగా ఉంటాయి.ఎప్పుడో పని పాటలు అప్పుడు నాటులు, కల్లాలు అప్పుడు ఊరువాడ జనం కలుస్తారు. వీరి ఆహారపు అలవాట్లు ఊరి ఆహారపు అలవాట్లు భిన్నంగా ఉంటాయి.వస నెయ్యి,కరుగులు, ఇచ్చుర, పుట్టి కిచ్చారాబాలికలు,వజ్రకాయం,గోరోజనం, పిచ్చు ఈ రకం ఎరడు బొక్కల గడ్డ, హరికలాంతరు, పెద్ద లైట్, అమ్మి, జేజయ్య, పిల్లోడు నెలపొయ్యిలు, ఊల్లెట, ఆ కదురు, చుట్టుకుదురు దిగుడుకర్ర, దువ్వ,దొంతి కుండలు,గరిసెలుఈరావాలు దంటిగుంటక ఇలా అనేక అచ్చ తెలుగు పదాలు మనం చూడవచ్చు.

ఒక ఆంధ్ర రాష్ట్రంలోనే  రాయలసీమ, కోస్తా, శ్రీకాకుళం ఈ మూడు ప్రాంతాల్లో మూడు రకాలైన యాస ఉంది.అట్లనే ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంత యాస వేరుగా ఉంటుంది. ఆయాసనే  ఈ మా ఎర్ర ఓబన్న పల్లె నవలకు వాడారు రచయిత.ఇది పక్కా జానపద శైలి.ప్రపంచంలోని అన్ని భాషలకు మూలం మాతృక జానపదమే.  జానపదంలో నుండి అనేక భాషలు పుట్టుకొచ్చాయి. ఇప్పుడు ప్రపంచ అభివృద్ధి చెందింది.అభివృద్ధి అంటే ఒక రకంగా విధ్వంసం అని కూడా అంటారు రచయిత. బావి నీళ్లు కుండలో పోసుకొని చల్లగా తాగే గ్రామంలో ఫ్రిడ్జ్లు వచ్చాయి. కుండ స్థానాన్ని ఫ్రిడ్జ్ ఆక్రమించింది. కుండ అనే పదం అదృశ్యమై ఫ్రిడ్జ్ మాత్రమే ప్రజలలో ఉంటుంది. ఈ సాంప్రదాయం పల్లెలకు కూడా పాకింది సాంకేతికత అభివృద్ధి చెందే కొద్దీ జానపదం మరుగునపడి ఇంటర్నెట్భాష ప్రజలనోళ్ళలోకి ప్రవేశిస్తుంది.ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో కూడా రచయిత తన దైన శైలిలో ఎర్ర ఓబన్న పల్లె నవలలో వీలైనంత వరకు ఎక్కడా పట్టు తప్పకుండా పక్కా దళిత  ఈస్త టిక్స్ వాడి దళిత నుడికారాన్ని నవలలో ఎక్కడా పట్టు తప్పకుండా నవలను నడిపించిన తీరు అద్భుతం.

## 4.20 కవితాత్మక భాష

మా ఎర్ర ఓబన్న పల్లె నవలలో కవిత్వ భాష అంతగా కనిపించక పోయినానప్పటికీ, అతి సామాన్యులు మాట్లాడుకునే అతి సుందరమైన భాష యొక్క గొప్పతనం కనిపిస్తుంది. వస్తువును బట్టి చెప్పే విధానాన్ని బట్టి దాన్ని వాడుకోవడంలో రచయిత నైపుణ్యం దాగి ఉంది రసాత్మకమైన వాక్య మల్ల కావ్యమే అంటారు కదా నవలలో అలాంటి వాక్యాలు ఉండొచ్చు ఉండకపోవచ్చు ను ప్రముఖ కథా నవలా రచయిత రచనలు అతి సామాన్యమైన సున్నితమైన భాష వాడడం వలన అవి సామాన్య పాఠకులు ఆయన రచనలను సొంతం చేసుకున్నారు.నిత్య జీవితానికి సంబంధించిన విషయాలు గద్య భాష కన్నా మరొకటి అనవసరం. ప్రేమ, వియోగం, త్యాగం, సౌందర్యం, విషాదం, ధైర్యం, ఆనందం ఇలాంటి భావాలను వెల్లడించడానికి మామూలు గద్యభాగం సరిపోతుంది.అది కవిత్వ భాషే అయినప్పుడు దాన్ని నవలలో పరిహసించవలసిన అవసరంలేదు. కవితా భావాలు ఎక్కువగా ఉన్న నవలలు కావ్య గౌరవానికీ నోచుకుంటాయి అని చెప్పడం అతిశయోక్తి కాదు అని నవలల్లో కవిత్వ భాష ప్రయోగించటంలో గల ఉన్న ఔనత్యాన్ని విమర్శకులు వివరించారు. దీన్నిబట్టి నవలలో కూడా కవిత్వ భాష వాడవచ్చునని స్పష్టమవుతోంది. అది నవల నిర్మాణ రంగంలో ఒక అంగం అని తెలుస్తోంది. తిక్క మా ఎర్ర ఓబన్న పల్లె నవలలో కవిత్వ భాషను ఎక్కడ సమన్వయించినట్లుగా కనబడదు.

శిల్పం అనేది కథకు వస్తువులోను నవల ప్రారంభం నుంచి ముగింపు వరకు అన్ని అంశాలలోను ఉంటుంది.నవల నవలా లక్షణాలను చెప్పడం కూడా శిల్పగత అంశాలను కలిపి చెప్తుంటారు విమర్శకులు.శిల్పం అనే పారిభాషిక కవచం నిగూడమైన అర్థాన్ని కలిగి ఉంటుందని నవలలో శిల్పం ఎలా ఉంటుందో పరిశీలిస్తూనే ఎర్ర ఓబన్న పల్లె నవలలో శిల్పగత అంశాలు ఎలా నిరూపించబడ్డాయో ఇంత వరకు పరిశీలించడం జరిగింది.మనిషి మనిషికి ఉన్న అవయవాలను విడి విడిగా చూసినట్లు నవలలో ఉండే అంశాలను, అంగాలను అంగాలను కూడా విడి విడిగా పరిశీలించినట్లైతే దాని వల్ల ప్రయోజనం ఏమిటనిపిస్తుంది.వేటికి వాటికి గల అవసరాన్ని వివరించగలిగితేనే వాటి సార్థకత తెలుస్తుంది.అవయవాలన్నీ అవయవాలన్నీ లేకపోతే మనిషి లేనట్లే నవలలో కనిపించే వివిధ అంగాలు

లేకపోయినా నవలా అనేది ఉండదు. శిల్పాగత అంశాన్నిబట్టే ఆ రచన సాహిత్యం అవుతుందో లేదో కూడా నిర్ణయించబడుతుంది. అందుచేత అందుచేత సుదీర్ఘమైనప్పటికి వివరంగా వీటిని పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలన వలన మా ఎర్ర ఓబన్న పల్లె నవల శిల్ప ఔనత్యాన్ని చాటించారని తెలుస్తుంది.అయితే మా ఎర్ర ఓబన్న పల్లె నవలలో ఎక్కువగా ప్రకాశం పశ్చిమ ప్రాంత మాండలికం వాడి భాషకి సజీవత కలిపించారు.అరవైయవ పేజీ వరకు ప్రకాశం మాండలికం తరువాత రచయితే పాత్రధారి కాబట్టీ కథ చెప్పే శైలిలో కొద్దిగా మార్పు వచ్చింది.కథ నడిచేకొద్ది ప్రకాశం పశ్చిమ ప్రాంతం నుండి తూర్పుగోదావరి జిల్లాకు పయనించి కొంతవరకు ఆ రచయిత ఆ నుడికారం వాడినట్లు అర్దం అవుతుంది.

## 4.21 జాతీయాలు

ఒక జాతికి సంబంధించిన విశిష్టమైన పలుకుబడి జాతీయం ప్రతి భాషలోనూ జాతీయాలకు ప్రత్యేక స్థానం ఉంది ఏ భాష వ్యవహర్త అయినా ఆ భాషలోని జాతీయాలను ఒంట పట్టించుకుని సమయానుకూలంగా ప్రయోగించి నప్పుడే ఆ భాషలో రాణిస్తాడు జాతీయానికి చమత్కారం నుడికారం నుడికట్టు పలుకుబడి భాషీయం అనే పర్యాయ పదాలున్నాయి ఆంగ్లంలో Idiom హిందీలో ముహావర్ కన్ఇడియమ్ పడెనుడి సమానార్థకాలు.మహినున్నది యున్నట్లు మాటల తేటల్ బహుళంబుగా చెప్పిన మహితోక్తియే జాతీయమయ్యే అని రామరాజ భూషణుడు అన్నాడు సమాజ స్వభావంలోని విలక్షణతకు జాతీయాలు ప్రతిబింబాలు వాటిని తిరిగి ప్రయోగించడం భాషాభిమానానికి నిదర్శనం అని బూదరాజు రాధాకృష్ణ అన్నారు.

నిత్య వ్యవహారంలో ఒక భావాన్ని కొత్త పదాలతో లేక కొత్త పదాల కలయికతో విశిష్టంగా వ్యక్తం చేస్తాడు అదే తర్వాత భాషలో నిలదొక్కుకొని ప్రజల్లో వ్యాపిస్తుంది. జాతీయాల పుట్టుకకు మూలం ఇదే విశిష్టార్థంలో వాడిన పదంగాని పదబంధంగాని ఆ నోటా ఈ నోటా పడి భాషలో ప్రాచుర్యం పొంది ఉమ్మడి సొత్తుగా మారినప్పుడే జాతీయంగా నిలుస్తుంది ఈ నిర్వచనాలను బట్టి ప్రత్యేకార్థబోదకాలయిన పదాలను కూడా జాతీయాలనవచ్చు.ఈ జాతీయాలు అనేక విధాలుగా ఏర్పడతాయి. కాలక్రమంలో కొన్ని వ్యవహారంలో నుంచి జారిపోతుంటే మరికొన్ని కొత్తవి వస్తూ వుంటాయి.అవి శరీర అవయవాలను పరిసరాలను ఆచారవ్యవహారాలను పురాణ

కథలను జనశృతిగా చెప్పుకునే కథలను అతిశయోక్తులను విశ్వాసాలను అనుభవాన్ని ఆధారంగా చేసుకుని భాషలో ఏర్పడుతుంటాయి. జాతీయాలు భావతీవ్రతను అల్పాక్షరాల్లో అనల్పార్థాన్ని తెలియజేస్తాయి ఈ దృష్టితో మా ఎర్ర ఓబన్నపల్లె నవలలోని జాతీయాలను సందర్భానుసారంగా హృద్యంగా రాయడంతో నవల విశిష్టత పెరిగిందని చెప్పవచ్చు.మా ఎర్ర ఓబన్న పల్లె నవలలోని జాతీయాలను ఇక్కడ పరిశీలించడం జరిగింది.

కాలుగాలిన పిల్లిలా 9

మింట పెట్టిన దీపం11

పొట్ట తిప్పలు16

ముక్కున వేలేసుకున్నారు17

వల్లమాలిన ప్రేమ18

నాటు వైద్యం నల్లేరు18

కడుపాత్రం 18

నీళ్లు ఉగపట్టిందు21

చింతనిప్పుల్లా 23

కళ్ళల్లో వత్తులు వేసుకుని 42

నోటిమెతకోడు 44

ముక్కు మీద వేలుసుకున్నారు45

ఒంటికాలిమీద 46

వెన్నతో పెట్టిన విద్య49

చెవులు కోసుకుంటూ చెప్పారు 51

ఏకకంఠంతో 56

నడుంబిగించి58

అగ్గి బుగ్గైందు 64

సందట్లో సడేమియా66

నీళ్లు నమలడం76

పూసగుచ్చినట్లు 78

కంటికి రెప్పలా80

చురుకైన పాత్ర 86

ఇంటికి కంపకొట్టడం 41

కష్టాల్లో కష్టం95

నరాలు ఉగ్గబట్టి45

నమ్మ బలకడం63

మీసాలు మొలిసినయ64

పిడుగు పడ్డట్టు

నిలువుదోపిడి

కడుపుమంట

## 4.22 సామెతలు :

సామెత ను ఆంగ్లంలో ప్రో వర్బ్ అంటారు దృష్టాంతం అర్థంలో హంగేరి భాషలో అని అరబ్బీ భాషలో మతం అని సామెతకు పేర్లున్నాయి.సామెతను సంస్కృతంలో సూక్తి అంటారు తమిళంలో పలిమొళి పాత మాట అని కన్నడంలో గాదె లేక నానుడి అంటారు.ఈ సామెత అనే మాట సామ్యత నుంచి వచ్చింది సహజ సంక్షిప్తతో పాటు సత్రున దూసుకువచ్చే సూటిదనం లాంటివి ముఖ్య లక్షణాలు.

సునిశిత హాస్యం,వ్యంగ్యోక్తి వైభవం లోకానుభవసారం విమర్శనా వైశిష్ట్యం రంగరించుకున్న సామెత అల్పాక్షరాల్లో అనల్పార్థాన్ని నిక్షిప్తం చేసుకొన్న ప్రజాసూక్తం అని అంటారు సి.వేదవతి.అలా సామెత ప్రజా సూక్తం ప్రజా ప్రోక్తం ప్రజల కోసం ప్రజల భాషలో ప్రజల చేత చెప్పబడింది.

సంభాషణలో మనం చెప్పే విషయాన్ని స్పష్టం చేయడానికి ఆ విషయాన్ని పోలిన మరో విషయం చెప్తాం.అదే సామెత.చెప్పదలచుకున్న భావాన్ని సంక్షిప్తంగా సూటిగా సోదర మనసుకు హత్తుకునేటట్లు చెప్పడంలో సామెతకు సాటి అయినది మరొకటి లేదు.సో తన అభిప్రాయాన్ని ఖండించడానికి గాని బలపరచడానికి గాని వ్యక్తి సామెతల ఉపయోగించవచ్చు.అని డా.పి నరసింహా రెడ్డి చెప్పడం గమనించవచ్చు దాంతో పాటు సామెత లేని మాట ఆమెత లేని ఇల్లు సామెత లేని మాటవిందులేని ఇల్లు లాంటిది అన్నారు

గొడ్డొచ్చినేల బిడ్డొచ్చినయాల 10

నోటిమీద నోరుపెట్టి వాపోయారు 15

కూలి కుండకు రాదు రంకు పన్నుకు రాదు 15

గొర్రె పండుకొన్న కాడ బొచ్చేంత రాలి పోవడం లేదు 16

ఒంటి మీద పడ్డ దెబ్బ ఏట్లో పడ్డ నీళ్లు మళ్లీ వస్తాయా 18

ఊరిని నమ్ముకొని బతకమంటే అమ్ముకొని బతుకుతంటాడు 18

చూసి రారా అంటే కాల్చివస్తారు 25

నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది 27

బతుకుపాయే పొట్టేలు బతుకపాయె 27

కుడి చేయి ఎడమ చేయి భేదం 30

దేశమంతా తిరిగి వచ్చినంక దింపుడు కళ్లెం ఆశ 51

అబ్బ సాలైనోడైతే కదా బిడ్డ సాలైనోడు అయ్యేది 57

పొట్ట కోసం ఎన్ని తిప్పలు అయినా పడాలి73

అమ్ముకొని తింటే కొండయినా తరిగిపోతది87

దెబ్బ పడిన తరువాత తడిమి చూసుకుంటే ఏమి లాభం87

మన బంగారం మంచిదైతే కొట్టువాన్ని ఏమంటాం88

చేతిలో చిల్లి గవ్వ లేదు11

దున్నేవాడిదే భూమి58

ఎద్దుల ఉన్నాడు తేలు మంత్రం తెలియదా35

జుట్లు జుట్లు ముడేసి తన్నుకునే కాడికి వచ్చింది46

నాలుక రుచులు కోరుతుంది నమ్మకం వమ్ము కాలేదు65

కర్ర పోయి గొడ్డలిలో దూరింది.88

## 4.23 జంట పదాలు:

రెండు పదాలు కలిసి ఒక భావాన్ని బలంగా నొక్కి చెప్పేవి జంట పదాలు జంట పదాలు పాఠకుని మనసును ఆకట్టుకోవడానికి విషయ అవగాహనకు చక్కగా తోడ్పడతాయి వీటిని ఉపయోగించి చేసే వాక్య ప్రయోగం విశిష్టార్థాన్నిచ్చి అవగాహన కలిగిస్తుంది.మా ఎర్ర ఓబన్న పల్లె నవలలో సందర్భానుసారంగా జంట పదాలు ప్రయోగించడం జరిగింది.అవి:

పురుగు పుట్ర

అడపాదడపా

ముసలి ముతక

పనీపాట

పొలం పుట్రా

ఇల్లు వాకిలి

తోడునీడ

పదో పరకో

కూలో నాలో

మందు మాకు

సుఖశాంతులు

ఆలనాపాలన

ఆదరాబాదరా

పిల్ల జెల్లా

పాటో పద్యమో

తృణమో ఫణమో

అటు ఇటు

వాగులు వంకలు

ఆకో వక్కో

చావు బతుకు

ఇయ్యాల రేపు

గొడ్డు గోదా

ఎలుగు బొలుగు

పిల్ల పిల్లోడు

కత్తులు కర్రలు

బడి గుడి

చెప్పో చేరో

కష్టాలు నష్టాలు

ఏతావాతా

తప్పయినా ఒప్పయినా

అత్తమామలు

బావ బామ్మర్దులు

పెద్ద చిన్న

ఆడ మగ

ఉలుకూ పలుకు

గెలుపు ఓటములు

బంధుమిత్రులు

రెక్కల్లో పక్కలో

ఇంటి పని వంట పని

అన్నదమ్ములు

చిన్నాచితకా

రూపాయ పాపాయ

ఎడమొహం పెడమొహం

తాడు తలుగు

తల్లి బిడ్డలు

మజ్జిగో పెరుగో

వెన్నో నెయ్యి

కూరగాయలు

అప్పోసప్పో

చెట్టు చేమ

మంచి చెడు

## 4.24 ధ్వన్యనుకరణ పదాలు :

పెద్ద పెద్ద

దుబ్బులు దుబ్బులుగా

ముసిముసి

తాగి తాగి

గబగబా

కథలుకథలుగా

పరుగెత్తి పరుగెత్తి

పరుగుపరుగున

గుసగుస

నవ్వి నవ్వి

నెల నెల

చిన్న చిన్న

నిలబడి నిలబడి

తుప్పర తుప్పర

దగదగ

మనిషి మనిషి

విడి విడి

రండి రండి

తూములు తూములు

చూసింది చూసింది

కుప్పలు కుప్పలుగా

కాసీ కాసీ

నంగినంగి

పెళపెళ

వస్తా వస్తా

గల గల

చేయి చేయి

గూచ్ గూచ్

## 4.25 అన్యదేశ్యాలు:

జీవద్భాషకు ఆదాన ప్రదానాలు సర్వసాధారణం.ఈ ధోరణి జీవద్భాషకు పరిపుష్టినిస్తుంది.అందుకే భాషను ప్రవాహంతో పోలుస్తారు ఎందుకంటే చిన్న చిన్న కాలువలు వచ్చి ప్రవాహంలో కలిసినట్టు వివిధ కారణాల చేత అన్య భాషా పదాలు భాషలో చోటుచేసుకుంటాయి. మా ఎర్ర ఓబన్నపల్లె నవలలో ఉపయోగించిన అన్యభాషా పదాలను పరిశీలిద్దాం.

భాషలో సహజసిద్ధంగా ఉన్న పదాలను దేశీయులు అని,ఇతర భాషల నుంచి వచ్చిన పదాలను అన్యదేశ్యాలు అని అంటారు.అన్యదేశ పదాలను ఎరువు పదాలు ప్రాతిదేయ పదాలు అని కూడా అంటారు.ఒక భాష పదాలను ఎరువు తెచ్చుకుంటే ఆధారాలు అని,మరో భాషకు ఇస్తే ప్రధానాలు అని అంటారు.జీవన్ భాషకు ఆదాన ప్రదానాలు సర్వసాధారణం.ఈ ధోరణి జీవద్భాష kopari పుష్టినిస్తుంది.వివిధ

కారణాల చేత అన్యభాషా పదాలు భాషలో చేరుతూ ఉంటాయి.మా ఎర్ర ఓబన్న పల్లె నవలలోని అన్యదేశ పదాలను పరిశీలిద్దాం.

## 4.26 ఆంగ్ల పదాలు:

మనియార్డరు లేబర్ పార్టీ.నోటిఫికేషన్ కేసు రిపోర్టు కానిస్టేబుల్ బోను జడ్జి స్టేజి లైట్లు లారీ డ్రైవర్ క్లీనర్ లాకప్ వ్యాన్ పార్సిల్ మీటింగ్ కమిటీ ఎస్టేట్ గ్లాసు పోస్టుమార్టం ప్రాజెక్ట్ సర్టిఫికేట్ అటెండర్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ కాల్ లెటర్ సెలెక్ట్ డివిజన్ అసోసియేషన్ డాక్టర్లు ఇంజనీర్లు స్కూలు ఎలక్ట్రికల్ యార్డ్ వాచ్ మెన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాలేజ్ బస్సు పర్మనెంట్ హాస్టల్ బిల్డింగ్ టేబుల్ వార్డెన్ నోట్ బుక్స్ పెన్సిల్ కిచెన్ కాంపౌండ్ హోటల్ టైలర్ డిసిప్లేన్ పనిష్మెంట్ ఫ్యాక్టరీ డిశ్చార్జ్ రైల్వే స్టేషన్ లాడ్జి కౌంటర్ మేనేజర్ కస్టమర్ స్టడీ సర్కిల్

## 4.27 హిందుస్తానీ పదాలు:

బేరం దళారి బజారు రసీదు  తర్జుమా తుపాకీ దర్బారు  హామీ ఫిర్యాదు సిక్స్ హాజరు కౌలు గుమస్తా నౌకలు ఖర్చు ఖరారు ఫీజు బందోబస్తు కబురు దుకాణం జారీ హంగామా తమాషా హుషారు బయానా చమడ.

**మరాఠీ పదాలు:** తావీజు పంతులు కిరాయి లోట.

**పోర్చుగీసు పదాలు**: మిరప వేరుశనగ అల్మారా ఇస్త్రీ గిడ్డంగి.

**సంస్కృత పదాలు:** రక్షణ  పంపిణీ హత్య ఉత్తర్వు.

**తమిళ పదాలు**: సాంబారు ఇడ్లీ

సాదృశ్యం అంటే చక్కని పోలికలు చెప్పడం పురానాది ప్రక్రియల్లో దీనినే అలంకారం అంటారు.కథానిక నవల వంటి ఆధునిక ప్రక్రియలలో కూడా అలంకారాలు ప్రయోగించడం ద్వారా రచయిత చెప్పదలచుకున్న భావాన్ని సూటిగా పాఠకుని మనోఫలకంపై ముద్రించే లా చెప్పడానికి సాదృశ్యం ఉపయోగిస్తుంటారు. అవి అలంకారాల కు ఏమాత్రం తీసిపోవు.ఇవి నవలకు ఔచిత్యాన్ని పెంపొందిస్తాయి మాయల obanapalli నవలలో ప్రయోగించిన కొన్ని సాదృశ్యాలను ఇక్కడ గమనించవచ్చు

ఉదయించే సూర్యుడు ఆమె నోట్లో నుండే వస్తుందా అన్నట్టుంది 14

ఓబడి కోడలు ముత్యం లాగుంది 21

పెద్దాయన పోవడంతో పొద్దు పొడిచి గూకినట్లయింది21

మేఘాలు ఘర్షణలో వచ్చిన పెద్ద మెరుపులో కాగడాల వెలుతురుకె ేకత్తి తలుక్కున మెరిసింది23

కురేషు ఊరికో ఒక దీపంలా ఉండేవాడు 29

నోటిమాటే అక్కడ వేదవాక్కు31

తెల్ల అంగి లేసుకొని దేవతలు ఉన్నట్లు ఉన్నారంట 33

బిడ్డ రోదన మిన్నంటింది 34

బాల నర్స్ ఎర్రని విగ్రహం ఉంగరాల గిరజాల జుట్టు వంటి మీద చొక్కా లేకుండా పిలిస్తే పలికే గర్జించే సింహంలా ఉన్నాడు 35

బాల నర్సయ్య కొయ్యలా మారిపోయాడు36

పెద్ద లైట్ల కాంతి లో పెళ్ళికూతురు మబ్బు చాటున దాక్కున్న నెలవంకల ఉంది 40

ప్రళయ భీకరంగా ఉరుము తలుక్కున మెరిసింది 49

జేజియ్య సౌలన్న ముఖాల్లో వెయ్యి సూర్యుల వెలుగు ప్రభవించింది 81

నీవు నడుస్తున్నప్పుడు అమృతం నిండిన పాత్ర ఒలికి పోతుందేమో అన్నట్టు ఉంది నీ అందం 99.

## 4.28 వర్ణనలు:

కథలోనైనా, కవిత్వంలోనైనా, నవలలోనైనా అవసరమైనంత మేరకు ఔచిత్యం అంత గా ఉన్నప్పుడే వర్ణనకు సొగసు కలుగుతుంది. ఆ వర్ణన విడిగా తీసి కలిపినట్లుగా కాకుండా నవలకు వర్ణించిన విషయానికి మధ్య సంబంధం ఉంటేనే ఆ వర్ణనకు సార్థకత చేకూరుతుంది. మా ఎర్ర ఓబన్నపల్లె నవలలో అక్కడక్కడ కొన్ని వర్ణాల చేశారు. కొన్నిసార్లు అవి నవలను నవలలు నుండి విడిగా చూడవలసినవి

కానట్లు చక్కగా అమరి పోవటం వర్ణనల వలన పాఠకుడు నవలను మరచిపోకుండా చేయగలిగే అవకాశం ఉంటుంది.(పుట .14) అమె ఎర్రటి జాడైనా మనిషి నోటితో వక్కాకు నమిలి ఉదయించే సూర్యుడు ఆమె నోటినుండి వస్తుందా అన్నట్లు ఉంది ఆమె నోరు.మా ఎర్ర ఓబన్న పల్లె నవలలో వర్ణనలు తక్కువగా చేసినప్పటికీ సందర్భసహితంగా సందర్భోచితంగా ఔచిత్య భరితంగా నవలకు సమన్వయాన్ని కలిగేటట్లు చేయడం ఈ రచయిత నైపుణ్యానికి నిదర్శనంగా కనిపిస్తుంది.

# ముగింపు

నవలాకారుడు, వ్యాసకర్తగా తనకంటూ సాహిత్యరంగంలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న కవి, రచయిత దుగ్గినపల్లి ఎజ్రా శాస్త్రి గారు. ఈయన రాసిన ***మా ఎర్ర ఓబన్నపల్లె*** నవలను వస్తువు, శిల్పాలను నా పరిశోధన పరిధి మేరకు విశ్లేషించే ప్రయత్నం చేశాను. ఈ నవలలో ముఖ్యంగా తెలుగు ప్రాంతంలో జరుగుతున్న సామాజిక ఉద్యమాల స్థితిగతులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎలెక్స్ హేలీ రాసిన ***ఏడు తరాలు*** నవలను తలపించేలా ఎజ్రాశాస్త్రికి సంబందించిన ఏడుతరాల చరిత్రను రికార్డు చేసిన నవల ఇది. ఈ ఏడు తరాల్లో వచ్చే మార్పులు ఆచార వ్యవహారాల్లో ఉండే వ్యత్యాసాలు మనకు కన్పిస్తాయి.

ప్రకాశం జిల్లాకు సంబంచిన స్థానిక చరిత్రను తెలుపుతూనే మాదిగల జీవన విధానాన్ని కళ్ళకు కట్టినట్లు ఈ నవలలో తెలిపారు. ఈ నవలతో నా పరిశోధన పరిధి మేరకు కొన్ని అంశాలను మాత్రమే ప్రసాదించడం జరిగింది. కానీ భావి పరిశోధకులు ఈ నవలలో ఉండే భాష విధానంపై పరిశోధన చెయ్యవలసిన అవసరం ఉంది. అలాగే దళితుల సంస్కృతి సంప్రదాయాలపై ప్రత్యేక కోణంలో విశ్లేషణ చేయవచ్చు.

నేను కేవలం ఈ నవలలో గల వస్తు వైవిధ్యం, శిల్ప వైవిధ్యాన్ని అధ్యయనం చేసి నా పరిశోధన పరిధి దృష్ట్యా కొన్ని భాషంశాలను మాత్రమే ప్రస్తావించాను. దీనిపై మరింత లోతుగా పరిశోధన చేసే అవకాశం ఉంది.

ఈ నవలలో భూమికోసం దళితులు కొన్ని తరాలుగా పడిన ఆశలు, ఆశయాల్ని ప్రతిఫలించేలా వర్ణించారు. ఈ నవలలో ప్రయోగించిన భాష ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో వాడుకలో ఉన్న కొన్ని ప్రత్యేక పదాలు దీనిలో కనిపిస్తున్నాయని నా అధ్యయనంలో తెలిసింది.

# ఉపయుక్త గ్రంథ సూచిక
# (Bibliography)


అనంతకృష్ణశర్మ, రాళ్లపల్లి, ***సారస్వతాలోకము***. మదరాసు: త్రివేణి పబ్లిషర్స్, 1966.

అయిలయ్య, బన్న, ***తెలుగు కవిత అభినవ దృక్పథం***. వరంగల్: నానీ ప్రచురణలు, 2001.

ఇనాక్, కొలుకలూరి. ***తెలుగు వ్యాస పరిణామము***. అనంతపురం: జ్యోతి గ్రంథమాల, 1980.

ఎజ్రా శాస్త్రి, దుగ్గినపల్లి. ***మా ఎర్ర ఓబన్న పల్లె నవల***. మల్లెతీగ ముద్రణలు: విజయవాడ 2018.

కవికుమార్, పారుపల్లి (సం). ***సంజీవదేవ్ రచనల సమీక్ష, విశ్లేషణ, జీవితం.***
విశాఖపట్నం: కవికుమార్ పబ్లికేషన్స్, 2003.

కుటుంబరావు, కొడవటిగంటి. ***సాహిత్య ప్రయోజనం (వ్యాసావళి***), విజయవాడ:
విశాలాంధ్ర పబ్లికేషన్స్, 1969.

కుసుమారెడ్డి, కె. ***సాహిత్య పరిశోధన పద్ధతులు***. హైదరాబాదు:
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2001.

గంగిరెడ్డి బుక్కా. ***కందుకూరి వీరేశలింగం పంతులు నవలలు సామాజిక సాంస్కృతిక పరిశీలన.***
మధుశ్రీ ప్రింటర్స్.

గోపాలకృష్ణ పరుచూరి. ***తెలుగు సినిమా సాహిత్యం కథ–కథనం– శిల్పం***,
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ హైదరాబాద్.

జయప్రకాశ్ ఎస్. ***పరిశోధన విధానం***. హైదరాబాద్ . విశాలాంధ్ర పబ్లికేషన్స్ 1980.

దక్షిణామూర్తి, పి. ***తెలుగు నవల***. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి: హైదరాబాద్ 1975.

ననుమానస్వామి, సి. '***తెలుగు నవల–అస్పృశ్యతా సమస్య***: ఉదయశ్రీ ప్రచురణలు, సికింద్రాబాద్.

నళిని, ఎస్. ఎస్. ***సాహిత్య విమర్శ పదాల డిక్షనరి,*** నవోదయాబుక్ హౌస్, హైదరాబాద్, 2009.

నాగభూషణశర్మ, మొదలి. ***తెలుగు నవలా వికాసం,*** నాట్య కళా ప్రెస్, హైదరాబాద్ 1971.

నిత్యానందరావు. వెల్దండ. 2013 ***విశ్వవిద్యాలయాలలో తెలుగు పరిశోధన***.
హైదరాబాద్. శ్రీమతి. వి. గీతారాణి పబ్లికేషన్స్.

మధుసూదనరావు, త్రిపురనేని. ***సాహిత్యంలో వస్తు శిల్పాలు***, చరిత్రగ్రాఫిక్స్, హైదరాబాద్ 1997.


***మన నవల పరిశీలన. (వ్యాస సంకలనం)*** చైతన్య సాహితి, వరంగల్ 1979.

మాచరెడ్డి, తక్కోలు. చీకటి నుండి స్వప్నం దాకా. అభ్యుదయ రచయితల సంఘం, 2006.

మృణాళిని సి. ***సాంఘిక నవల–కథనశిల్పం***, తెలుగు పరిశోధనల ప్రచురణలు,
హైదరాబాదు, 1988,
యాదగిరి, కె. ***రాయప్రోలు సౌందర్య దర్శనం***. సికింద్రాబాద్: చార్ మీనార్ ఆర్ట్ ప్రింటర్స్, 1989.
రమణ, కె.యస్. ***చలం మ్యూజింగ్స్ విమర్శనాత్మక పరిశీలన సిద్ధాంత వ్యాసం***. హైదరాబాదు. శ్రీవల్లి పబ్లికేషన్స్, 1987, రమణయ్య, కడప. ***తెలుగు కరదీపిక***. కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయం, 2011.
రమాంజని కుమారి.వి***. విమర్శకునిగా రాళ్ళపల్లి***. (ఎం.ఫిల్. అముద్రిత సిద్ధాంత వ్యాసం),
హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం, తెలుగుశాఖ, 1983.
రమాపతిరావు, అక్కిరాజు (సం.), ***సాహితీ వైజయంతి*** (ప్రసిద్ధ రచయితల ప్రశస్త వ్యాస సంపుటి),
హైదరాబాదు: అజో విభొ– పబ్లికేషన్స్, 2003.
రాధాకృష్ణ, జంధ్యాల***, ప్రపంచ రంగస్థలి***. మచిలీపట్నం: అవంతీ పబ్లికేషన్స్, 2006
రామరాజు, బిరుదురాజు (సం.). ***విజ్ఞాన సర్వస్వము*** (రెండవ సంపుటము, తెలుగు సంస్కృతి–2).
హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయం, 1988.
రామానుజరావు, దేవులపల్లి (సం.). ***తెలుగులో పరిశోధన రజతోత్సవ సంచిక*** (సమీక్షా వ్యాస
సంకలనం). హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1983
లక్ష్మీకాంతం, పింగళి***. సాహిత్య శిల్ప సమీక్ష***, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్ 2012.
విద్వేశ్వరి, డి. ***భారతీయ భాషల్లో నవల*** . విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. హైదరాబాద్ 1998.
విశ్వం, అరిపిరాల. ***తెలుగు నవల నూరు సంవత్సరాలు***. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి:
హైదరాబాద్ 1979.
వీర్రాజు, శీలా. ***కథానిక నిర్మాణ శిల్పం***. యువ భారతి. హైదరాబాద్.
వెంకటరామయ్య, డి***. నూరేళ్ళ తెలుగు నవల (1878–1977):***
పర్స్ ఫెక్టివ్ పబ్లికేషన్స్ హైదరాబాద్. 2015.
వెంకటసుబ్బయ్య, వల్లంపాటి. ***నవలాశిల్పం***, విశాలాంధ్ర పబ్లికేషన్స్, హైదరాబాదు. 2000.
వెంకటేశ్వర రావు, దార్ల. ***సాహితీ సౌగంధి***, మంజుశ్రీ ప్రచురణలు, హైదరాబాద్, 2016
శరత్ జ్యోత్స్నారాణి, ఎస్. ***స్వాతంత్ర్యానంతర తెలుగు కవిత – వస్తువు, రూపం, శిల్పం***.
జ్యోత్స్నా కళాపీఠం, హైదరాబాద్, 2003.
సంజీవమ్మ, పి.***తెలుగు నవలల్లో సామాజిక చైతన్యం***: అరసం ప్రచురణ, కడప.1985

# అనుబంధం – 1

## ఎం.ఫిల్., పార్ట్ –I Certificate



Sl No. 41765

Notification No. 1

हैदराबाद विश्वविद्यालय

**UNIVERSITY OF HYDERABAD**

(A Central University Established by an Act of Parliament)

P.O. CENTRAL UNIVERSITY, GACHIBOWLI, HYDERABAD - 500 046 (INDIA)

**SEMESTER GRADE TRANSCRIPT**

**REGULAR EXAMINATION**

**REG. NO.** 20HTHL01

**NAME OF THE STUDENT** JAVAJI RANAPRATHAP

**MONTH AND YEAR OF EXAM** FEB 2021

**SEMESTER** 1

**COURSE** M.Phil. TELUGU

**PARENT'S NAME** JAVAJI SAMMAIAH / JAVAJI LAXMI

| COURSE NO | TITLE OF THE COURSE | GRADE | CREDITS | RESULTS |
|---|---|---|---|---|
| HT600 | RESEARCH METHODOLOGY | B+ | 4 | PASS |
| HT601 | HISTORY OF TELUGU RESEARCH | B+ | 4 | PASS |
| HT602 | RESEARCH AND PUBLICATION ETHICS | B+ | 4 | PASS |
| HT603 | BOARD FIELD AND SPECIALIZED AREA | A | 4 | PASS |

SEMESTER GRADE POINT AVERAGE (SGPA) :8.25

(In words) :EIGHT POINT TWO FIVE

Date Of Result Notification : **Mar 23, 2021**

Pattern of Evaluation is based on 6 letter grades on a 10 point scale.

| LETTER GRADE | A+ | A | B+ | B | C | F |
|---|---|---|---|---|---|---|
| CREDITS | 10 | 9 | 8 | 7 | 6 | 0 |


**DEPUTY REGISTRAR (ACAD & EXAMS)**

Date Of Download : **Dec 12, 2022**

This is system generated certificate issued by O/o The Controller of Examinations, University of Hyderabad

# అనుబంధం – 2

## రచయిత ఛాయా చిత్రాలు




మా ఎర్ర ఓబన్న పల్లె నవల ముఖచిత్రం



ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవం రోజున నవల రచయిత ఎర్రాశాస్త్రి ని సన్మానిస్తున్న దృశ్యం



నవల రచయిత దంపతులు సన్మానం పొందుతున్న దృశ్యం



స్ఫూర్తి అవార్డు పొందిన సందర్భంగా కొమ్ము వెంకటేశ్ గారితో రచయిత సన్మానం పొందుతున్న దృశ్యం



జస్టిస్ చంద్రయ్య గారి చేతిల మీదుగా నవ్యాంధ్ర రచయితల సంఘం ఆద్వర్యంలో రచయిత సత్కారం పొందుతున్న దృశ్యం



ముప్పై ఏళ్ల సాహిత్య ప్రస్తానంలో కళల దండోర ఆద్వర్యంలో ప్రముఖ నాటక రత్న పాటిబండ్ల

ఆనందరావు గారి చేతుల మీదుగా సన్మానం పొందుతున్న రచయిత ఎజ్రాశాస్త్రి




మా ఎర్ర ఓబన్న పల్లె నవలకు డా. వి. చంద్రశేఖర్ రావు గారి అవార్డు వచ్చిన సందర్భంగా ప్రముఖ కవి శ్రీ.
కె. శివారెడ్డి గారిచే సత్కారం పొందుతున్న రచయిత ఎజ్రాశాస్త్రి



ప్రముఖ కవి రచయిత డా. బూసురపల్లి వెంకటేశ్వరరావు గారితో సత్కారం పొందుతున్న రచయిత ఎజ్రాశాస్త్రి




దివంగత కలేకూరి ప్రసాద్ 50 వ జయంతి సభలో ప్రముఖ వాగ్గేయకారుడు గోరేటి వెంకన్న గారు, పైడి తెరేష్ బాబు గారు, మరిము ప్రముఖులతో రచయిత ఎజ్రాశాస్త్రి



మధురకవి మల్లవరపు జాన్ 85 వ జయంత్యోత్సవం సభలో ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పి. హనుమారెడ్డి గారితో సత్కారం పొందుతున్న రచయిత ఎజ్రాశాస్త్రి